
డిసెంబర్ - 2019 రూ.15/-


అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య

# ఐక్య ఉపాధ్యాయ

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అధికార పత్రిక




## రాజ్యాంగం ఒక మనిషికి ఒక ఓటు సాధించింది !
## మనం సాధించాల్సింది ఒక మనిషికి ఒక విలువ !!

- డా॥ బి.ఆర్.అంబేద్కర్








ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను ప్రక్షాళన చేయాలని గవర్నర్‌కు వినతిపత్రం అందజేస్తున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలు




జెఎసి సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి



మున్సిపల్ సమస్యలపై మంత్రి బొత్స సత్యనారాయణకు యుటియఫ్, పిడిఎఫ్ ప్రాతినిధ్యం

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు



పశ్చిమగోదావరి




కర్నూలు



గుంటూరు





శ్రీకాకుళం




ప్రకాశం




తూర్పుగోదావరి




కృష్ణా




విజయనగరం



చిత్తూరు




అనంతపురం




నెల్లూరు




విశాఖపట్నం

# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

డిసెంబర్ - 2019

సంపుటి- 45 సంచిక : 12



## సంపాదక వర్గం

టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు ప్రధాన సంపాదకులు

పి.బాబురెడ్డి సంపాదకవర్గ సభ్యులు

షేక్ సాబ్జీ సంపాదకవర్గ సభ్యులు

కె.సంజీవరెడ్డి సంపాదకవర్గ సభ్యులు

యం.వెంకటేశ్వరరెడ్డి సంపాదకవర్గ సభ్యులు


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం - అంతర్జాతీయం | - 4 |
| ఒక నిషేధం - ఒక నిర్బంధం..... | - 5 |
| భారత రాజ్యాంగం - విద్య | - 7 |
| చేతన - ఉప చేతన | - 8 |
| జీరో - ఎఫ్ఐఆర్.... | - 9 |
| పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు | -10 |
| సాధించాలంటే సమిష్టిగా .... | -11 |
| జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నిబంధనలు | -13 |
| అనన్య ప్రతిభామూర్తి... | -14 |
| ప్రశ్నోత్తరాలు | -15 |
| జిల్లా కౌన్సిల్ సమావేశాలు | -17 |
| మండల కౌన్సిల్ సమావేశాలు | -24 |
| ఆర్ఎంఎస్ఏ టీచర్ల జీతాలకై ..... | -25 |
| నిరసనలు - ధర్నాలు | -27 |
| ఏపిజెఎసి పిలుపు మేరకు నిరసనలు | -32 |
| సదస్సులు - సమావేశాలు | -34 |
| జిల్లాల సమస్యలపై ప్రాతినిధ్యాలు | -36 |
| శానిటరీ నాప్‌కిన్స్ సరఫరా చేయాలి | -39 |
| జస్టిస్ ఫర్ దిశ | -41 |
| ప్రభుత్వ ఉత్తర్వులు | -42 |



| | | |
|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ 650-00 |
| సం॥ చందా | : | ₹ 150-00 |
| విడిప్రతి | : | ₹ 15-00 |

Union Bank Online
A/c No. 346402010025027
IFSC Code : UBIN0534641



**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి

గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2973763

MobileNo. : 9494112533

Website : www.aputf.org.

E-mail : ikyopadhyaya1975@gmail.com


# రాజ్యాంగ లక్ష్యాలు అందరకీ చేరాలి

భారత రాజ్యాంగం ఆమోదించి 70 సం॥లు అయింది. ప్రపంచంలోని గొప్ప రాజ్యాంగంగా మన రాజ్యాంగం నిలబడటం హర్షణీయం. ఏడు దశాబ్దాలుగా భారత రాజ్యాంగం భారత దేశంలో భిన్నత్వాన్ని, సమైక్యతను సమగ్రతను కాపాడంలో విజయం సాధించిందనే చెప్పాలి. ప్రపంచంలోని రాజ్యాంగాలకన్న సుదీర్ఘంగా నిలబడిన రాజ్యాంగం - భారత రాజ్యాంగం.

అంబేద్కర్ మాటల్లో చెప్పాలంటే “ఈ రాజ్యాంగం అద్భుతమైన రాజకీయ వ్యవస్థను మనకిస్తోంది. ఈ రాజకీయ వ్యవస్థ ప్రజల ఆకాంక్షలని, ఆశలని తీర్చగలదని విశ్వసిస్తు న్నాను. ఒక వేళ రాజకీయ వ్యవస్థ విఫలమైతే ప్రజలే రాజకీయ వ్యవస్థను చిదిమివేస్తారు” అని చెప్పారు.

ఎన్నోసార్లు రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయి. కొంతకాలంగా రాజ్యాంగ ఉల్లంఘనలు, రాజ్యాంగ వ్యవస్థలపైన దాడులు పెరిగిపోయాయి. గవర్నర్ వ్యవస్థని నిర్వీర్యం చేశారు. ఆర్‌బిఐ స్వతంత్రతపైన, ఎలక్షన్ కమీషన్ స్వతంత్రతపైన, రాష్ట్రాల అధికారాలపై దాడులు చేయడం, న్యాయమూర్తుల నిబంధనలలో జోక్యం చేసుకోవడం తదితరాలన్నీ రాజ్యాంగ లక్ష్యాలపై దాడి చేయడమే అవుతుంది.

భారత రాజ్యాంగ మౌలిక స్వభావం లౌకికతత్వం అయితే నేటి పాలకులు లౌకికతత్వం అనే పదమే అవసరం లేదు, తొలగించాలి అని చట్టసభల సాక్షిగా వ్యాఖ్యానిస్తున్నారు. ప్రధానమంత్రికి లేఖ రాస్తే రాజద్రోహం కేసు పెట్టడం రాజ్యాంగ సూత్రమా? రాజ్యాంగ లక్షణమైన స్వేచ్ఛ, భావ ప్రకటనా స్వేచ్ఛమీద దాడి చేయడం కాదా? శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, శాంతియుతంగా జరిగే నిరసనలకు, ప్రదర్శనలకు కూడా అనుమతి లేకపోతే రాజ్యాంగ సూత్రాలకు లోబడి పరిపాలన సాగుతోందనుకోవాలా?

రాష్ట్రాల అధికారాలు కత్తిరించుకుంటూ పోతున్నారు అంటే రాజ్యాంగ లక్షణమైన వికేంద్రీకరణకు తూట్లు పొడిచి పెత్తనం మొత్తం కేంద్రం చేతిలో కేంద్రీకరణ చేసే విధంగా పాలన సాగుతోంది. ఇది మరొక రాజ్యాంగ లక్షణానికి తూట్లు పొడవటమే. దేశ చరిత్రలో నలుగురు న్యాయమూర్తులు బహిరంగంగా సుప్రీంకోర్టులో జరుగుతున్న విషయాలపై ప్రకటన చేసారంటే, న్యాయవ్యవస్థలో పాలకుల జోక్యం ఎంతుందో అర్థం చేసుకోవచ్చు. పార్లమెంట్‌ను సందర్శించిన విద్యార్థులు, మా పాఠశాలలో ఈ విధంగా మమ్మల్ని ప్రవర్తించనీయరు అని చెప్పారంటే పార్లమెంటరీ వ్యవస్థను ఏ విధంగా భ్రష్టు పట్టించారో అర్థం అవుతోంది.

విద్యారంగంలో కీలకమైన విశ్వ విద్యాలయాలు స్వయప్రతిపత్తితో ఆలోచించే ఆలోచనలకు కేంద్రం కావాలి, విస్తృతమైన ఆలోచనలకు వాదప్రతి వాదాలకు నిలయాలు కావాలి. అలాంటి విశ్వవిద్యాలయాల స్వయంప్రత్తిపత్తిలో జోక్యం చేసుకోవడం రాజకీయ దిగజారుడుకు పరాకాష్ట.

రాజ్యాంగ లక్ష్యాలు అందరికి చేరాలంటే ప్రజలలో చైతన్యం రావాలి. ప్రశ్నించే వారి సంఖ్య పెరగాలి. ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలు రాజ్యాంగ సూత్రాలకు లోబడి వున్నాయో లేదో చర్చ జరగాలి. ప్రజలను సైతం చైతన్యవంతం చేయవలసిన బాధ్యత మేధావులపై వుంది. అప్పడే రాజ్యాంగ లక్ష్యాలు అందరికి చేరువకావటానికి భూమిక ఏర్పడుతుంది.



# జాతీయం అంతర్జాతీయం

### మరింత దిగజారుతున్న భారత్ విద్యా స్థితి!

NSO, NSS లాంటి రిపోర్టులు భారత విద్యాస్థితి నానాటికి దిగజారుతున్న ట్లు తెలుపుతున్నాయి. స్కూలుకు వెళ్లలేని పిల్లలు, వెళ్లిన వారిలో ప్రాథమిక విద్య దశ దాటని వారు.. సర్వత్రా కనిపిస్తున్న గణాంక దృశ్యం.

స్కూలుకి వెళ్ళని వారి సంఖ్య ఇటీవల బాగా పెరుగుతున్నట్లు NSS డేటా తెలిపింది. గ్రాడ్యుయేషన్ డిగ్రీ పొందుతున్న వారి సంఖ్య గ్రామీణ ప్రాంతంలో 6 శాతంగా, పట్టణ ప్రాంతంలో 22 శాతంగా, సరాసరిన 11 శాతం గా ఉంది. తాజా రిపోర్ట్ ప్రకారం భారతదేశ అక్షరాస్యత 78 శాతం ఉన్నాకూడా 15 సంవత్సరాలలోపు గ్రామీణుల్లో 70 శాతం మంది హైస్కూలు విద్య పూర్తి చేయని స్థితి. పట్టణవాసుల్లో సైతం 40 శాతం మంది హైస్కూలు విద్య పూర్తి చేయడం లేదని NSO రిపోర్టు తెలిపింది.

విద్య ఖర్చుతో కూడినదై పోవడంతో బలహీన వర్గాలు అందుకోలేక పోతున్నాయి. ఫీజులకు అయ్యే ఖర్చు మొత్తం విద్య కి పెట్టే ఖర్చులో 70 శాతంగా ఉంటోంది. ప్రభుత్వ వ్యవస్థను నిర్వీర్యం చేయడంతో ప్రవేటు పాఠశాలలకి తమ పిల్లలను పంపాల్సిరావడం, దాన్ని కొనసాగించే ఆర్థిక శక్తి లేక ఆపాల్సి రావడం ఈ గణాంకాలలో మనకు కనిపించేది.

### తాజా PISA రిపోర్టు విడుదల!

నిరాశాజనకమైన భారతీయ విద్యా స్థితి నుంచి డిసెంబర్ 3 న విడుదలైన తాజా PISA(Programme for international student assessment) రిపోర్టు పరిశీలిస్తే మనం ఎంత అధపాతాళంలో ఉన్నామో తెలుస్తుంది. చైనా, సింగపూర్, ఈస్టోనియా లాంటి దేశాలు మొదటి స్థానాలు వైపుకు దూసుకు రావడం, అనేక దేశాలు గత మూడేళ్ల కాలంలో ప్రమాణాలను మెరుగు పరుచుకోవడం చూస్తుంటే మనం ఆ వైపున అడుగులు వేయడం కాదు కదా ఆలోచన కూడా చేయడం లేదు అనిపిస్తుంది.

ప్రతి మూడేళ్లకు ఒకసారి విడుదల చేసే ఈ రిపోర్టును డిసెంబర్ 3న ప్రకటించారు. 15 సంవత్సరాల నవ యువకులు భవిష్యత్ సవాళ్ళను ఎలా ఎదుర్కోగలరు? వారి ఆలోచనల్లో విశ్లేషణ, వివేచన, వ్యక్తీకరణ సామర్ధ్యం ఎంత? జీవిత పర్యంతం నేర్చుకోవడం కొనసాగించడానికి కావలసిన సమర్థత ఉందా? ఈ అంశాలపై అంతర్జాతీయంగా ప్రామాణికంగా భావిస్తున్న PISA పరీక్ష ఉంటుంది. గణితం, పఠనం, సైన్స్ లలో పిల్లల స్థాయిని పరీక్షిస్తుంది. ఇందుకోసం 2018లో 79 దేశాల్లోని 6లక్షలమంది పిల్లలు ఈ పరీక్షకు హాజరయ్యారు.

ఈ రిపోర్టు లో మళ్లీ ఆసియా దేశాలు అగ్రస్థానంలో వున్నాయి. చైనా, సింగపూర్ లు మొదటి రెండు స్థానాల్లో నిలవగా తరువాత హాంగ్ కాంగ్, ఈస్టోనియా, కెనడా, ఫిన్లాండ్, ఐర్లాండ్, కొరియా తదితర దేశాలు నిలిచాయి. పిల్లల మెరుగైన జీవన ప్రమాణాలకి, వారి ప్రతిభకి మధ్య సంబంధాన్ని ఈ రిపోర్టు ముందుకు తెచ్చింది. గతంలో చైనాలో షాంఘై ప్రాంతం మాత్రమే ఈ రిపోర్టులో ప్రముఖ స్థానంలో నిలవగా ఈసారి బీజింగ్, జియాంగ్సు, జెజి యంగ్ లాంటి ప్రాంతాలు కూడా పురోగతి సాధించి మొదటి స్థానంలో నిలిచాయి. అల్బేనియా, జోర్డాన్, పెరు, పోలాండ్, టర్కీ, బ్రిటన్ దేశాలు గణితము నందు చెప్పుకోదగ్గ పురోగతి సాధించాయి. నిజానికి(Truth), అభిప్రాయానికి (Opinion) మధ్య తేడా చెప్పగలవారు 9 శాతం మంది మాత్రమే అని రిపోర్టు తెలిపింది. ఈ విషయంలో అమెరికా 14 శాతంతో ముందుంది. కానీ గణితం, పఠనం, సైన్స్ ల్లో గతం కంటే ఏ మాత్రం పురోగతి లేదు. ప్రత్యర్థి చైనా మొదటి స్థానంలో నిలవడంతో అమెరికా అధికార, రాజకీయ వర్గాల్లో కలకలం చెలరేగింది.




సిహెచ్.శ్రీహరి
యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి


### ఫ్రాన్స్‌లో దేశవ్యాప్త సమ్మె

ఎల్లో వేస్టు ఉద్యమంతో అట్టుడికిన ఫ్రాన్స్, దేశ అధ్యక్షుడు మాక్రాన్ పెన్షన్ చెల్లింపు విధానంలో సంస్కరణలకు సిద్ధపడడం తో కార్మికులు, ఉద్యోగులు కదం తొక్కారు. దేశవ్యాప్తంగా 250 ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. లాఠీలు, భాష్పవాయువు ప్రయోగాలు జరిగాయి. ఉపాధ్యాయులు, లాయర్లు, ఆరోగ్యశాఖ సిబ్బంది, రవాణా రంగం, రైల్వేలు, ఎయిర్ పోర్టు సిబ్బంది తదితరులు పాల్గొనడం తో అన్ని వ్యవస్థలు స్థంభించాయి.

ప్రస్తుతం ఫ్రాన్స్ లో 40 రకాల పెన్షన్లు అమలులో ఉన్నాయి. వీటి స్థానంలో సారూప్య పెన్షన్ తీసుకురావాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోంది. 1995లో కూడా అప్పటి అధ్యక్షుడు చిరాక్ కూడా పెన్షన్ విధానంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నించి ఆందోళన వల్ల వెనక్కి తగ్గారు.

### గ్రీస్‌లో పెరుగుతున్న విద్య ప్రైవేటీకరణ

గత కొన్నేళ్లుగా( గ్రీస్ ఆర్థిక సంక్షోభ కాలం) గ్రీస్ లో పొదుపు చర్యలు, నిధుల కేటాయింపు తగ్గడం తో విద్యలో ప్రైవేటీకరణ క్రమక్రమంగా పెరుగుతూ వస్తోంది. దీనిపై గ్రీక్ ప్రైమరీ టీచర్స్ ఫెడరేషన్, గ్రీక్ ఫెడరేషన్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ లు కలిసి గ్రీస్ విద్యా పరిణామాలపై ఒక రిపోర్టు తయారు చేశాయి. "ఏథెన్స్ డెక్లరేషన్"పేరుతో రిపోర్ట్ విడుదల చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల స్కూళ్ళలో టీచర్లు, స్టాఫ్ తగ్గడం, పాఠశాల భౌతిక వసతులు సమకూర్చక పోవడంతో ప్రభుత్వ స్కూళ్లపట్ల నమ్మకం తగ్గుతోంది. దీంతో ప్రైవేటీకరణ పెరగడానికి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది అంటూ ఈ రిపోర్టు తెలిపింది. అత్యవసరంగా తీసుకోవాల్సిన చర్యలను సూచించి అమలు చేయాలని డిమాండ్ చేసింది. 1) విద్యకు నిధులు పెంచాలి. 2) టీచర్ల జీతాలు పెంచాలి 3) విద్యా వ్యవస్థని పటిష్టం చేయాలి 4) నిర్మాణాత్మక విద్యా కార్యక్రమాలు అమలు చేయాలి. ◆

# 'ఒక నిషేధం, ఒక నిర్బంధం'!

## ఇదీ ఇంగ్లీషు మీడియం సారాంశం!



వి.బాలసుబ్రహ్మణ్యం
పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్

ఉరిమురిమి మంగళం మీద పడ్డట్టు ప్రభుత్వం మాధ్యమం మీద పడింది. పనిలో పనిగా తెలుగుతోపాటు ఉర్దూ తమిళం ఒరియా, కన్నడం మీడియాలకు కూడా మంగళం పాడింది. పేదలకోసమే ఇంగ్లీషుకు పట్టాభిషేకం చేస్తున్నామని, ఉద్యోగాల కోసమే ఇంగ్లీషు భూమ్మీద అవతరించిందని, నాలుగు బొట్టేరు ముక్కల ఇంగ్లీషు చిలకపలుకులు వల్లింపజేస్తే సామాజికార్థిక వివక్షలన్నీ అదృశ్యమై పోతాయని మనల్నిందరినీ నమ్మమం టోంది. కాదంటే మీరంతా పేదల శత్రువులని, మనవళ్ళు కొడుకులూ ఎక్కడ చదువుతున్నారని ఎదురుదాడి చేస్తోంది.

ఇంగ్లీషు ప్రాధాన్యత తెలియని వారూ, పేదలకు ఇంగ్లీషును వ్యతిరేకించేవారూ ఎవ్వరూ వుండరు. ఉద్యోగాలకోసమే గాదు ఆధునిక సమాజంలో ఆత్మ గౌరవంతో జీవించాలన్నా, ప్రపంచ జ్ఞానంలో వెనకబడకుండా వుండాలన్నా ఈ రోజు ఇంగ్లీషు అవసరం. ఈ (దు)స్థితి మన దేశానికెందుకొచ్చిందనేది వేరే విషయం చారిత్రకంగా మనం పలు కారణాలరీత్యా ఇంగ్లీషు వలయంలో చిక్కుకున్నాం.

### జరగాల్సింది అకడమిక్ చర్చ

సమస్యంతా ఇంగ్లీషును ఎలా ఎప్పటినుంచి నేర్పాలన్నది. ఎవరికి ఎలా నేర్పాలన్నది. భాషగా ఇంగ్లీషు ఎంత అవసరం మీడియంగా ఎంత అవసరం అన్నది. అలాగే మాతృభాష పాత్ర, స్థానం పిల్లల అభ్యసనంలో ఎంత అన్నది.

ఇలా చర్చ అకడమిక్‌గా జరిగితే మంచిది. ఇది రాజకీయ, మతావేశాల చర్చగా మారితే అసలు విషయం వెనక్కి వెళ్తుంది. అలా వెళ్ళాలనే వారే దీన్ని ప్రక్కదారి పట్టిస్తుంటారు. ఓవైపు ప్రభుత్వం, మరోవైపు ప్రతిపక్షం సరిగ్గా ఉద్దేశపూర్వకంగానే దీనికి పూను కొంటున్నారు.

ఆచరణలో ప్రభుత్వం చేసింది మాతృభాషా మాధ్యమాన్ని నిషేధించడం, ఇంగ్లీషు మీడియంను నిర్బంధంగా రుద్దడం. ఇప్పటికీ రాష్ట్రంలో 62శాతం పిల్లలు, దళితుల్లో 50%మంది పిల్లలు ఇంగ్లీషు మీడియంలో చదువుతున్నారు. ప్రైవేట్ స్కూళ్ళలో వున్నదంతా ఇంగ్లీషు మీడియమే. సర్కారు బడుల్లోనూ మోడల్ ప్రాథమిక పాఠశాలల్లోనే గాక, తల్లిదండ్రులు తీర్మానించినచోట ఇంగ్లీషు మీడియం వుంది. ఇక హైస్కూళ్ళలో సక్సెస్ స్కూళ్ళు గురుకులాలు, కస్తూర్బా, మోడల్ స్కూళ్ళు ఇలానే వున్నాయి. వీటన్నిటినీ ఎవ్వరూ వ్యతిరేకించడం లేదు. కారణం ఇవి తల్లి దండ్రులు కోరుకొన్నవి కావడం. ఉన్నత పాఠశాలలు కావడం. కోరుకొంటే తెలుగు మాధ్య మం కూడా వీటిలో వుండటం.

ప్రజలు పిల్లలు ఇంగ్లీషు తమకు తప్పనిసరి అనుకొనివుంటే ఇప్పిటికి ప్రాథమిక పాఠశాలలన్నీ ఇంగ్లీషు మీడియం పాఠశాలలుగా చట్టబద్ధంగానే మారిపోయ్యివుండేవి. ఎందుకు మారలేదు మరి? హైస్కూళ్ళ లో తెలుగు మీడియంనుంచి అందరూ ఆంగ్ల మాధ్యమానికి వెళ్ళి పోయ్యేవారు. ఎందుకు పోలేదు మరి?

### విద్య చుట్టూ విష సంస్కృతి

అసలు విద్య చుట్టూ ఒక విష సంస్కృతిని మన కార్పొరేట్ ప్రైవేట్ సంస్థలు అల్లిపెట్టాయి. ఈ గచ్చపొదల్లో మధ్య తరగతి చిక్కుకుపోయ్యింది. ఈ సంస్కృతిలో ఇంగ్లీషు మాధ్యమం ఒకటి. ఉద్యోగాలకంటే ఒక శిష్టవర్గంగా గుర్తింపుకు కూడా వీళ్ళకి ఇంగ్లీషు అవసరం. మూడవ తరగతి నుంచి ఐఐటిలకు కోచింగు, ఆట పాటలకు నోచుకోని బాల్యం, మార్కులు, ర్యాంకింగుల చుట్టూ చదువులు, వీలునన్ని పని దినాలు – పని గంటలు, తీవ్రమైన ఒత్తిడి, ఆర్భాటాలు – హంగామాలు ఇవన్నీ ఈ సంస్కతిలోంచి వచ్చినవే. కార్పొరేట్లు తెచ్చినవే. మధ్య తరగతి నెత్తినబెట్టుకొంటున్నవే. ఓవైపు ఇదంతా దుర్మార్గమని చర్చ జరుగుతూనే వుంటుంది. మరోవైపు జరగాల్సింది జరుగుతూ వుంది. ప్రభుత్వ స్కూళ్ళు కూడా ఇదే సంస్కృతి పులుముకొంటేతప్ప "వివక్ష"ను రూపుమాపజాలమని ప్రభుత్వ వాదన. అట్లయితే ఒక్క ఇంగ్లీషు మీడియం మాత్రమే ఎందుకు? మిగిలినవీ అమలు చేస్తేసరి.

రేపు కార్పొరేట్ స్కూళ్ళు మాత్రమే కావాలని జనం కోరవచ్చు. ప్రభుత్వ వ్యవస్థను రద్దుచేసి ఆ పనీ చెయ్యవచ్చు. ప్రశ్నిస్తే మీ మన వళ్ళు ఏ స్కూళ్ళలో చదువుతున్నారని ఎదురు దాడి చెయ్య వచ్చు. అసలిదంతా అక్కడికి దారితీసేందుకేనా?

### సరిచెయ్యాల్సింది వ్యవస్థను

అసలు విషయం మన ప్రాథమిక విద్యా వ్యవస్థ! పట్టుమని పాతిక శాతం స్కూళ్ళలోనైనా ఇద్దరికి మించిన టీచర్లు లేరు. రెండుకుమించిన గదులులేవు. ఒకరిద్దరు టీచర్లుంటే గొప్ప. ఏ ఆలనాపాలనాల లేని, ఎవ్వరికీ పట్టని, దిక్కుమొక్కులేని వీధిబళ్ళ కన్నా ఘోరంగా వున్న వీటినుంచి ఏమాశించగలం? హైస్కూళ్ళ సంగతి వేరు. వాటికేదో ఒక రూపం వుంది. దాదాపు 1000 దాకా గురుకులాలూ ఇతరత్రా కూడా వున్నాయి. మరి ప్రైమరీ స్కూళ్ళ సంగతి ఇలా కాదే. ప్రస్తుతం "వేల ఖాళీలున్నాయి వీటిలో విద్యా వాలంటీర్లకు కూడా దిక్కులేదు. వీటినిలానేవుంచి మీడియం మార్చేస్తే మహాద్భుతం జరిగిపోతుందనడం పచ్చి మోసం! తెలుగు మీడియంలోనే అయిదేళ్ళు చదివినా అక్షరం ముక్కరాని పిల్లలు ఆంగ్ల మాధ్యమంలో ఇంకెన్ని అద్భుతాలు సృష్టిస్తారు? జారిపోతారు, పారిపోతారు, ముడుచుకుపోతారు, మూగ మొద్దుల్లా మారుతారు. ఇంతేగదా! అసలు సర్కారు వారికి కావల్సింది కూడా సరిగ్గా ఇదే. ఈ వర్గం చిన్నప్పుడే ప్రశ్నించడం, ప్రపంచాన్ని అర్థం చేసుకోడంలో ఎంత ప్రమాదకరం? అందుకే గదా ఏ మాత్రం ఆలోచించ వీల్లేని సంస్కృతాన్ని ఇంటర్మీడియేట్ లో తలకెత్తింది.

## అందరూ పేదల వ్యతిరేకులేనా?

మనం కోరుతున్నది మాతృభాషలో, పరిసర భాషలో చదువు ప్రారంభించి, ఇంగ్లీషును కొంతకాలం ఒక భాషగా నేర్చి, కొంత పట్టువచ్చాక కోరుకొంటే ఇంగ్లీషు మీడియంలోకి మార్చవచ్చునని ఇంగ్లీషు పెత్తనం సాగుతున్న దేశాల్లో తప్ప ప్రపంచమంతా చదువంతా మాతృ భాషలోనే వుంది. అంతదూరం కూడా మనం అడగడం లేదు. ఇంగ్లీషు కావాలనుకొంటే దానికోసం విధానం వుండని, అది రాజకీయంగా గాదు అకడమిక్‌గా నిర్ణయించాలని మహాత్మాగాంధీ, అంబేడ్కర్, రవీంద్రుడూ, కొఠారీలూ ఇదే అన్నారు. విద్యాహక్కు, ఎన్‌సిఎఫ్, నూతన విద్యా విధానం, సకల కమీషన్లూ ఇదే చెబితే వీళ్ళందరినీ పేదలు ద్రోహులకింద లెక్కించేస్తే ఏమనాలి? ఇన్ని దొంతరల స్కూళ్ళు పెట్టి, ఇప్పటికీ దళితుల్ని ఊరిబయట బళ్ళలోనే కూచోపెట్టి, వివక్షను ఏ దేశంలో లేనంతగా విద్యారంగంలో తిష్ట వేసింపజేసి, సామాజిక అసమానతల్ని చదువుల ద్వారా సుస్థిరం చేస్తున్న పాలక ప్రభువులా ఈ మహానుభావులందర్నీ వెక్కిరించేది? ఎంత దుస్సాహసం! ఎంత కుతర్కం? ఇంత సవాళ్ళు విసిరేవారు. కామన్ స్కూల్‌నెందుకు తేలేకున్నారు? పేదలపక్షపాతులు కామన్ స్కూల్‌నీ, కనీసం పంచాయితీకొక ప్రాథమిక స్కూల్‌నీ ఎందుకు కోరరు?

కొందరు అమాయకంగా అలానైనా మన బడికి పిల్లలొస్తారే మోనని టీచర్లు దీన్ని సమర్థిస్తున్నారు. మరికొందరు పేరుకు ఇంగ్లీషు మీడియం అయినా చెప్పేది తెలుగులోనేగదా అని లౌక్యం ప్రదర్శిస్తున్నారు. 'ఊరుకొంటేసరి జరగాల్సింది జరుగుతుంది. కొత్త నష్టాలు వచ్చేది లేదు. కొత్త లాభాలు ఒరిగేదీలేదు అన్నది ఇంకొందరి గడసరితనం. తీవ్ర నష్టం తెస్తుందని తెలుసు. మారుమూల గిరిజన పిల్లల్ని ఒక్కసారి మనసులోకి తెచ్చుకొంటే బడిలోకి అడుగు పెట్టగానే ఇంగ్లీషులో వారెంత సతమవుతారో తెలుస్తుంది. పై తరగతుల్లో మీడియం మారడానికి మేము చాలా కష్టపడ్డామనే వారు బడిలోకి వచ్చీరాక ముందే అమ్మ భాషా మాధ్యమనుంచి ఇంగ్లీషులోకి మారడంలో పసి పిల్లలు ఎంత నరకం అనుభవిస్తారో మాత్రం ఆలోచించడం లేదు.

## భాష నేర్పడం చేతగాక!

అసలీ గొడవంతా మనం భాష నేర్పే విధానం నుంచి వచ్చింది. శక్తివంతంగా ఇంగ్లీషునొక భాషగా ప్రాథమిక దశ నుంచి నేర్పే విధానం మన వద్ద వుండి వుంటే పరిస్థితి మరోలా వుండేది. ఇంగ్లీషును ఇంగ్లీషుగా నేర్పడం చేతగాక ఒక మాధ్యమంగా మారిస్తేనే ఇంగ్లీషు ఒంటబడుతుందని తీర్మానించి ఈ కష్టాలు మనం తెచ్చుకొన్నాం.

దీనిపై జాతీయ పాఠ్య ప్రణాళికా చట్టం 2005 ఎంత అద్భుతంగా చెప్పిందో చూడండి.

## ఇంగ్లీషు : ఒక సబ్జెక్టా లేక మాధ్యమమా?

"ఒకటవ తరగతినుంచే ఇంగ్లీషు మాధ్యమంలో నేర్పించాలని వస్తున్న డిమాండు కేవలం నూతన ఆకాంక్షలవల్లనో, మారిన రాజకీయ పరిస్థితులవల్లనో వచ్చింది గాదు. ఇప్పుడు మనం ఇంగ్లీషు నేర్పుతున్న విధానం, మనం వాడుతున్న పాఠ్య ప్రణాళికలు కూడా దీనికి కారణాలు. ఇంగ్లీషు బోధనకు సంబంధించి మన అధ్యయన సంస్థలు చేస్తున్న పరిశోధనల వైఫల్యం కూడా దీనికి కారణమే. నాల్గవ తరగతి నుంచి 10వ తరగతి దాకా మనం ఇంగ్లీషు నేర్పుతున్నాం. మనం పాటించే పద్ధతులవల్ల ఇంగ్లీషు ధారళంగా వచ్చి ఉంటే పై డిమాండు వచ్చి వుండేదే కాదు. మన పరిశోధన అంతా ఇంగ్లీషు మాధ్యమంగా చదువుకొనే మధ్యతరగతి వర్గపు స్కూళ్ళ అవసరాల పైనే జరిగింది. ప్రాంతీయ భాషా మాధ్యమాల స్కూళ్ళలో రెండో భాషగా నేర్పే ఇంగ్లీషు మీద జరగలేదు. ఇంగ్లీషు కోసం వస్తున్న డిమాండు న్యాయమైందని మనం అంగీకరిస్తే మనం దీనికితగ్గ బోధనా వ్యూహాన్ని పాఠ్యప్రణాళికను వెంటనే రూపొందించు కోవాలి. ఇంగ్లీషు నేర్పడంలో రాబోయే అయిదారేళ్ళలో గనుక మనం చెప్పుకోదగ్గ విజయం సాధించకపోతే అన్ని స్కూళ్ళు ఇంగ్లీషు మీడియంలోనే ఉండాలనే రాజకీయ డిమాండు ముందుకొచ్చి తీరుతుంది. తమ పిల్లలకు ఇంగ్లీషులో నైపుణ్యం ఉండితీరాలని, తమ ఆకాంక్షలకు; ఆశలకు ఇంగ్లీషు ఒక అడ్డంకిగా మారకూడదనీ, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తే ప్రభుత్వానికి కూడా గత్యంతరం లేని పరిస్థితి ఏర్పడుతుంది."

## పాపం పేద పిల్లలు!


ఇప్పుడిక 'తాంబూలిచ్చేశాం' అనే దశలోకి మనం చేరుకొన్నాం. కొత్త పుస్తకాలు తయారవుతున్నాయి. టీచర్లకి శిక్షణలు, పిల్లలకి బ్రిడ్జి కోర్సులు సిద్ధమవుతున్నాయి. కొత్త టీచర్లు ఇంగ్లీషు మీడియం వారే రానున్నారు. ఇంగ్లీషు మీడియం స్కూళ్ళలో తెలుగుకు ఏ గౌరవం, ఏ స్థానం వుంటుందో మనకు తెలుసు. ఇదే గతి మన స్కూళ్ళలోనూ తెలుగుకు పట్టనుంది. టీచర్లు ఇంగ్లీషుతో కుస్తీ పట్టడం చూడముచ్చట కాబోతుంది. దీంతో మన స్కూళ్ళలోకి ఇంగ్లీషు వచ్చి మన పిల్లల్ని ఏ గట్టు ఎక్కిస్తుందో ఊహించడం మనకేమీ పెద్ద సమస్య గాదు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్ని ప్రయోగాలు మన స్కూళ్ళలో ఏమయ్యాయో మనకు తెలిసినంతగా ఎవరికి తెలుసు? ఈ తత్వం తెలిసి మన పద్ధతి మనం ఎంచుకొంటాం. పైకి ఇంగ్లీషు మీడియం, లోపల తెలుగు బోధన సాగుతుంది. పరీక్షలు ఎలాగో ఒకలాగున జరుగుతాయి. పైకి ఇంగ్లీషు మీడియం, లోపల తెలుగు బోధన సాగుతుంది. పరీక్షలు ఎలాగో ఒకలా ఇంగ్లీషులో రాసేస్తారు. మార్కులు వాటికవే వస్తాయి. పిల్లలు రెంటికీ చెడ్డరేవళ్ళవుతారు. ఇంటి దగ్గర ఏ సహకారం వుండదుగాబట్టి, బడినుంచి పారిపోతారు. పాపం టీచర్లకూ ఇంగ్లీషు రాదుగాబట్టి మిగిలినవారు అయిదేళ్ళూ పూర్తి చేసి ఎవరిదారి వారు వెతుక్కొంటారు! ఏలినవారు కొంతకాలానికి ఓ కమిటీని వేస్తారు. సర్వేలు జరుపుతారు. పాపం భళ్ళున బయటపడుతుంది. దీన్ని టీచర్ల మీదికి ఎత్తుతారు. ప్రభుత్వ విద్యా వ్యవస్థ మీద దాడికి శస్త్రాస్త్రాలు సిద్ధమవుతాయి. ఏం చేసినా ఇది బాగుపడదని తీర్మానిస్తారు!

దీన్ని మనం చూస్తూ వుండాల్సిందేనా? పేద పిల్లలవైపునుంచి మనం చూడ్డం మరిచిపోతే తటస్థతా, మౌనముద్రా, అప్రయత్నాం గీకారాలూ ఒంటబట్టించుకొంటే పాపం వారేమతారు? రేపు దీనికి ప్రభుత్వాన్నే బాధ్యత చేస్తే చరిత్ర ఊరుకొంటుందా? కాలం మనల్ని మాత్రం నేరస్థులుగా నిలబెట్టదా? ◆



# భారత రాజ్యాంగం - విద్య

ప్రపంచంలో ఉన్నతమైన రాజ్యాంగాలలో ఒకటిగా భారత రాజ్యాంగం ప్రసిద్ధి చెందినది. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగ ముసాయిదా కమిటీ రూపొందించిన రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ 1949 నవంబర్ 26న ఆమోదించగా 1950 జనవరి 26న అమలులోకి వచ్చినది. ఇప్పటికి 70 ఏళ్ళు గడిచాయి. రాజ్యాంగ పీఠికలో "సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా" ప్రకటించారు. ప్రజలందరికి "ఆర్థిక, సామాజిక, రాజకీయ" జరగాలని పీఠికలో ప్రకటించారు. ప్రజలందరికి "స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం" ఉండాలని పీఠికలో పేర్కొన్నారు. వీటికోసం రాజ్యాంగం 3వ భాగంలో ప్రాథమిక హక్కులు, 4వ భాగంలో ఆదేశిక సూత్రాలను పేర్కొన్నారు. రాజ్యాంగ పరిషత్, డాక్టర్ అంబేద్కర్ నాయకత్వంలోని ముసాయిదా కమిటీ 'విద్య'కు ప్రాధాన్యత యిచ్చినది. విద్య ద్వారానే సమాన అవకాశాలను సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పొందగల్గుతారని ఆయన భావించారు. "ఆర్థిక, సామాజిక సమానత్వం లేని రాజకీయ సమానత్వం అర్ధరహితమని" డాక్టర్ అంబేద్కర్ పేర్కొంటూ ఆర్థిక, సాంఘిక సమానత్వానికి విద్య దోహదపడుతుందని చెప్పారు.



కె.యస్.లక్ష్మణరావు
శాసనమండలి సభ్యులు

### విద్య ఏ జాబితాలో?

రాజ్యాంగం 7వ షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాలను కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాలుగా విభజించారు. భారత దేశంలో భిన్నత్వం దృష్ట్యా విద్య రాష్ట్రాల పరిస్థితులు, అవసరాలకనుగుణంగా రాష్ట్ర జాబితాలో ఉండాలని భావించి రాష్ట్ర జాబితాలో చేర్చారు. కాని 1976లో శ్రీమతి ఇందిరాగాంధీ విద్యను 42వ రాజ్యాంగ సవరణ ద్వారా రాష్ట్ర జాబితానుండి ఉమ్మడి జాబితాలో చేర్చారు. క్రమంగా కేంద్ర ఆధిక్యత పెరుగుతూ, ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం విద్యపై పూర్తి నియంత్రణ చేయటానికి ప్రయత్నిస్తున్నది. ఈ ధోరణి సమాఖ్య విధానానికి భిన్నమైనది.

### 'సార్వత్రిక విద్యా సాధనలో విఫలత'

రాజ్యాంగం 4వ భాగంలో ఆదేశిక సూత్రాలలో 45వ నిబంధన 'రాజ్యాంగం అమలులోకి వచ్చిన 10 ఏళ్లలో 14 సం॥లోపు పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్య సాధించాలని' పేర్కొన్నది. ఆచరణలో అనేక పథకాలు, విధానాలు అమలు చేసినప్పటికి 70ఏళ్ల తరువాతకూడ సార్వత్రిక విద్యా సాధనలో పూర్తిగా విజయవంతం కాలేకపోయాము. ఇప్పటికీ దేశంలో 2కోట్లమంది బాలకార్మికులు ఉన్నారని అంచనా వేస్తున్నారు. కొఠారి కమీషన్ ప్రతిపాదించిన కామన్ స్కూల్ విధానం అమలు చేయటంలో వైఫల్యం చెందాము. ఆపరేషన్ బ్లాక్‌బోర్డ్, డిపెప్, క్లిప్, క్లాప్, సర్వశిక్షా అభియాన్ వంటి కార్యక్రమాలు అమలు చేసినప్పటికి సార్వత్రిక విద్య సాధించలేకపోయాము. సుప్రీంకోర్టు ఉన్నికృష్ణన్ & స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, మోహిన్‌జైన్ & స్టేట్ ఆఫ్ కర్నాటక కేసులలో ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చాలని తీర్పుచెప్పినది.

### జాతీయ విద్యాహక్కు చట్టం-2009

సుప్రీంకోర్టు తీర్పులు ఆధారంగా 2002లో భారత పార్లమెంట్ 86వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగంలో 21-ఏ నిబంధన నూతనంగా చేర్చి ప్రాథమిక విద్యను ప్రాథమిక హక్కుగా మార్చినది. 21-ఏ నిబంధన 6-14 సం॥ల మధ్య పిల్లలకు నిర్బంధ విద్య కల్పించాలని చెప్పినది. ప్రాథమిక విధులు 51-ఏలో నూతనంగా ఒక నిబంధన చేర్చి పిల్లలను బడికి పంపటం తల్లి, తండ్రుల / సంరక్షకుల బాధ్యత అని చెప్పినది. 86వ రాజ్యాంగ వసరణ అమలు చేయటానికి 2009లో భారతపార్లమెంట్ జాతీయ విద్యా హక్కు చట్టం-2009 రూపొందిం చినది. ఈ చట్టం 2010 ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చినది. గత పదేళ్లుగా విద్యాహక్కు చట్టం అమలు జరుగుతున్నప్పటికి అనుకున్న లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించ లేకపోయాము. విద్యాహక్కు చట్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమర్ధవంతంగా అమలు చేయడంతోపాటు పూర్వ ప్రాథమిక విద్యనుకూడ విద్యాహక్కు చట్టంలో భాగం చేయవలసి వున్నది.

### ఆర్థిక సంస్కరణలు-విద్యారంగం

1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభమై పారిశ్రామిక, ఉత్పత్తి, వ్యవసాయ రంగాలతోపాటు విద్యారంగంపై కూడ ప్రభావాన్ని చూపించాయి. గత 28 ఏళ్లలో రాజ్యాంగ లక్ష్యాలకు విరుద్ధంగా విద్యారంగం పెద్దఎత్తున ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ జరిగినది. ఉన్నత విద్యారంగంలో షుమారు 400 ప్రైవేట్ యూనివర్శిటీలు ఏర్పడి పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో పాఠశాలల్లో 70లక్షలమంది పిల్లలు చదువుతుంటే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల్లో 32 లక్షలమంది పిల్లలు ఉండటం కార్పొరేటీకరణకు ఒక ఉదాహరణ. విద్య పేద, బలహీన వర్గాలకు అందుబాటులో లేకపోవటం రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన లక్ష్యాలకు పూర్తిగా భిన్నమైన అంశం. ప్రైవేటీకరణ బారి నుండి విద్యారంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరమున్నది.

### నూతన విద్యా విధానం-2019

నరేంద్రమోడీ ప్రభుత్వం నియమించిన కస్తూరిరంగన్ కమిటీ నూతన విద్యా విధానం ముసాయిదా-2019 పేరుతో 484 పేజీల ముసాయిదాను రూపొందించినది. దేశవ్యాప్త చర్చజరిగి 55 పేజీల నూతన విద్యా విధానాన్ని ఇటీవల ప్రకటించారు. దీనిని నిశితంగా పరిశీలిస్తే నూతన విద్యా విధానం రాజ్యాంగ లక్ష్యాలకనుగుణంగా లేదని అర్ధమౌతుంది. నూతన విద్యా విధానంలో అంతర్లీనంగా కేంద్రీకరణ (సెంట్రలైజేషన్, వ్యాపారీకరణ (కమర్షియలైజేషన&), మతతత్వకరణ (కమ్యూనలైజేషన్ ఉన్నాయి. నరేంద్రమోడీ ప్రభుత్వం రాజ్యాంగ లక్ష్యాలను, ఆదర్శాలను గౌరవించటం లేదు. నూతన విద్యా విధానంపై మేధావులు, సామాజిక వేత్తలు ఉపాధ్యాయులు, ప్రజా సంఘాలు ప్రజలను చైతన్యపరచవలసిన అవసరమున్నది.

రాజ్యాంగం అమలులోకి వచ్చిన తరువాత మొదటి 40ఏళ్ల రాజ్యాంగ లక్ష్యాలకనుగుణంగా విద్య ప్రభుత్వరంగంలో కొన సాగినది. కాని గత 3 దశాబ్దాలుగా విద్యారంగంలో సమాంతర వ్యవస్థలు ఏర్పడి, వ్యాపారీకరణ జరిగినది. దీనిపై పౌర సమాజంలో సంస్థలు ఉద్యమించవలసిన అవసరమున్నది. ◆

# చేతన - ఉపచేతన

## (కాన్షియస్ మైండ్ - సబ్ కాన్షియస్ మైండ్)

**- వాసిరెడ్డి అమరనాథ్**

మనిషికి కాన్షియస్ మైండ్, సబ్ కాన్షియస్ మైండ్ అని రెండు ఉంటాయి . మన ఇష్టాయిష్టాలను మన ప్రతిస్పందనలను మన ఏక్షన్‌ను- ఒక్క మాటతో చెప్పాలంటే మన ఫ్యూచర్‌ను నిర్ణయించేది మన సబ్ కాన్షియస్ మైండ్ మాత్రమే. అది ఎప్పుడూ ప్రోగ్రాం అవుతూ ఉంటుంది. (దీన్నే లోపలి మనిషి అంటాం)

మనం చూస్తున్నవి, చదువుతున్నవి, వింటున్నవి.... ఇలా మన కాన్షియస్ మైండ్ లోకి వెళ్లే ప్రతి ఒక్కటి సబ్ కాన్షియస్ మైండ్ ను ప్రోగ్రాం చేస్తుంటాయి. మన సబ్ కాన్షియస్ మైండ్ ఎలా ప్రోగ్రాం అవుతుందో అందులో ఏమి ఉందో మనకు చాలాసార్లు అర్థం కాదు. అందరికీ అర్థం కావడంకోసం కొన్ని బాగా తెలిసిన ఉదా హరణలు తీసుకొందాం. స్త్రీ సహన శీలి అని మన పురాణాలు చెబుతాయి. నేటికీ కూడా పురుషులతో పోల్చితే స్త్రీలకు సహనం ఎక్కువ అనే మాట నిజమే. కానీ ఇటీవలి కాలంలో స్త్రీలలో  అసహనం కక్ష పూరిత ధోరణలు ప్రబలుతున్నాయి . వేల సంవత్సరాలలో జరగనిది ఇప్పుడు ఎలా జరుగుతోంది ?

మనం వినోదం పేరుతో విషాన్ని మెదడులోకి ఎక్కించు కొంటున్నాం. స్త్రీలు టీవీ సీరియల్స్ చూడడం ఇటీవలి కాలం లో బాగా ఎక్కువైంది. ఈ సీరియల్స్ లో ఈర్ష్య అసూయ, ద్వేషం, పగ ప్రతీకారం లాంటి నెగెటివ్ భావనలు టన్నులకొద్దీ ఉంటాయి. తాము కేవలం టైం పాస్ కోసం దీన్ని చూస్తున్నామని వారు అనుకొంటారు. కానీ వారికి తెలియకుండా సబ్ కాన్షియస్ మైండ్ లోకి ఈ భావనలు వెళ్లి ప్రోగ్రాం అయిపోతుంటాయి. సమయాన్ని బట్టి అవి బయట పడుతాయి. ప్రవర్తన ను నిర్దేశిస్తాయి .

పిల్లలూ దేవుడూ చల్లని వారే... కల్లకపట మెరుగని కరుణా మయులే అనేది పాత మాట. చందమామ, బాల మిత్ర, అక్బర్-బీర్బల్, తెనాలి రామ, పంచతంత్ర కథలు - ఇలా ఒకప్పుడు వినోదం పేరుతో పిల్లల మెదళ్ళు పాజిటివ్‌గా ప్రోగ్రాం అయ్యేవి. కానీ ఇప్పుడు టీవీలు, సినిమాలు వీడియో గేమ్‌లు, నెట్ ఫిలిమ్స్... ఇలా వినోదం పేరుతో ఉన్నవన్నీ నెగటివ్ ప్రోగ్రామింగ్ చేసేవే. దీనికి తోడు టీనేజ్ వచ్చాక పిల్లలు తమ స్నేహితుల నుంచి ఎక్కువ నేర్చుకొంటారు. ఎవరు ఎక్కువ నెగటివ్‌గా ఉంటే వారు అంత గొప్ప. ఇడియట్ కంటే పోకిరి... పోకిరి కంటే అర్జున్ రెడ్డి నేటి యూత్ మోడల్స్.

నేటి తరం తల్లితండ్రుల్లో పిల్లల భవిషత్తు పట్ల గతం లో ఎప్పుడూ లేనంత శ్రద్ధ కనిపిస్తోంది. ఇది గొప్ప విషయమే అయినప్పటికీ దీని వల్ల చాల సార్లు నెగటివ్ ఫలితాలు వస్తున్నాయి. చదువు... చదువు' అని పదే పదే పిల్లల వెంట పడడం వల్ల వారు తల్లితండ్రుల మాటను పెద్దగా పట్టించుకోని స్థితి కనిపిస్తోంది. కొంత మంది పిల్లలు తల్లితండ్రి కోసం పుస్తకం తీసి చదివినట్టు నటిస్తున్నారు. మరి కొంత మంది తల్లితండ్రులను ఎదిరిస్తున్నారు. దీనితో ఆందోళన పెరిగిన తల్లితండ్రులు పిల్లల పై మరింత ఒత్తిడి తెస్తున్నారు. ఇది నెగటివ్ ఫలితాన్నే ఇస్తోంది. 'మా వాడు డల్'... 'మా అమ్మాయికి బద్ధకం ఎక్కువ' లాంటి తల్లితండ్రుల మాటలు పిల్లల సబ్ కాన్షియస్ మైండ్ లోకి ఎక్కి ప్రోగ్రాం అయిపోతున్నాయి. పదే పదే తల్లితండ్రులు అలాంటి మాటలు చెప్పడం వల్ల మేము ఇంతే అనే భావన వారికీ తెలియకుండా పిల్లలకు సబ్ కాన్షియస్ మైండ్‌లో  బలపడుతోంది.

సమస్యను వర్ణించడం చాల సులభం. దానికి పరిష్కారం చెప్పడం కష్టంతో కూడుకొన్న పని. పాఠశాలల్లో ఈ సమస్యకు పరిష్కారం తీసుకొని వచ్చే బృహత్ కార్యక్రమానికి శ్రీకారంచుట్టాలి. పిల్లల  సబ్ కాన్షియస్ మైండ్ లోని నెగటివ్ ప్రోగ్రామింగ్‌ని తుడిచేసి దాన్ని పాజిటివ్‌గా ప్రోగ్రామింగ్ చెయ్యడమే దీని లక్ష్యంగా ఉండాలి. పిల్లలు, వారి తల్లితండ్రులు స్కూల్‌లో టీచర్‌లు ఇందులో భాగస్వాములు కావాలి.

# తలిదండ్రులూ మీరు ఏమీ చేస్తున్నారో ఆలోచించండి

- కొడుకు ప్రాజెక్టు వర్క్ కోసం ఆపీసు నుంచి ప్రింట్లు తీసుకొచ్చే తండ్రి పరోక్షంగా అతనికి ఏం నేర్పిస్తున్నాడు.

- నచ్చిన చీర కొనుక్కుని ఆ విషయం భర్తకు చెప్పొద్దని చెప్పే తల్లి ఆ కూతురుకి ఏం నేర్పిస్తుంది?

- పిల్లల ఎదురుగా భర్త లేదా భార్యతో గొడవపడటం ద్వారా మీరేం నేర్పిస్తున్నారు?

- ఇంటికి బంధువులు వచ్చినప్పుడు నవ్వుతూ ఆహ్వానించి, వారు వెళ్లిపోగానే విమర్శించే మీనుంచి పిల్లలు ఏం నేర్చుకుంటారో తెలుసా?

- లంచాలు తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిని తల్లిపై బిడ్డలకు ఏం గౌరవం ఉంటుంది?

- పిల్లలు చదువుతుండగా మీరు టీవీ చూస్తుంటే వారిపట్ల మీకేం శ్రద్ధ ఉన్నట్లు?

- పిల్లల్ని కూర్చోబెట్టుకుని జబర్దస్త్ లాంటి షోలు చూస్తూ ఎంజాయ్ చేస్తుంటే విలువలు ఎక్కడినుంచి వస్తాయి?

- మార్కులు, ర్యాంకుల గురించి కాకుండా ఇతర విషయాల గురించి మీరెప్పుడైనా మాట్లాడారా? వారి ఇష్టాయిష్టాలేమిటో తెలుసుకున్నారా? అసలు వారికిష్టమైన కోర్సు చదవనిచ్చారా?

- చదువుల పేరుతో లక్షలకు లక్షలు ఖర్చుచేస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలకు సరైన తీరులో ఆలోచించడం నేర్పిస్తున్నారా? దానికోసం రూపాయైనా ఖర్చు చేస్తున్నారా?

- అసలు పిల్లల్ని ఎలా పెంచాలో మీకు తెలుసా? అందుకోసం కనీసం ఒక్క పుస్తకమైనా కొని చదివారా? ఒక్క వీడియో అయినా చూశారా? ఒక్క క్లాసయినా విన్నారా?

- అవసరానికి, ఆడంబరానికి మధ్య ఉన్న తేడా మీ పిల్లలకు తెలిసేలా చేశారా?

- సరదాకు, విచ్చలవిడితనానికి తేడా ఏమిటో వివరించారా?

- వారి జీవితానికి వారే బాధ్యులని ఎన్నడైనా చెప్పారా?

- మీ పిల్లలు చెడిపోవడానికి మీడియా, సోషల్ మీడియా, టెక్నాలజీనే కారణమని తిడుతూ మీరు మీ బాధ్యతనుంచి తప్పించుకుంటున్నారని ఎన్నడైనా గుర్తించారా?మీ పిల్లలు మిమ్మల్ని నిరంతరం గమనిస్తుంటారని, మిమ్మల్నే అనుసరిస్తారని, వారిపై అన్నింటికంటే మీ ప్రభావమే ఎక్కువని తెలుసుకోండి.అన్నిటికీ సమాజాన్ని తిట్టడం మానేసి మార్పు మీనుంచి, మీ ఇంటినుంచి మొదలుపెట్టండి.

**.... మీ నందు జర్నలిస్టు**




# జీరో-ఎఫ్.ఐ.ఆర్. బై వెటర్నరీ డాక్టర్

**మా** అమ్మాయి వంచిన తల ఎత్తదండీ, చదువుతప్ప ఇంకేం తెలీదు! ఇల్లు తప్ప వేరే లోకం తెలీదు తనకి! నిజమే ఆ కాలం ఇంత అమాయకులని కడుపులో పెట్టుకుని కాపాడి ఉండొచ్చు. కానీ, ఈ కాలం మాత్రం ఖచ్చితంగా 'పోగాలమే'! అమాయకత్వం మూల్యం చెల్లించాల్సిన కాలం!

మనం పిల్లలకి మంచి కుటుంబం, మంచి స్నేహితులు, మంచి చదువు, మంచి ఉద్యోగం, మంచి భర్త... అన్నీ మంచివే పరిచయం చేస్తాం. మంచితోనే సహవాసం చేయిస్తాం! మరి ఈ మంచి లోకంలోనే దాగున్న మరో 'ఉన్మత్త ఉపలోకం' గురించి వారిని హెచ్చరించవద్దా?!



మనోజ నంబూరి
ఎంపియుపిఎస్ గూడవల్లి
విజయవాడ రూరల్

అరణ్యాల్లో క్రూర మృగాలు మెల్లమెల్లగా అంతరించి పోతుండగా, జనారణ్యంలో వాటిస్థానే మనిషే 'మృగమై' సంచరిస్తున్న వేళ ప్రతినిమిషం అప్రమత్తంగా ఉండాలని నేర్పుకోవటం అత్యవసరంగా మారిందీనాడు.

ఈ ఘటనల్లోకి కౄరత్వం, హింస, పశుత్వం అమానవీయత కొలవలిగేదా? తొమ్మిది నెలల పసికందుని ఎత్తుకెళ్ళి, అత్యాచారం చేసి, ఆపై రాయితో తలచిద్రంచేసి చంపటమా?! ఆరేళ్ళదాన్ని అత్యాచారం తర్వాత తన స్కూల్ బెల్టునే ఉపయోగించి పీకనొక్కి ఉసురుతీయటమా?! ఎందరు ఆసిఫాలు, ప్రత్యూషలు, ఆయేషాలు, నిర్భయలు నిన్నటి దిశ, టేకు లక్ష్మి, మానస....ఎన్ని మాన, ప్రాణాలు?

వీరెందుకు ఇంత హింసనీ, అమానవీయతనీ అనుభవిస్తూ ప్రాణాలొదిలారు. వీళ్ళేం తప్పు చేసారు?! మనవత్వానికీ, మనిషి తత్వానికీ ఇవి చరిత్రకెక్కుతున్న మచ్చలు కావా? ఈ కొవ్వొత్తుల ర్యాలీలు, ఆగ్రహ నిరసన జ్వాలలూ నాయకులను తాకి చట్ట సభల్లో ఈ రాక్షస క్రీడకు చరమగీతం పలికే కఠిన చట్టాలు రూపొందేదెన్నడు?

నిన్నటి దిశ రేప్ నేరస్థులను పరిశీలిస్తే... వీరు అర్థాంతరంగా చదువాపేసిన డ్రాపౌట్లు. చిన్నతనంలోనే పనుల్లో కుదురుకొని చేతి నిండా సంపాదించి క్రమశిక్షణలేని పెంపకాలవల్ల, అడిగేవారు లేక విచ్చలవిడిగా ఖర్చుచేస్తూ మద్యం తాగుతూ తిరిగే జులాయిలు.

కానీ గతంలో సినీనటి ప్రత్యూష ఉదంతంలో అంతా చదువుకున్న హై సొసైటీ యువకులే! అక్కడా మద్యం పారింది.

ఈ కేసుల్లో నిర్లజ్జగా, నిర్భయంగా పర్యావసానాల విచక్షణను చంపేసి నేరానికి ఉసిగొల్పే పెద్ద పాత్రధారి "మద్యమే"! మైనర్లకి మద్యం అమ్మొద్దంటే, వారికి అందటం సాధ్యంకానిదా?! అమ్మకం సమయాలు కుదించినంతలో వీరు తాగిన వెంటనే ఇళ్ళకెళ్ళి దేవుని పటానికి దణ్ణంపెట్టి పడుకుంటున్నారా? వీళ్ళు ఇళ్ళల్లో కొనసాగించే హింసకి, గలాటాలకీ అంతుండదు.

◆ ఇంతకిన్ని జరిగినా 'మద్యం'పై వచ్చే మహా రెవెన్యూని ప్రభుత్వం వదులుకొని మరీ దేశ భవిష్యత్తుని తీర్చిదిద్దగలదా? హ... అసలా ఆలోచనే చేయదు.

◆ స్త్రీని అంగడి సరుకులకీ, అందం ప్రదర్శనకీ వాడుతూ, హీరోతో కొట్టించి, నాపై ప్రేమతో నన్ను పీకాడు అంటూ హీరోయిన్‌తో పాటలు పాడించే పొట్టిబట్టల పెద్ద చిత్రాలపై ఏమైనా అదుపుందా?

◆ నేర ప్రవృత్తిని సహజ సుందరంగా చూపించే సీరియళ్ళను ఆపాలని ఎవరైనా సీరియస్‌గా ఆలోచిస్తున్నారా?

◆ సినిమాల్లో, ఇళ్ళల్లో, బడులలో, కాలేజీల్లో అమ్మాయిల పట్ల వాడుతున్న తేలిక, చిన్నచూపు, లైంగికత ధ్వనించే భాషను మార్చే ప్రయత్నం ఎవరైనా చేస్తున్నారా?

◆ వర్మ సమర్థించే పోర్న్‌సైట్ ప్రవాహానికి అడ్డుకట్ట ఎవరైనా వేయగలరా?

◆ మగపిల్లాడు పుడితే పండగ జరిపి ప్రతిక్షణం ఆడపిల్లని కించపరుస్తూ, వాడిని గాలికొదిలి, ఎక్కడ, ఎవరితో తిరుగుతున్నాడో, ఏం చేస్తున్నాడో కనిపెట్టక, ఆ ఇంటి ఆడపిల్లని మాత్రం ఆంక్షల్తో బంధించే, బెదిరించే, అబలని చేసే మనస్థత్వాలు ఎదగగలవా? మారగలవా?

◆ జరిగింది మనింటి పిల్లకు కాదుగదా అన్నట్టే నాయకులు నిజంగా బాధపడుతున్నట్లు కనపడ్డమే లేదు. అంత బాధే వారిలో ఉంటే ఈ సరికే కఠిన చట్టం తయారై ఉండేది.

◆ తల్లి పక్కలో నుండి తొమ్మిది నెలల పసిదాన్ని ఎత్తుకెళ్ళి హతమార్చిన 'ప్రవీణ్'ని ఉరితీయండని సాక్షాత్తూ రాష్ట్రపతి చెబితే సుప్రీంకోర్టు వాడి మానసిక స్థితి బాలేదంటూ 'ఉరి'ని యావజ్జీవం చేయటాన్ని అందరూ తప్పు పట్టారంటే తప్పులేదు!

◆ ఇలాంటి దుర్మార్గులకి క్షమా భిక్షలూ, పై కోర్టుకి అప్పీళ్ళూ కత్తిరించి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్షను సత్వరమే విధించి వేయాలి.

టీచర్లుగా మనం, తల్లిదండ్రులుగా వాళ్ళూ, పిల్లల్ని, వారి ప్రవర్తనలు కనిపెడుతుండటం, బాధ్యతగా బ్రతకటం గురించి నేర్పించటం చేయాలి.

(తరువాయి 12వ పేజీలో)

# పిడిఎఫ్ ప్రాతినిధ్యాలు

**అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లకు ఆర్థికశాఖ అనుమతి యిప్పించాలి**

2018 డిఎస్‌సి. ఆలస్యం అవుతున్నందున పాఠశాల విద్యాశాఖ ప్రతిపాదించిన 7,028 మంది అకడమిక్ ఇన్ స్ట్రక్టర్లకు ఆర్థిక శాఖ అనుమతి యిప్పించాలని ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్. రావత్‌కు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కె.ఎస్ లక్ష్మణ్ రావు ఐ.వెంకటేశ్వర రావు నవంబర్ 15న ప్రాతినిధ్యం చేశారు. ఎస్.ఎస్.రావత్ ఫైలు పరిశీలించి తగు నిర్ణయం తీసుకుంటామని హామీ యిచ్చారని వారు తెలిపారు.

1998 డిఎస్‌సిలో ఆరుగురికి కాంట్రాక్టు పద్దతిలో నియమకానికి సుముఖత వ్యక్తంచేసినట్లు ఎస్.ఎస్.రావత్ తెలియజేశారు. ఈ ఫైలు విద్యాశాఖ ద్వారా ముఖ్యమంత్రి ఆమోదానికి పంపుతున్నట్లు వారు పిడిఎఫ్ ఏం.ఎల్.సి లకు తెలియజేశారు.

2008 డి.ఎస్.సి.కి సంబంధించి ఫైలు విద్యాశాఖ నుండి న్యాయ శాఖకు పంపించారని దీనిపై ఆర్థిక శాఖ అనుమతి యిప్పించాలని పిడిఎఫ్ ఎం.ఎల్.సి.లు ఎస్.ఎస్.రావత్‌కు విజ్ఞప్తి చేశారు.

**ఎయిడెడ్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి**

ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో ఖాళీ పోస్టులను నియమకాలతో భర్తీచేయాలని హైయర్ ఎడ్యుకేషన్ ముఖ్య కార్యదర్శి సతీశ్ చంద్రకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఎయిడెడ్ జూనియర్, డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులకు మినిమమ్ టైమ్ స్కేలు వర్తింపచేయాలని సతీశ్ చంద్రకు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు విజ్ఞప్తి చేశారు.

**తక్షణమే అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలి**

విద్యాశాఖ ప్రతిపాదించిన 7,029 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ల నియమకానికి ఆర్థికశాఖ అనుమతి రప్పించాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ గారికి నవంబర్ 21న పి.డి.ఎఫ్ ఎం.ఎల్.సీలు రాము సూర్యరావు, ఐ.వెంకటేశ్వర రావు, వి.బాలసుబ్రహ్మణ్యం మరియు కె.ఎస్.లక్ష్మణరావు విజ్ఞప్తి చేశారు. ఇదే విషయాన్ని విద్యాశాఖ కార్యదర్శి బి.రాజశేఖర్ విద్యాశాఖ కమీషనర్ చినవీర భద్రుడుతో పిడిఎఫ్ ఎం.ఎల్.సీలు యు.టి.ఎఫ్ నాయకత్వం చర్చించింది. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ మంత్రి, అధికారులు హామీ యిచ్చారు.

**2018 డి.ఎస్.సి పై కోర్టు కేసులు క్లియర్ చేయాలి**
**నియమకాలు వెంటనే చేపట్టాలి**

2018 డి.ఎస్.సి ప్రభుత్వం యిచ్చినటువంటి ఉత్తర్వులు ఉ.దా: జి.ఓ 63, ఆన్ లైన్ పరీక్ష విధానం ఈ విషయాలపై ఉన్న కోర్టు కేసులను అన్నీ క్లియర్ చేసి నియమకాలు చేపట్టాలని విద్యాశాఖ మంత్రి, అధికారులు దృష్టికి పిడిఎఫ్ ఎం.ఎల్.సీలు తీసుకు వెళ్లారు.

**ఆర్ఎంఎస్ఏ పోస్టుల్లో పనిచేస్తున్న వారి జీతాలు చెల్లించాలి**

ఆర్ఎంఎస్ఏ పోస్టుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాలు రెండు నెలలుగాను, ఐఇడిఎస్ఎస్ (స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లు) కు నాలుగు నెలలుగాను డిఐఇటి టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి జీతాలు పెండింగ్లో ఉన్నాయని వీటిని చెల్లింపుకు వెంటనే అనుమతి యివ్వాలని ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.ఎస్.రావత్ కు పి.డి.ఎఫ్ ఎం.ఎల్.సీలు ప్రాతినిధ్యం చేయడం జరిగింది. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకుంటామని వారు హామీ యిచ్చారు.

**ఎయిడెడ్ పాఠశాలల్లో పి.ఇ.టి. పండిట్స్ , ఎస్.జి.టి**
**పోస్టులను అప్ గ్రేడ్ చేయాలి**

జిల్లా పరిషత్, ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలల్లో పోస్టులు అప్‌గ్రేడ్ చేసిన విధంగా ఎయిడెడ్ పాఠశాలల్లో పోస్టులు కూడా ఆ మేరకు అప్‌గ్రేడ్ చేయాలని విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ గారికి విజ్ఞప్తి చేయగా కమీషనర్ పాఠశాల విద్య వారిని వివరాలు పంపించాలని ఆదేశించారు. విద్యాశాఖ మంత్రి, అధికారులను కలిసిన వారిలో పి.డి.ఎఫ్ ఎం.ఎల్.సీలతో పాటు యు.టి.ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షాబ్జీ గౌరవ అధ్యక్షులు కె.ఎస్.ఎస్..ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర వర్మ, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.జ్యోతి బసు, టి.కామేశ్వరరావు ఉన్నారు.

మీటర్ రీడర్లను తొలగించవద్దని, విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేయాలని, హమాలీలకు యిచ్చేటువంటి పీస్ రేటు ను పునరుద్దరించాలని, ట్రాన్స్కో సి.ఎం.డి నాగులపల్లి శ్రీకాంత్‌కి ప్రాతినిధ్యం ఇవ్వడం జరిగింది. దీనికి నాగులపల్లి శ్రీకాంత్ సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిషరిస్తామని హామీ యివ్వడం జరిగింది.


**2008 డిఎస్‌సి అభ్యర్థుల నియమకాలకు**
**'లా' క్లియరెన్స్ యిప్పించండి**

2008 డిఎస్‌సి నోటిఫికేషన్ ప్రకారం సెలెక్టు కాబడిన కామన్ మెరిట్ అభ్యర్థుల 4657 మందికి ఉపాధ్యాయ నియమకాలు ఇచ్చుకోవడంకోసం న్యాయశాఖకు పంపిన ఫైలుకు క్లియరెన్స్ ఇప్పించాలని న్యాయశాఖ ముఖ్యకార్యదర్శి జి.మనోహరరెడ్డిని నవంబర్ 29న కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. దీనిపై ఫైలు పరిశీలించి న్యాయశాఖ అభిప్రాయాన్ని విద్యాశాఖకు వెంటనే పంపిస్తామన్ని ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్ ఎం ఎస్ ఏ పోస్టులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు**
**010 హెడ్ లో జీతాలు చెల్లించాలి.**

రాష్ట్రీయ మాధ్యమిక విద్యామిషన్ (ఆర్ ఎం ఎస్ ఏ) పోస్టులలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లకు 010 హెడ్ ద్వారా జీతాలు చెల్లింపుకు ఆర్థిక శాఖ అనుమతి యిచ్చిందని, అదే విధంగా డైట్ కాలేజీలలో పనిచేస్తున్న టీచింగ్. నాన్ టీచింగ్ సిబ్బందికి కూడా చెల్లింపుకు ఆర్థికశాఖ క్లియరెన్స్ యిచ్చిందని ఈ ఆదేశాలు సంబంధిత అధికారులకు పంపించాలని విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) దేవనందరెడ్డికి ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

# సాధించాలంటే... సమిష్టిగా పోరాడాలి



"ప్రజలు చైతన్యపూరితులవుతుంటే ప్రజావ్యతిరేక ప్రభుత్వాలు ఊరుకోవు. నిరంకుశాధికారులు సహించరు. అడుగడుగునా ఆటంకాలు కల్పించి ఉద్యమాన్ని నిర్వీర్యపర్చడానికి ప్రయత్నిం చేస్తాయి" అని ఉద్యమ పితామహుడు చెన్నుపాటి లక్ష్మయ్య నాడు చెప్పిన మాట నేటికీ వాస్తవంగానేవున్నది. ఉపాధ్యాయులకు సంఘ స్వాతంత్ర్యం అవసరం లేదని ప్రభుత్వం నిరంకుశ జిఓ జారీ చేస్తే దానికి వ్యతిరేకంగా న్యాయ పోరాటం చేసి సంఘం పెట్టుకొనే హక్కు సాధించిన సమరశీల పోరాటాలకు స్ఫూర్తి ప్రధాత చెన్నుపాటి. సంఘం హక్కులను సాధించుకోవడానికి మాత్రమే కాదు ఒకే వృత్తి చేసే వ్యక్తుల మధ్య ఐక్యతను పెంచడానికి, మన సమస్యల పరిష్కారం పరిపాలిస్తున్న వారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపై ఆధారపడి వుంటాయనే స్పృహ కలిగించుకోవడానికి, సామాజిక, ఆర్థిక, రాజకీయ కారణాలు మన జీవితాలను ఎలా ప్రభావితం చేస్తాయో తెలుసుకోవడానికి అని చెప్పిన సామాజిక కార్యకర్త చెన్నుపాటి లక్ష్మయ్య. తను ఎమ్మెల్సీగా వుండి తనకు వచ్చే ఎలవెన్స్ సంఘానికి ఇచ్చి తన అవసరాలకు సంఘం నుండి డబ్బుతీసుకున్న ఆదర్శజీవి. ఆర్థిక క్రమ శిక్షణ స్వయంగా ఆచరించి చూపినవారు. ప్రాంతీయ, కేడర్‌వారి, మేనేజ్‌మెంట్ల వారి సంఘాలను ఐక్యం చేసి సమిష్టి ఉద్యమాన్ని నిర్మించడానికి కృషి చేసారు చెన్నుపాటి. తన తుది గడియలు సంఘ కార్యాలయం లో గడపాలనే కోర్కె కోరడం ద్వారా సంఘం యొక్క ప్రాముఖ్యతను భవిష్యత్ తరాలకు చెప్పారు. "పోరాటాలు వల్ల ఫలితం వస్తే పొంగిపోవడం, రాకపోతే కుంగిపోవడం కాదు గుణ పాఠాలు నేర్చుకొని ముందుకు సాగమే మన కర్తవ్యం" అని చెప్పిన చెన్నుపాటి లక్ష్మయ్య ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి, ఉద్యమ సమైక్యతను చాటుతూ స్థాపించబడిన సంఘమే యుటియఫ్.



ఎన్.వెంకటేశ్వర్లు
యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు

### చెన్నుపాటి స్ఫూర్తితో

యుటియఫ్ ఒంటిరిగా, అన్ని సంఘాలను కలిపి ఐక్యంగా చేసిన పోరాటాల ఫలితంగా ఎన్నో హక్కు సాధించాము. ప్రపంచీకరణ విధానాలు మెడలు వంచి అప్రెంటీస్ రద్దు చేయించాము. కౌన్సిలింగ్ విధానం సాధించడం ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కేల్ సాధన లాంటి ఎన్నో హక్కులు, ఏ ఒక్క క్యాడర్ కోసం చేసిన పోరాటాలు కాదు. అందరు అనుభవిస్తున్నారు. డిఏ ఎయిడెడ్ వారికి ఇవ్వకపోతే అన్ని కేడర్‌ల, మేనేజ్‌మెంట్‌ల సమైక్యత పోరాటంతో ఎయిడెడ్ వారికి డిఏ ఇప్పించుకున్నాము. ఎవరికి సమస్య వచ్చినా అందరం కలిసి పోరాడడంతప్ప, ఎవరి సమస్య కోసం వారు ఐక్యఉద్యమం నుండి విడివడి పోరాటం చెయ్యలేదు. అలా చేసిన పోరాటం ఏదీ విజయం సాధించలేదు. చెన్నుపాటి స్ఫూర్తిని ముందుకు కొనసాగించడం అంటే ఐక్య ఉద్యమాలను నిర్మించడమే.

### విడివిడి పోరాటాలకు మూలం

సామ్రాజ్యవాద ప్రపంచీకరణ ఐక్య పోరాటాలను అంగీకరించదు. తన దోపిడీ స్థిరంగా ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలంటే ప్రజలు చీలిపోవడంవల్ల మార్కెట్టుని దెబ్బతీసి తమ ఆదీనంలోకి తెచ్చుకొంటుంది. దీనికోసమే అస్థిత్వం రాజకీయాలు నడపడం. తలెత్తడం (ప్రత్యేకించి సోవియట్ రష్యా పతనం తరువాత) ప్రారంభ మయ్యాయి. ఈ నేపథ్యంనుండే చిన్నిచిన్ని భాగాల పోరాటాలు ప్రారంభమయ్యాయి. అస్థిత్వ రాజకీయ వ్యవస్థ ఐక్యఉద్యమాన్ని వ్యతిరేకిస్తుంది. ఉన్న వ్యవస్థను కాపాడే "సేఫ్టీవాల్"గా వుంటుంది. వీరు చేసేవాదన ఏమంటే అనుభవించేవాడే అర్థం చేసుకోగలడు, వ్యక్తిగతవాదం, ఇజాలు లేవు, సమిష్టితత్వం ఆచరణలో విఫలం చెందింది. సంఘాలు అనవసరం, వ్యక్తిగత కెరియరిజం లాంటి పదాలు వాడటం ద్వారా వ్యక్తులను ప్రభావితం చేసి చిన్న చిన్న గ్రూపులుగా విడగొట్టేటట్లు చేయడంలో విజయం సాధించింది.

అస్థిత్వవాద రాజకీయాల్లో ఒక ప్రత్యేక సమస్య గురించి పోరాడాల్సి వచ్చినప్పుడు, ఆ ప్రత్యేక అస్థిత్వానికి మాత్రమే చెందిన "ఒకగ్రూపు" ఏర్పడి వేరుగా నిలుస్తుంది. దీనివల్ల ఆ గ్రూపు ఇతర సమస్యల పరిష్కారం కోసం జరిగే వర్గాలనుండి వేరుపడిపోయి తన సమస్యకు మూలమైన కారణంపై పోరాడే శక్తిని కోల్పోతుంది. అంతిమంగా ఈ ప్రక్రియ పాలకవర్గాలకు ఉపయోగపడుతుంది.

### ఎవరిమీద కోపం

మన ఉపాధ్యాయ ఉద్యమంలోకూడా ఇలాంటి ధోరణులు ప్రారంభం కావడానికి మూలం భారతదేశంలో ప్రారంభించిన సరళీకరణ ప్రభావం. వాస్తవానికి అస్థిత్వ వాదనతో ప్రారంభమయిన సమస్యలు పరిగణనలోనికి తీసుకోదగినవే. కాని వాటి పరిష్కారానికి అనుసరించే మార్గం. మిగిలిన సమస్యలు ఎదుర్కొనే వర్గాలను కించ పరచటం, అభ్యంతరకరంగా మాట్లాడటం లాంటివి సరైన విధానం కాదు. ఉపాధ్యాయ ఉద్యమ సారధి చెన్నుపాటి విధానాలకు పూర్తి వ్యతిరేకం. సిపిఎస్, పండిట్స్, పిఇటి, ఎస్‌జిటిల సమస్యలాంటివి. వ్యక్తిగతంగా ఎదురయ్యే సమస్యలు సమిష్టి పోరాటం ద్వారానే

సాధించ గలం. ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే సంఘం మీద కోపాన్ని ప్రదర్శించడం చేస్తున్నారు. అస్థిత్వ రాజకీయాల లక్ష్యం ఏమంటే శత్రువు ఎవరో గుర్తించనీయకుండా చేయడం, దోపిడీ చేస్తున్న యజమాని ఎవరో అర్థం చేసుకోకుండా చేయడం, లక్ష్యం లేకుండా పోరాటం చేయడం లాంటివి. ఈ సమస్యలు పరిష్కారం కాకపోవడానికి యుటియఫ్ కారణం అని నిందించడం, మన సంఘాన్ని టార్గెట్ చేయడం. చెన్నుపాటి వారసత్వం కొనసాగిస్తూ ఐక్య ఉద్యమాలు నిర్వహిస్తూ సమిష్టితత్వాన్ని బోధిస్తున్నాము కనుక యుటియఫ్‌పై ద్వేషాన్ని పెంపొందిస్తున్నారు.

### సోషల్ ఇంజనీరింగ్

పెట్టుబడి సంక్షోభంలో పడినప్పుడల్లా బయటపడడానికి కొత్త ఆయుధాలను బయటకు తీసి తాత్కాలికంగా పరిష్కరించుకొంటుంది. కీన్స్ సంక్షేమ సిద్ధాంతం, బెయిల్ అవుట్, బెయిల్ ఇన్, ప్రపంచీకరణ ఇప్పుడు పోస్టు మోడరనిజం, సోషల్ ఇంజనీరింగ్. ఇది ప్రజలలో ఒకరినొకరు బద్ధశత్రువులుగా మారేటట్లు చేస్తుంది. పాఠశాలల్లో సిపిఎస్, నాన్ సిపిఎస్; పిఎస్ మాస్టారు, మాథ్స్ మాస్టారు. ఎవరికి వారే శత్రువులుగా చూడమంటుంది. నీ సమస్యకు కారణం ఫలానా మాస్టారు అనేటట్లు చేస్తుంది. ప్రధాన శత్రువుకి వ్యతిరేకంగా వీరందరూ కలిసి రాకుండా అనైక్యతను సృష్టిస్తుంది.

### చెన్నుపాటి వారసులం – మనం

మనం ఏమీ చేయలేము. మనచేతుతల్లో ఏమిలేదు. ఎంతసేవ చేసినా మన పోరాటాలకు ఆ సురభి కంపెనీలాగా, ఆ పదిమందే అనే నిరాశ. మనవల్ల కాదు, వ్యక్తిగత పని కోసం ఎంత సమయాన్నై నా కేటాయిస్తారు. సంఘ పని అంటే రావడం లేదు అనే వాదన. నిజమే చుట్టూ వున్న ప్రపంచం వ్యక్తిగత వాదాన్ని, కెరీరిజం గురించి బోధిస్తుంటే అదీ చాలదన్నట్లు టీవీ, సినిమా, పేపర్లు వ్యక్తి అభివృద్ధి చుట్టూ కథనాలు అల్లి ఊహాలోకల్లా తేలియాడేటట్లు చేస్తుంటే నీ సమిష్టితత్వం, పోరాటం, ఆచరణ లాంటి పదాలు తప్పుగా వుండటం సాధారణమేకదా! ఈ కాలంలోనే వున్న ఒక ప్రత్యేక పరిస్థితి ఇది. చెన్నుపాటి కాలంలో సంఘాలే వద్దన్నారు. నేడు సమిష్టి సంఘం వద్దు, చిన్న చిన్న గ్రూపులుగా వుండండి అని చెబుతున్నారు. తెలంగాణా ఆర్‌టిసి సమ్మె తరువాత ముఖ్యమంత్రి ఈ మాటేగా చెప్పింది.

ప్రస్తుతం వున్న సమస్యకు మూలం అర్థం అయ్యాక, ఆ మూలాన్ని, వ్యక్తివాదాన్ని ముందుకు తెచ్చే సాంస్కృతిక వాదాన్ని, దాని డొల్ల తనాన్ని అర్థం అయ్యేటట్లు మన రంగంలో వారికి, ఇతర రంగాల వారికి చెప్పాలి. చదివించాలి. అనుభవంలో సమిష్టిగా సాధించిన విజయాలు ప్రతి గడపకు వినిపించాలి. ఎంతో ఓర్పుతో మనం అధ్యయనం చేస్తూ, ఇతరులకు చెబుతూ "మనం అనుభవిస్తున్న ప్రతి సౌకర్యం, ప్రతి వస్తువు సమిష్టితత్వం ఫలితం" అనే సామాజిక స్పృహ భావన ఎక్కించాలి. శ్వాసమీద ధ్యాస వుండటం కాదు. ఆ శ్వాస కూడా శరీర సమిష్టి జీవక్రియల ఫలితం అని అర్థం చేయ గలిగితే ఆ తరువాత పని ఏమి చేయాలో ప్రజలే నిర్ణయించు కుంటారు. ఈ ఓపిక, నేర్పు, నైపుణ్యం, నిరంతరం ప్రజలలో వుండటం నేర్పింది చెన్నుపాటి. అందుకే మనమందరం చెన్నుపాటి వారసులవుదాం. ◆

(9వ పేజీ తరువాయి)

## జిరో ఎఫ్ఐఆర్

పోలీసువారు వారి డ్యూటీని చిత్తశుద్ధితో చేయాలి. తాగుతూ, తిరిగే జులాయిలను రాత్రి, పగలూ లాఠీలతో అదిలించాలి. తమపై ఎప్పుడూ పోలీసు కళ్ళున్నాయని వారికి ఎరుక, భయం ఉండాలి.

"ఉదయంనించీ తాగుతూ ఉన్నాం. సాయంత్రానికి బాగా బోరు కొట్టింది. అమ్మాయిని చూడగానే ప్లాన్ చేసాం. మద్యం ఎక్కువై ఏం చేస్తున్నామో 'సోయి' లేకుండా చేసాం" ఇది ప్రధాన నిందితుడి స్టేట్‌మెంట్.


ఉదయంనుండి సాయంత్రంలోగా ఏ పోలీసూ, ఏ బాధ్యతగల పౌరుడూ, టోల్ గేటు సిబ్బందీ వీళ్ళని అదిలించిందీ, గమనించిందీ లేదు. అలా జరిగి వారిని వెళ్ళగొట్టినా అమ్మాయి బ్రతికేది!

ఇదిలా ఉండగా, అసలే దిశ దారుణ హత్యతో గాయమోడుతున్న మనసులకి కారం చల్లినట్టు కొందరు మనసులేని మనుషులు సోషల్ మీడియాలో "కత్తిలా ఉంది. వాడు అదృష్టవంతుడు". "ఇది పెద్ద తోపులాగా ఆ టైంలో ఎందుకొచ్చింది. తాగున్నారు. తప్పేముంది. ఆడదాన్ని అలా చేయక పూజిస్తారా?" అంటూ చేస్తున్న కామెంట్లు మన చుట్టూ ఎలాంటి మానసిక వికలాంగులున్నారో సూచిస్తుంది.

ఇలా వాగేవాళ్ళు గతంలో నేరం చేసినవాళ్ళుగానీ, భవిష్యత్తులో చేయబోయే వాళ్ళుగానీ అయుంటారని మనస్థత్వ నిపుణులు ఇండ్ల రామసుబ్బారెడ్డి అభిప్రాయపడటం, మనం కోల్పోతున్న స్పందననూ, స్థయిర్యాన్ని అత్యవసరంగా వెనక్కి తెచ్చుకోవాల్సిన బాధ్యతను గుర్తు చేస్తుంది. మన చుట్టూ అనుమానంగా తిరిగే, వాగే, చూచే, తాగే వారిని ఎక్కడికక్కడ నిలదీయటం, పోలీసులకు కబురందించటం వల్ల వాడిలోని మృగం నిద్రలేచేలోపే నివారించిన వారిమౌతాము. ఎందుకంటే దిశ రాకకు ముందు ఆ దారినపోయే కొందరు మహిళలను వారు అల్లరి చేసామని చెప్పారు. ఆ మహిళలే దాన్ని సీరియస్‌గా తీసుకుని స్పందించి ఉంటే ఎలా ఉండేదో కదా! అందుకే నిర్లక్ష్యం వీడి ప్రతి ఒక్కరూ సమీపంలో మానవ మృగం ముసుగు కప్పి పొంచుందేమోనని అనుమానించాలి. పరిశీలించాలి. స్పందించాలి.

ఇక బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ సరఫరా చేసినట్టే పెప్పర్ స్ప్రేలు కూడా సరఫరా చేయాల్సిన అవసరం ప్రస్తుత పరిస్థితులు డిమాండ్ చేస్తున్నాయి. అలాగే బాధితురాలు వేగంగా ఒక్క వేలి స్పర్శతో ప్రమాద సంకేతాలను ఒకేసారి పోలీసులకీ, తల్లిదండ్రులకీ, స్నేహితులకీ పంపగలిగే 'సాంకేతికత' అవసరం చాలా ఉంది.

సాటి మనిషి సాయపడుతున్నాడని నమ్మిన పాపానికి బలై, పోలీసులకే అవగాహన లేని, వాడుకలో లేని "జీరో ఎఫ్.ఐ.ఆర్." (విషయం ఏ జ్యూరిస్‌డిక్షన్‌దైనా ముందు కంప్లైంట్ ఇవ్వగానే రిజిస్టర్ చేయటం)ను వెలుగులోనికి తెచ్చి, ప్రమాదంలో ఉన్న మహిళలకు ఓ వెలుగుచూపించి, తాను నల్లటి మసిగా మిగిలిన దిశ ఆత్మకు అత్యాసని తెలిసినా 'శాంతి' కలగాలని ప్రార్థిస్తూ, ఇంకెంతకాలం, ఇంకెందరికోసం ఇలాంటి ప్రార్థన చేయాలోనని భయపడుతూ, ఇంకెవరికీ జరగకూడదని ఆశిస్తూ ఉండటమే మిగిలిందిపుడు. ◆




# జనరల్ ప్రావిడెంట్ ఫండ్ నిబంధనలు (GPF)



**T.S.L.N.మల్లేశ్వరరావు**
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు

(గత సంచిక తరువాయి)

**తిరిగి చెల్లించని ఋణాలు (పార్ట్‌ఫైనల్ లేదా పాక్షిక ఉపసంహరణ):** ప్రావిడెంట్‌ఫండ్ నిబంధనలలో రూల్ 15 ప్రకారము పాక్షిక ఉప సంహరణకు అనుమతిస్తారు.

1. పాక్షిక ఉపసంహరణ పొందాలంటే చందాదారుడు 20 సం॥ల సర్వీసు పూర్తిచేసుకొని ఉండాలి. లేదా ఉద్యోగ విరమణకు 10 సం॥లోపు సర్వీసు మిగిలివున్న ఉద్యోగిని మాత్రమే పాక్షిక ఉపసంహరణకు అనుమతిస్తారు (రూల్ 15ఏ)
2. గృహ / స్థల సంబంధ విషయాలలో ఉద్యోగి 15 సం॥లు సర్వీస్ పూర్తి చేసినా పాక్షిక ఉపసంహరణకు అర్హులు అవుతారు.
3. పదవీ విరమణ పొందడానికి చివరి నాలుగు నెలల కాలంలో పాక్షిక ఉసంహరణకు అనుమతించరు. కాని కొన్ని ప్రత్యేక సందర్భాలలో అనుమతించవచ్చు (జిఓ ఎంఎస్ నం.98; తేది.19.06.1992)
4. పాక్షిక ఉపసంహరణ ఒకసారి పొందిన తర్వాత ఆరు నెలల తర్వాతనే రెండవ పార్ట్‌ఫైనల్‌కు అనుమతిస్తారు. ఒక ఆర్థిక సంవత్సరంలో రెండుకంటే ఎక్కువసార్లు పాక్షిక ఉపసంహరణ ను అనుమతించరు (రూల్ 15బి నోట్ 1)
5. పాక్షిక ఉపసంహరణ తీసుకుంటే ఎటువంటి రికవరీ వుండదు.
6. పాక్షిక ఉపసంహరణకు అనుమతించే నిబంధనలు

| మంజూరు కారణము | నిబంధన |
|---|---|
| ఉన్నత విద్య కొరకు | రూల్15-బి |
| చందాదారుడు లేక చందాదారునిపై ఆధారితుల వైద్య ఖర్చుల నిమిత్తం | రూల్15-సి |
| వివాహ సంబంధము నిమిత్తం | రూల్15-డి |
| గృహ కొనుగోలు నిమిత్తం | రూల్15-ఇ |
| ఇంటి స్థలము కొనుగోలు నిమిత్తం | రూల్15-ఎఫ్ |
| ఇంటి నిర్మాణ నిమిత్తం | రూల్15-జి |
| ఉద్యోగ విరమణ చేయుటకు 6 నెలలోపు వ్యాపార సంబంధ భూములు కొనుగోలుకు | రూల్15-హెచ్ |
| మోటారు కారు కొనుగోలు నిమిత్తం | రూల్15-ఐ |

7. తిరిగి చెల్లించే అప్పుగా తీసుకున్న మొత్తాన్ని పాక్షిక ఉప సంహరణగా మార్చుకోవచ్చు (రూల్15జె) అయితే తిరిగి చెల్లించే అప్పు పైన తెలిపిన నిబంధనలకనుగుణంగా తీసుకొని వుండాలి.

**ఫైనల్ పేమెంట్ :**

1. ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసినా లేదా రాజీనామా చేసినా అతని ఖాతాలో నిల్వ ఉన్న మొత్తాన్ని అతనికి చెల్లిస్తారు. ఉద్యోగి చనిపోతే అతడు సమర్పించిన నామినేషన్ ప్రకారం నామినీకి చెల్లిస్తారు. నామినేషన్ లేని సందర్భంలో అర్హతకలిగిన కుటుంబ సభ్యులందరికి సమాన వాటాలలో చెల్లిస్తారు. (రూల్ 28,29,30)
2. ఉద్యోగ విరమణకు నాలుగు నెలల ముందు చందా చెల్లింపు నిలిపివేయాలి. ఇది ఐచ్ఛికం కాదు. తప్పనిసరి.

**బూస్టర్ స్కీమ్ :**

1. చందాదారుడు మరణిస్తే అతని కుటుంబ సభ్యులకు అతని ఖాతాలో నిల్వవున్న మొత్తంతోపాటు, కొంత అదనపు మొత్తం చెల్లిస్తారు. దీనినే బూస్టర్ స్కీం అంటారు. (రూల్ 30-ఎ)
2. ఉద్యోగి చనిపోయే రోజు వరకు కనీసం 5 సం॥ సర్వీస్ పూర్తి చేసి వుండాలి.
3. ఉద్యోగి చనిపోయే రోజుకంటే ముందు మూడు సం॥ల సగటు నిలవ ఎంత ఉందో అంత మొత్తం అదనంగా చెల్లిస్తారు. అయితే ఈ అదనంగా చెల్లించే మొత్తం రూ. 20000లకు మించరాదు.
4. చనిపోయే రోజుకు ముందు మూడు సంవత్సరాలలో ఖాతాలో కనీసం ఉద్యోగులకు నిల్వ గెజిటెడ్ సరాసరి రూ.8000/-, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు రూ.6000/-, నాల్గవ తరగతి ఉద్యో గులకు రూ.2000/-లు ఉండాలి. (జిఓ ఎంఎస్ నం.42 ఆర్థిక; తేది.29.01.2003)


**పిఎఫ్ మంజూరు అధికారం :** మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖాధికారి, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయుడు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఉప విద్యాశాఖాధికారి తిరిగి చెల్లించే, చెల్లించని ఋణాలు మంజూరు చేసే అధికారం కలిగి వుంటారు. చివరి చెల్లింపు దరఖాస్తులను జిల్లా పరిషత్‌కు పంపే అధికారం మాత్రమే ఉంది. (జిఓ 40 విద్య; తేది.07.05.2002)

**గమనిక :**

1. పిఎఫ్‌లో నిల్వ వున్న మొత్తాలకు కోర్టు అటాచ్‌మెంట్ వుండదు.
2. పిఎఫ్‌లో నిల్వ ఉన్న చివరి మొత్తాలపై ఆరు నెలలపైన మరియు ఒక సంవత్సరం వరకు వడ్డీ చెల్లిస్తారు. కాని మొత్తాలు పొందటానికి ఆలస్యం చందాదారుడు కారణం కారాదు.

# అనన్య ప్రతిభామూర్తి

# శ్రీనివాస రామానుజన్



డిసెంబర్ 22 జాతీయ గణిత దినోత్సవం. శ్రీనివాస రామానుజన్ జయంతి. భారత ప్రభుత్వము రామానుజన్ గణిత శాస్త్ర సేవలు గుర్తించి ఆయన పుట్టినరోజును జాతీయ గణిత దినోత్సవంగా డిసెంబర్ 2011లో ప్రకటించింది. జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా గణిత శాస్త్రానికి, భారత దేశానికి ఎనలేని ఖ్యాతిని ఆర్జించి పెట్టిన శ్రీనివాస రామానుజన్ జీవితంలోని గణితాన్ని, గణితంలో అతని జీవితాన్ని స్మరించుకుందాం...

పూర్వపు మద్రాసు రాష్ట్రంలోని పట్టణం 'ఈరోడ్'లో శ్రీనివాస అయ్యంగార్, కోమలతమ్మాళ్ అనే నిరుపేద దంపతులకు 1887 డిసెంబర్ 22న శ్రీనివాసరామానుజన్ జన్మించారు. ప్రాథమిక విద్యను ఈరోడ్‌లోని వీధిబడితో ప్రారంభించి, కాంచిపురం, కుంభ కోణం, మద్రాసు పట్టణాలలో కొనసాగించాడు. కుంభకోణంలో హైస్కూల్ విద్య అభ్యసించాడు. రామానుజన్‌లోని ప్రతిభ చిన్న తనంలోనే వెల్లివిరిసింది. రామానుజన్ తరచూ నక్షత్రాల పరిమాణాన్ని గురించి, వాటి మధ్య దూరాల గురించి ఉపాధ్యాయులను ప్రశ్నించి వారిని ఆశ్చర్య పరిచేవాడు. ఎనిమిదవ తరగతిలో తన పొరుగింటి అబ్బాయి వద్ద గల 'ట్రిగ్నోమెట్రి' పుస్తకం తీసుకొని, దానిలోని సమస్యలను సాధించి తనలోని సహజ ప్రజ్ఞను బయట పెట్టాడు. నేటికి ఆ పాఠ్య పుస్తకాన్ని డిగ్రీస్థాయి పాఠ్య పుస్తకంగా అధ్యయనం చేస్తున్నారు. పదవ తరగతిలోనే మరే ఇతర పుస్తకాలను ఉపయోగించకుండా స్వయం ప్రతిభతో సైన్, కోసైన్ ప్రమేయాలకు ఆయిలర్ సిద్ధాం తాలను ప్రతిపాదించాడు.



**ఎన్.కుమార్‌రాజా**
రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు

పదహారు సంవత్సరాల వయస్సులో 1903 సం॥లో లండన్‌కు చెందిన డాక్టర్ కార్ రచించిన "ఎ సినాప్సిస్ ఆఫ్ ఎలిమెంటరీ రిజల్ట్స్ ఇన్ ప్యూర్ అండ్ అప్లైడ్ మాథమాటిక్స్" అనే పుస్తకాన్ని చదవడం తటస్థించింది. ఆ పుస్తకమే అతినిలోని నిద్రాణమైన అసాధారణ ప్రజ్ఞను మేల్కొపింది. అందులోగల బీజ గణితం, కలన గణితం, త్రికోణమితి చేయడం వలన రామానుజన్ ప్రభావితం చెందాడు.

1903 సం॥లో మెట్రిక్యులేషన్ పరీక్షలో రామానుజన్ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. 1904లో కుంభకోణంలో ఎఫ్‌ఏలో చేరాడు. గణితంలో తప్ప మిగిలిన సబ్జెక్టులలో శ్రద్ధ చూపకపోవడంతో ఎఫ్ఎ పరీక్షలో అనుత్తీర్ణుడయ్యాడు. దీనితో అప్పటివరకు పొందు తున్న స్కాలర్‌షిప్ నిలిచి, ఆర్థిక ఇబ్బందులకు గురి అయ్యాడు. నిరుత్సాహంతో చదువు మాని ఉద్యోగ ప్రయత్నాలు మొదలు పెట్టాడు. కొంతకాలం సెయింట్ జార్జిలోని అకౌంట్స్ జనరల్ ఆఫీసులో తాత్కాలిక గుమాస్తాగా పని చేసి ఆ తర్వాత మద్రాసు పోర్టు ట్రస్ట్‌లో గ్రేడ్ ఫోర్ ఉద్యోగిగా చేరాడు.

1907–1911 మధ్య కాలంలో రామానుజన్ తన ఖాళీ సమయాన్ని గణితశాస్త్ర పరిశోధనకు వినియోగించాడు. ఈ సమయంలో వింత చదరాలు, హైపర్ జ్యామితీయ శ్రేణులు, దీర్ఘ వృత్త సమాకలనలు వంటి వివిధ అంశాలపై పరిశోధనలు చేశాడు. 1911లో ఇండియన్ మేథమాటికల్ సొసైటి జర్నల్‌లో రామానుజన్ మొదటి పరిశోధనా పత్రాన్ని ప్రచురించాడు. 1913 సం॥లో తాను సాధించిన నూట ఇరవై సిద్ధాంతాలను కేంబ్రిడ్జిలోని ప్రముఖ గణిత శాస్త్రాచార్యుడు అయిన జిహెచ్ హార్డీకి పంపాడు. రామానుజన్ పంపిన సిద్ధాంత వ్యాసాలను చూసి హార్డీ ఆశ్చర్య పోయాడు. రామానుజన్ ప్రతిభను గుర్తించి కేంబ్రిడ్జికి ఆహ్వానించాడు. 1914లో రామానుజన్ కేంబ్రిడ్జి వెళ్ళి హార్డీతో కలిసి పనిచేశాడు. ఇంగ్లాడ్‌కు వెళ్ళిన రెండేళ్ళకు రామానుజన్ కృషి ఫలితంగా కేంబ్రిడ్జి విశ్వ విద్యా లయం అతినికి పరిశోధక బి.ఏ. పట్టాను ప్రకటిం చింది. 1918వ సం॥లో రాయల్ సొసైటి ఆఫ్ ఇంగ్లాడ్ రామానుజన్‌కు అత్యంత ప్రతిష్టాకరమైన 'ఫెలో ఆఫ్ రాయల్ సొసైటీ' బిరుదును పొందారు. ఈ గౌరవాన్ని పొందిన మొదటి భారతీయుడు శ్రీనివాస రామానుజన్. అదే సంవత్సరంలో రామానుజన్ కేంబ్రిడ్జి, ట్రినిటి కళాశాల ఫెలోగా ఎన్నికయ్యారు. ఈ స్థానాన్ని పొందిన తొలి భారతీయుడు రామానుజన్.

1917 నుండి అనారోగ్యంతో బాధపడుచున్న రామానుజన్ 1919లో తిరిగి భారత దేశానికి చేరుకొన్నాడు. 32 సం॥లు వయస్సులో 1920లో క్షయ వ్యాధితో మరణించాడు. అతి స్వల్ప వ్యవధిలో సాధారణ స్థాయినుండి అసాధారణ స్థాయికి ఎదిగిన 'అనన్య ప్రతిభ మూర్తి శ్రీనివాస రామానుజన్'.

రామానుజన్‌ను గాని, గణితశాస్త్ర రంగంపై రామానుజన్ నిర్వహించిన పాత్రను నిర్వచింపలేము. ప్రపంచం తనను

# ప్రశ్నోత్తరాలు



నిర్వహణ : టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు
ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు
Mail ID : **ikyopadhyaya1975@gmail.com**

ప్రశ్న : నేను పదోన్నతి పొంది నూతన పాఠశాలలో చేరాను. సమైక్యాంధ్ర సెలవుకు సేవా పుస్తకములో నమోదు చేయమని కోరితే పూర్వపు పాఠశాలలోనే చేయించుకోవాలంటున్నారు. సరియైనదేనా?

**– పి.సుజాత, తణుకు**

జవాబు : **సరియైనదికాదు. పూర్వపు పాఠశాల నుండి సర్టిఫికెట్ తెచ్చుకుంటే ప్రస్తుత పాఠశాలలో నమోదు చేయవచ్చును.**

ప్రశ్న : ఒక నెలలో 3 లోకల్ హాలిడేస్ వాడుకోవచ్చా?

**– డి.బాబాఫకృద్దీన్, సంజామల**

జవాబు : **వాడుకోకూడదని ఎక్కడాలేదు. స్థానికంగా ఉండే సరియైన కారాణాలరీత్య ఉన్నతాధికారుల అనుమతితో వాడు కోవచ్చు.**

ప్రశ్న : స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)గా పదోన్నతి పొందిన ఉపా ధ్యాయిని నవంబర్ 1న విధులలో చేరారు. క్రింది కేడర్‌లో ఆమె ఇంక్రిమెంట్ అక్టోబర్. ఆమె ఉద్యోగ విరమణ తేదీ 31.07.2038. ఆమెకు 04.04.2020 తేదీకి క్రింది కేడర్‌లో 18 సం॥లు నిండుతుంది. ఆమెకు 18 సం॥ల స్కేలు వర్తిస్తుందా? ఆమె ఏ తేదీకి ఆప్షన్ ఇచ్చుకుంటే లాభాదాయం.

**– ఎ.సంజీవరెడ్డి, కృష్ణాజిల్లా**

జవాబు : **ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం ఒకే కేడర్‌లోని సర్వీసు వర్తిస్తుంది. ఆమె 18 సం॥ల సర్వీస్ పూర్తికాకుండానే పదోన్నతి పొందినందున 18 సం॥ల స్కేలు వచ్చే అవకాశం లేదు. ఆమెకు ఇంకా ఉన్న సర్వీస్‌ను బట్టి ఆమె అక్టోబర్‌కు ఇస్తే లాభదాయకంగా ఉంటుంది.**

ప్రశ్న : మా పాఠశాలలో నాన్‌టీచింగ్ సిబ్బంది లేనందువలన నేను ఈ సంవత్సరం వేసవి సెలవులలో ఎస్ఎస్‌సి అడ్వాన్స్ సంప్లిమెంటరీ పరీక్ష విధులలో నిమిత్తం పాఠశాలకు హాజరయ్యాను. ఈ సంవత్సరం ఇచ్చిన ఉత్తర్వులలో ఉపాధ్యాయులను తీసుకోవచ్చని లేనందు వలన నాకు సంపాదిత సెలవు రాదని ఆడిట్ వారు అభ్యంతరము తెలియజేశారు. సరియైనదేనా?

**– శ్రీహరి, గుంటూరు**

జవాబు : **సరియైనది కాదు. ఈ సంవత్సరం వేసవి సెలవులలో అడ్వాన్స్ సంప్లిమెంటరీ విధులకు హాజరయ్యేవారికి సంపాదిత సెలవు ఇచ్చే ఉత్తర్వులలో పాఠశాల విద్యా కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం.362...; తేది.16.11. 2013లోని నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. ఆర్‌సి నం.362నందలి నిబంధన 3వ పాయింట్ క్రింద పేర్కొన్న విధంగా వుంది గమనించండి.**

3. Regarding prevention of the staff of prevent the following staff from the Educational Institutions. - (1) Headmaster, (2) Junior Assistant/Record Assistant and (3) Office subordinate. If there is no Junior Assistant/Record Assistant, senior most teacher may be prevented from availing of summer vacation, in any case the prevented staff should not exceed three (3) persons.

ప్రశ్న : ఒక విద్యార్థి అడ్మిషన్ రిజిష్టర్‌లో పుట్టిన తేది, ఒరిజినల్ పుట్టిన తేదీ ప్రకారం మార్చమని అడుగుతున్నారు. హెచ్ఎం నేరుగా మార్చవచ్చా?

**– కె.లక్ష్మణరావు, విజయవాడ**

జవాబు : **ఎస్ఎస్‌సి నిబంధనల ప్రకారం అడ్మిషన్ రిజిష్టర్‌లో మార్పుచేయవలసి వచ్చినప్పుడు తనిఖీ అధికారి అనుమతితోనే మార్చవలసి వుంటుంది.**

ప్రశ్న : ఒక ఉపాధ్యాయిని ఇంక్రిమెంట్ నవంబర్ 25. ఆమె నవంబర్ 14 నుండి 28 వరకు కమ్యుటెడ్ సెలవులో వున్నారు. ఇంక్రిమెంట్ తేదీలకు వస్తుందా?

**– సుబ్బారావు, బాపట్ల**

జవాబు : **ఇంక్రిమెంట్ తేదీ ఎప్పుడు నెలలో 1వ తేదీనే వుంటుంది. 1వ తేదీ నుండి సిఎల్ మినహా ఇతర సెలవులలో ఉంటే సెలవు అనంతరము విధులలో చేరిన తేదీ నుండి ఆర్థికలాభం వర్తిస్తుంది. ఈమె 1వ తేదీన విధులలో వున్నారు కాబట్టి ఇంక్రిమెంట్ మంజూరు ఆటంకం ఏమీలేదు. కావున కమ్యుటెడ్ సెలవు కాలమునకు ఇంక్రిమెంట్ వర్తించదనేది సరియైనది కాదు.**

ప్రశ్న : ఇటీవల జరిగిన పదోన్నతులలో ఒక ఉపాధ్యాయుడు నవంబర్ 13న చేరడం జరిగింది. అతని ఇంక్రిమెంట్ నవంబర్. ఆయనకు నవంబర్ మాసం ఇంక్రిమెంట్, ప్రమోషన్ ఇంక్రిమెంట్లు వస్తాయా?

**– బి.ప్రశాంతి, నెల్లూరు**

జవాబు : **వస్తాయి. నవంబర్ 1న క్రింది కేడర్‌లో వార్షిక ఇంక్రిమెంట్ ఇస్తారు. నవంబర్ 13న పదోన్నతి కేడర్‌లో ఎఫ్ఆర్ 22(బి) ప్రకారం రెండు ఇంక్రిమెంట్లు ఇవ్వబడతాయి.** ◆

గుర్తించక ముందే తన జీవితలక్ష్యం గణితశాస్త్రమని పసిగట్టాడు. వెనుతిరగక ఆత్మ జ్ఞాని వలే లక్ష్యాన్ని చేరుకున్నాడు. రామానుజన్ కనుగొన్న పరిశో ధనలను మూడు ప్రధన భాగాలుగా వర్గీకరించవచ్చు. మొదటి భాగంలో నిరూపణలు లేని నాలుగువేల సిద్ధాంతాలను రూపొందిం చాడు. వీటిని ఎఫ్ఏ పరీక్ష అనుత్తీర్ణుడై, ఉద్యోగాన్వేషణలో ఉన్న పుడు 1907-8 మధ్య కాలంలో తన నోట్‌బుక్‌లో రాశాడు. 1911 సం॥లో మొదటి నోట్‌బుక్‌ను సవరించి, విస్తరించి 21 అధ్యాయా లతో రెండవ నోట్‌బుక్ రాశాడు. చాలా కాలం కనిపించకుండా పోయిన మూడవ నోట్‌బుక్‌లో మాక్‌తీటా ప్రమేయాలకు సంబంధించి అనేక కొత్త సిద్ధాంతాలను రాశాడు. ఈ మూడు నోట్‌బుక్స్ ప్రముఖ గణితశాస్త్రవేత్త బ్రూస్ బెర్ట్ కృషి ఫలితంగా 1967లో ప్రచురించ బడ్డాయి.

ఇంగ్లండ్ నుండి తిరిగిరాగానే రామానుజన్‌కు ఆచార్య స్థానాన్ని ఇవ్వడానికి 1919 సం॥లో మద్రాసు విశ్వవిద్యాలయాలు నిర్ణయం తీసుకుంది. కాని అది నిజం కాకుండానే రామానుజన్ మరణించారు. 1951లో 'అలగప్ప చెట్టియార్ రామానుజన్ ఇన్‌స్టిట్యూట్'ని స్థాపించాడు. 1957 సం॥లో మద్రాసు విశ్వ విద్యాలయం దానిని 'సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీస్ ఇన్ మాథమాటిక్స్'గా మార్చి విలీనం చేసుకుంది. 198 సం॥లో రామానుజన్ శతజయంతి ఉత్సవాలు మద్రాసులో వైభవంగా జరిపారు. 1986 సం॥లో స్థాపించబడిన 'రామానుజన్ మేథమేటికల్ సోసైటి' వారు తమ జర్నల్ మొదటి సంపుటిని ప్రచురించారు. 2012ను జాతీయ గణిత సంవత్సరంగా భారత ప్రభుత్వం ప్రకటించింది. 2013లో వారంరోజులపాటు అంగర్జాతీయ స్థాయిలో ఢిల్లీ యూనివర్శిటీలో 'ది లెజన్సీ ఆఫ్ శ్రీనివాస రామానుజన్' పేరున గణిత సదస్సును భారతదేశం నిర్వహించింది.

రామానుజన్ పరిశోధన ఫలితాలను నేడు వివిధ ఆత్యాధునిక శాస్త్ర రంగాలలో ఉపయోగిస్తున్నారు. సైద్ధాంతిక భౌతిక శాస్త్రానికి సంబంధించిన స్ట్రింగ్‌థియరీ లోని 26 పరిమాణాలుగల గణితీయ నమూనాలలో రామానుజన్ మాపకరూపాలను విరివిగా వాడుతున్నారు. సాంఖ్యాక యాంత్రిక శాస్త్రములోని షెడ్‌భుజ నమూనాలనందు, కంప్యూటర్ అల్గాడిదంలలో అదిగామియ సంఖ్య "పై" కోసం వాడే ధ్రూడ అభికరణ శ్రేణులందు రామానుజన్ ఫలితాలను నేటికీ అనువర్తిస్తున్నారు.

శ్రీనివాస రామానుజన్ జననం ఒక యాధృచ్ఛిక సంఘటన కాదు. గణిత శాస్త్ర ప్రపంచంలో జరిగిన ఒక అరుదైన సంభవం. రామానుజన్ పరిశోధనలు సూచించే విషయాలు గణితశాస్త్ర సరిహ ద్దులకు అతీతమైనవి. ఈ జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఈ అనన్య ప్రతిభా మూర్తికి ఘనమైన నివాళు లర్పిద్దాం. ◆

## మాజీ ప్రధాన ఎన్నికల అధికారి టియన్ శేషన్ మృతి



భారత దేశంలో ఎన్నికల సంస్కరణలకు అద్యుదుగా నిలిచిన మాజీ చీఫ్ ఎలక్షన్ కమీషనర్ టిన్ శేషన్ (87) చెన్నైలోని తన స్వగృహంలో నవంబర్ 10న తుదిశ్వాస విడిచారు. కేరళలోని పాలక్కాడ్ జిల్లా తిరువెల్లాయిలో 1932 డిసెంబర్‌లో జన్మించిన టిఎన్ శేషన్ హార్వర్డ్ యూనివర్శిటీ నుండి పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్ డిగ్రీ చేశారు. 1955 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన ఆయన కేంద్ర క్యాబినెట్ సెక్రటరీగా పనిచేశారు. అనంతరం 1990 డిసెంబర్ 12 నుండి 1996 డిసెంబర్ 11 వరకు ఆరేళ్లపాటు ప్రధాన ఎన్నికల అధికారి (సిఇసి)గా వ్యవహరించారు. అప్పట్లో ఎన్నికల నిబంధనలను పట్టించుకునే పరిస్థితి లేదు. డబ్బు, కండబలానిదే పైచేయి. ఈ ఎన్నికల అక్రమాలను సంస్క రించేందుకు ప్రయత్నించి తూ.చ.తప్పకుండా అమలు చేసి చండశాసనుండుగా పేరు తెచ్చుకున్నారు. ఎన్నికల సంస్కరణలకు గాను 1996లో ఆయన రామన్ మెగసెసె అవార్డును అందుకున్నారు.

## ఎస్ఎంఎస్ కోసం

**చందాదారులకు విజ్ఞప్తి :**

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబరు పోస్టు కార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతినెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు చేయడం జరుగుతుంది. వెంటనే మీ ఫోన్ నెంబర్‌కు మెసేజ్ వస్తుంది.

పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥లు / 10 సం॥లు / ఏజెన్సీ ఏదైనా వివరంగా కూడా తెలుపగలరు.

**ఉత్తరాల ద్వారా...**

**"ఐక్యఉపాధ్యాయ"** యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంప వచ్చు.?

– సంపాదకవర్గం

# జిల్లా కౌన్సిల్ సమావేశాలు

శ్రీకాకుళం జిల్లా

## ఇంగ్లీషు మీడియంతోబాటు తెలుగు మీడియం కొనసాగించాలి



శ్రీకాకుళం జిల్లా కౌన్సిల్ సమావేశాలు అముదాలవలస పట్టణంలో శారదా కళ్యాణ మండపంలో నవంబర్ 22న జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ పతాకాన్ని పూర్వ కార్యదర్శి బొడ్డేపల్లి జనార్దన రావు, యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని బెండి గోవిందరావులు ఎగురవేశారు. అనంతరం ప్రారంభమైన సభలో ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయశర్మ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు, ఆర్థిక పరిస్థితులపై వివరించారు.

యుటియఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ మాట్లాడుతూ 'అమ్మఒడి' పథకాన్ని ప్రభుత్వ పాఠశాలకు మాత్రమే వర్తింపజేయాలని, అర్హత కలిగిన ఎస్‌జిటిలు అందరికి, తెలుగు, హిందీ, స్కూల్ అసిస్టెంట్లుగా, ఎంఎ తెలుగు వారికి కూడా అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, యుటియఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి బొడ్డేపల్లి మోహనరావు మాట్లాడుతూ యుటియఫ్ సంఘం క్రమశిక్షణగల సంఘం అన్నారు. బొడ్డేపల్లి జనార్ధనరావు, జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మల్లయ్యలు మాట్లాడారు.

జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు కార్యదర్శి నివేదిక సమర్పించారు. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదరి రవీంద్ర, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిశోర్‌కుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు ఆరిక భాస్కరరావు, దండుప్రకాశరావు, సహాధ్యక్షులు బి.ధనలక్ష్మి, ఎల్.బాబురావు, జిల్లా కోశాధికారి బమ్మిడి శ్రీరామమూర్తితో బాటు 38 మండలాల నుంచి సుమారు 60మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కల్చరర్ కమిటీ కన్వీనర్ కె.గౌరి నాయుడు ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆముదాలవలస, బూర్జ, ఎల్ఎన్ పేట జిల్లా కార్యదర్శులు కె.వైకుంఠరావు, పి.వాసు, జి.మదనరావు, కె.చంద్రరావు, బి.చిట్టిబాబు, యు.ఉమాశంకర్, పి.పైడి రాజుతోపాటు అన్ని మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

విజయనగరం జిల్లా

## అంగరంగ వైభవంగా జిల్లా కౌన్సిల్ సమావేశాలు



విజయనగరం జిల్లా కౌన్సిల్ సమావేశాలు గజపతినగరంలో నవంబర్ 17న జరిగాయి. ముందుగా యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం నుండి స్థానిక ప్రభుత్వ జూనియల్ కాలేజీ వరకు భారీ ర్యాలీ జరిగింది. ఆ తరువాత సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన యుటియఫ్ జెండాను యుటియఫ్ సీనియర్ నాయకులు, జిల్లా కార్యదర్శి పంటల లక్ష్మణ ఎగురవేశారు. అనంతరం "ప్రారంభ సభ" ప్రారంభమయ్యింది.

ఈ "ప్రారంభసభ" జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌చంద్ర పట్నాయక్ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో వస్తున్న మార్పులను వివరిస్తూ ఉపా ధ్యాయులు దానికనుగుణంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని తెలిపారు.

అనంతరం జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహనరావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఆర్థిక నివేదికను కోశాధికారి ఈశ్వరరావు, ఆడిట్ నివేదికను ఆడిట్ కమిటీ కన్వీనర్ స్వామి నాయుడు, పత్రిక నివేదికను సత్యశ్రీనివాసరావు, అకడమిక్ కమిటీ నివేదికను కె.శ్రీనివాసరావు, మహిళా కమిటీ నివేదికను కన్వీనర్ రాధా భవాని, ఐటిడిఏ నివేదికను సబ్ కమిటీ కన్వీనర్ తోట రమేష్‌లు ప్రవేశపెట్టారు. అనంతరం మండలాలవారీగా నివేదికలపై చర్చలు జరిగాయి.

ఈ సమావేశానికి ఎన్నిక అధికారికిగా రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి డి.రాము హాజరై కార్యకర్తలనుద్దేశించి ఉత్తేజపూరితమైన సందేశాలను ఇస్తూ సంఘాన్ని ఇంకా అభివృద్ధి చేస్తూ కంటికిరెప్పలా సంఘాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా నూతన కౌన్సిల్‌ను ఎన్నుకున్నారు.

విశాఖపట్నం జిల్లా

## ఉపాధ్యాయులందరికీ ఒకే సర్వీసు రూల్స్ వర్తింపజేయాలి


విశాఖపట్నంలో అయ్యన్న విద్యాసంస్థల్లో డిసెంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సాబ్జీ మాట్లాడుతూ 20ఏళ్లుగా వేర్వేరు సర్వీస్ రూల్స్ ఉన్నాయన్నారు. వాటిని ఏకీకృతం చేయాలని రాష్ట్ర పతి, సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కోర్టులో అవంతరాలు ఉన్నాయని ప్రభుత్వాలు వాటిని అమలు చేయలేదని తెలిపారు.



జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు జివిఎన్ చలపతి మాట్లాడుతూ రాబోయే కాలం పోరాటాల కాలమని, దానికి అందరూ సంసిద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. వైసిపి మండల అధ్యక్షులు రెడ్డి జగన్మోహన్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి.అప్పారావు, చిన్నబ్బాయి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు దొంగ శ్రీను, ఆర్.సురేష్, రాష్ట్ర కౌన్సిలర్ కె.రాజేంద్రకుమార్, జిల్లా గౌరవాధ్యక్షులు ఎన్.నాగరాజు, సిఐటియు మండల నాయకులు జి.చింతాఉ, వృత్తి దారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి యర్రా దేము, రైతు సంఘం మండల నాయకులు ఆర్. ముత్యాలన్నాడు, వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తూర్పుగోదావరి జిల్లా

## అమరజీవుల త్యాగాల పునాదులపై ఏర్పడిన సంఘం




యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు కామ్రేడ్ గుత్తుల ఆంజనేయులు నగర్, కామ్రేడ్ ఐ.భాగయ్య శాస్త్రి ప్రాంగణంగా నామకరణం చేసిన కొత్తపేట జిల్లా ప్రజాపరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో నవంబర్ 9,10 తేదీల్లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నవంబర్ 9వ తేదీ ఉదయం జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రారంభ సభకి తొలుత పతాకావిష్కరణ జరిగింది. జాతీయ పతాకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.ఇందిరాబాయి, ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని సీనియర్ కార్యకర్త వాసంశెట్టి లక్ష్మణరావు, యుటియఫ్ పతాకాన్ని మరో సీనియర్ కార్యకర్త కె.వి.రమణలు ఆవిష్కరించారు. తదుపరి అమరజీవులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు.

ప్రారంభసభలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు మాట్లాడుతూ న్యాయపరమైన ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసం పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాజీలేని కృషి చేస్తున్నదని అన్నారు. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్యాడర్ వారీగా విడిపోకుండా ఐక్యంగా నిలబడి పోరాటాల ద్వారా విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఎస్టిఎఫ్ఐ జాతీయ కార్యదర్శి ఎన్.అరుణకుమారి, యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు, ఎస్ఎంఎసి చైర్మన్ మెట్టు నాగరాజు, డిజెబుల్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.డి. సుబ్బారావు, యుటియఫ్ జిల్లా కార్యదర్శి వై.మురళీమోహన్ పాల్గొన్నారు.

మధ్యాహ్నం నుండి జిల్లా అధ్యక్షులు డి.వి.రాఘవులు అధ్యక్ష ప్రతినిధుల సభ జరిగింది. తొలుత సంతాప తీర్మానాలను జిల్లా కార్యదర్శి పి.సూరేంద్రకుమార్ ప్రవేశపెట్టారు. జిల్లా ప్రధానాకార్యదర్శి టి.కామేశ్వరరావు కార్యదర్శి నివేదికను, నిర్మాణ నివేదికను, కోశాధికారి పి.వెంకటేశ్వరరావు ఆర్థిక నివేదికను, కుటుంబ సంక్షేమ పథకం నివేదికను ఎస్.జ్యోతిబసు, పత్రికా కన్వీనర్ ఐ.ప్రసాదరావు ఐక్యఉపాధ్యాయ పత్రిక నివేదికను, జిలా ఆడిట్ కన్వీనర్ టి.జి. వాషింగ్టన్ ఆడిట్ నివేదికను, సబ్ కమిటీల నివేదికలను జిల్లా సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, జిల్లా కార్యదర్శి కె.ఆదిరెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు సిహెచ్.వి.రమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జోగా అప్పారావు ప్రవేశపెట్టారు. ప్రచురణల కమిటీ నివేదికను జిల్లా సహాధ్యక్షులు చక్రవర్తి ప్రవేశపెట్టారు. అనంతరం పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు.

ఏఐఐఇయు జోనల్ వైస్ ప్రెసిడెంట్ పి.సతీష్ "ముంచుకోస్తున్న ఆర్థిక సంక్షోభం'' అనే అంశంపై విశ్లేషణ చేశారు. రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్. భవిష్యత్ కర్తవ్యాలను ప్రవేశపెట్టారు. ప్రతినిధుల సభకు హాజరైన శాఖల బాధ్యులు నివేదికలు, తీర్మానాలు, కర్తవ్యాలు పై చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. ప్రతినిధుల సభ చివరలో సీనియర్ నాయకులు జి.చిట్టిబాబు, పి.పుల్లయ్యలు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు.

యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షుల ఎన్.వెంకటేశ్వర్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. రెండు రోజుల కౌన్సిల్ సమావేశాలను ఘనంగా నిర్వహించిన కొత్తపేట మండలశాఖకు సమావేశం అభినందనలు తెలియజేసింది. కొత్తపేట మండలశాఖ ప్రధానకార్యదర్శి టి.విజయకృష్ణ వందన సమర్పణతో కౌన్సిల్ సమావేశాలు ముగిసాయి.

### పశ్చిమగోదావరి జిల్లా

## జిల్లా కౌన్సిల్ సమావేశాలు



యుటియఫ్ పశ్చిమగోదారి జిల్లా 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు చింతలపూడిలో నవంబర్ 23,24 తేదీలలో అత్యంత ఘనంగా జరిగినాయి. మొదటి రోజు కౌన్సిల్ సమావేశాల ప్రారంభానికి ముందు జాతీయ పతాకాన్ని పశ్చిమగోదావరి జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు పూరేటి జోసఫ్ కుమారుడు పూరేటి విజయానంద్, ఎస్టిఎఫ్ పతాకాన్ని ఎస్టిఎఫ్ఐ జాతీయ ఉపాధ్యక్షుడు మరియు యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, యుటియఫ్ ఉద్యమ పతాకాన్ని యుటియఫ్ సీనియర్ నాయకులు జె.సూరారెడ్డిలు ఆవిష్కరించారు. జెండా ఆవిష్కరణలు అనంతరం కౌన్సిల్ సమావేశాలు ప్రారంభించారు. ఈ సమావేశాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ ప్రారంభిస్తూ విద్యారంగంలో వస్తున్న మార్పులు, ఉద్యమాలలో వస్తున్న వింతపోకడలను వివరించారు. ప్రారంభ సమావేశంలో పూరేటి విజయానంద్, జె.సూరారెడ్డి, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నర్సింహారావులు మాట్లాడారు.

ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు పి.జయకర్ అధ్యక్షత వహించగా సంతాప తీర్మానాలను సహాధ్యక్షురాలు కె.హరిప్రియ, కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి, ఆర్థిక నివేదికను, కోశాధికారి జి.వి.సూరపరాజు, ఆడిట్ నివేదికను ఆడిట్ కమిటీ కన్వీనర్ వి.బి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, ఏజెన్సీ నివేదికను జిల్లా గౌరవాధ్యక్షులు మరియు ఏజెన్సీ కన్వీనర్ ఎం.వి.శ్యాంబాబు, మహిళా నివేదికను మహిళా సబ్ కమిటీ కన్వీనర్ బి.సుభాషిణి, మున్సిపల్ సబ్ కమిటీ నివేదికను రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసన్, ఎయిడెడ్ నివేదికను రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు ఎయిడెడ్ సబ్ కమిటీ కన్వీనర్ ఆర్.రవికుమార్, ఐక్యఉపాధ్యాయ నివేదికను జిల్లా సహాధ్యక్షులు ఏ.కె.వి.రామభద్రం ప్రవేశ పెట్టారు.

అనంతరం "విద్యారంగ సంస్కరణలు-పరిణామాలు" అనే అంశంపై విద్యా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ఉభయగోదావరి జిల్లాల, టీచర్ మరియు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలు రాము సూర్యారావు, ఇళ్ళ వెంకటేశ్వరరావు, యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, చింతలపూడి నియోజకవర్గ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా, గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలాడి వెంకట్రావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి పి.వి.నర్సింహారావు, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి ఎస్.జయప్రభ పాల్గొన్నారు. సదస్సు 1000మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సదస్సు అనంతరం యుటియఫ్ పశ్చిగోదావరి జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఎన్నికల అధికారిగా యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకర్ వర్మ వ్యవహరించారు. ఎన్నిక అనంతరం అత్యంత విజయవంతంగా నిర్వహించిన చింతలపూడి డివిజన్ కార్యకర్తలను అభినందించడం జరిగింది.

కృష్ణా జిల్లా

## నూతన కమిటీ ఎన్నిక



యుటిఎఫ్ కృష్ణాజిల్లాశాఖ 45వ వార్షిక కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 17వ తేదీన కలిదిండిలో జరిగాయి. ఈ సమావేశాలలో నూతన యుటిఎఫ్ కృష్ణాజిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కృష్ణాజిల్లా అధ్యక్షునిగా, జె.లెనిన్‌బాబు, ప్రధానకార్యదర్శిగా ఎస్.పి.మనోహర్‌కుమార్‌లు ఎన్నికయినారు.

ఉదయం జాతీయపతాకావిష్కరణను యుటిఎఫ్ సీనియర్ నాయకులు ఎ.కటాచారి ఆవిష్కరించగా, ఎస్టిఎఫ్ఐ పతాకాన్ని శ్రీ ఎం.డేవిడ్‌రాజు, యుటిఎఫ్ పతాకాన్ని బి.జె.ప్రభాకర్‌రావులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు అధ్యక్షత వహించగా , జిల్లాకార్యదర్శి పి.వి.సాగర్‌బాబు ఆహ్వానంపలికారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుచూ విద్యారంగంలో జరుగుతున్న పరిణామాలను వివరించారు. ప్రభుత్వపాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలని కోరారు. పూర్వ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ నేటి విద్యారంగాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రభుత్వ విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులదేనని, అందుకు యుటిఎఫ్ పోరాట మార్గంలో అందరూ పాల్గొనాలని తెలియజేసారు.

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ మాట్లాడుతూ సంఘ నిర్మాణంగురించి కార్యకర్తల పనివిధానం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తూర్పుకృష్ణా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, రాష్ట్రకార్యదర్శి ఎ.కృష్ణసుందరరావు, డా॥ జి.సత్యనారాయణ రాజు పాల్గొని సందేశాలిచ్చారు. 1000 మందికి పైగా జిల్లావ్యాప్తంగా యుటిఎఫ్ మండల బాధ్యులు, ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు షేక్‌సాబ్జీ వ్యవహరించగా, ఎన్నికల పరిశీలకులుగా ఎ.కృష్ణసుందరరావులు వ్యవహరించారు.

**2019-2020 నూతన కమిటీలు**

**ఆఫీస్ బేరర్స్ :** గౌరవాధ్యక్షులు : డి.శ్రీనివాసరెడ్డి, అధ్యక్షులు: జె.లెనిన్‌బాబు సహాధ్యక్షులు: టి.సీతారామయ్య, సహాధ్యక్షురాలు : కె.భగీరథి, ప్రధానకార్యదర్శి : ఎస్.పి.మనోహర్‌కుమార్, కోశాధికారి: మరీదు వరప్రసాద్

**కార్యదర్శులు:** జి.శాంతకుమారి, ఎ.సుందరయ్య, బిజి గోపాలకృష్ణ, జె.రాంప్రసాద్, మచ్చా శ్రీనివాస్, పివి సాగర్‌బాబు, నీలం ప్రభాకర్, కెవెల్.శ్రీనాథ్, ఆర్.వెంకటేశ్వరరావు, పి.ప్రసాద రావు, పిఎస్ హరనాథరెడ్డి, డి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.గంగరాజు,షేక్ సైదా సాహెబ్, రాజా శ్రీధర్, బి.అనూరాధ, ఎన్.వెంకటేశ్వరరావు, కె.ఎ.విశ్వమోహన్

**ఆడిట్ కమిటీ:** కన్వీనర్‌గా పి.నాగేశ్వరరావు,సభ్యులు: పి.శీనయ్య, పి.శ్రీరామమూర్తి, పి.వీరకోటి, ఎంవిబేతాళరావు, ఎల్.నరేంద్ర, ఎం.శ్రీనివాసరావు, కె.శివన్నారాయణ, డి.సిహెచ్.రాజు.

**రాష్ట్రకౌన్సిల్ సభ్యులు:** పి.లీల , కెఎ ఉమామహేశ్వరరావు, జి.రమేష్, డి.అపర్ణ, బి.కనకారావు, షేక్ దస్తగిరి, ఎండి షౌకత్ హుస్సేన్, సి.హెచ్.వరలక్ష్మీ, కె.లక్ష్మీనారాయణ, ఎం.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు, కె.అరుణకుమారి

### గుంటూరు జిల్లా

## విజయవంతంగా కౌన్సిల్ సమావేశాలు

యుటియఫ్ గుంటూరు జిల్లా 45వ జిల్లా కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీలలో తెనాలిలో జరిగాయి. మొదటి రోజు ప్రతినిధుల సభ టిటిడి కళ్యాణ మండపంలో జరిగింది. తొలుత పతాకావిష్కరణలో భాగంగా జాతీయ పతాకాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.బాబురెడ్డి, యుటియఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు వై.యల్.నారాయణ ఆవిష్కరించారు. తదుపరి జరిగిన ప్రతినిధుల సభకు జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ అధ్యక్షత వహించారు. సభని ప్రారంభించిన బాబురెడ్డి మాట్లాడుతూ 45 సం॥ల యుటియఫ్ ఉద్యమంలో అనేక సమస్యలు పరిష్కరించామన్నారు. ఇంగ్లీషు మీడియంకు వ్యతిరేకంకాదని తెలుగు మీడియం రద్దు చేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామన్నారు.




ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమంలో తెనాలిది ముఖ్యమైన పాత్ర అన్నారు. 2018 డిఎస్‌సి నియామకాలను వెంటనే చేపట్టాలని కోరారు. అనంతరం కార్యదర్శి నివేదికను జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, ఆర్థిక నివేదికను కోశాధికారి జగదీష్‌కుమార్, ఆడిట్ నివేదికను జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనరు కళాధర్, ఐక్యఉపాధ్యాయ నివేదికను జిల్లా కార్యదర్శి రవిచంద్రశేఖర్, మున్సిపల్ నివేదికను కె.సాంబశివ రావు, ఎయిడెడ్ వేదికను పాల్‌రాజ్, మహిళా నివేదికను జిల్లా సహాధ్యక్షులు ఆదిలక్ష్మి ప్రవేశ పెట్టారు. అనంతరం చర్చలు జరిగాయి.

రెండవరోజు ఉపాధ్యాయులతో భారీ ర్యాలీ జరిగింది. అనంతరం జెఎంజె కళాశాలలో విద్యాసదస్సు జరిగింది. ఈ విద్యా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రొ॥ కె.నాగేశ్వర్ "విద్యారంగం–పరిణామాలపై మాట్లాడుతూ ఆంగ్లమాధ్యమము అవసరమే అయినప్పటికి తెలుగు మీడియం పూర్తిగా రద్దు చేయడం సరి కాదన్నారు. మాధ్యమాన్ని ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థులకు, తల్లి దండ్రులకు ఉండాలన్నారు. సరియైన వాతావరణం లేకుండా కేవలం ఆంగ్ల మాధ్యమం ద్వారానే ఆంగ్లం వస్తుందని భావించడం సరియైనది కాదన్నారు.

మాజీ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగానికి దిశానిర్దేశం చేసే విధంగా యుటియఫ్ పని చేయాలన్నారు.

వేమూరు శాసన సభ్యులు మేరుగ నాగార్జున మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికోసం ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వాల వైఖరి అర్థం చేసుకోకుండా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆందోళన చెందటం సరి కాదన్నారు. రాష్ట్ర కార్యదర్శి పద్మావతి మాట్లాడుతూ మహిళా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుకెళ్ళాలన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడుతూ యుటియఫ్ ఉద్యమంలో కలిసి పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యఉపాధ్యాయ సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్.మల్లేశ్వరరావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎన్.కుమార్‌రాజా, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవ కృష్ణ, జిల్లా కార్యదర్శులు గయాసుద్దౌలా, శాంతారావు, కేధార్‌నాధ్, కుసుమకుమారి, జిల్లా సహాధ్యక్షులు విజయసారధి, గౌరవాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, తెనాలి ప్రాంతీయ శాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. జిల్లా కౌన్సిల్ సమావేశాలను విజయవంతంగా నిర్వహించిన తెనాలి ప్రాంతీయ శాఖల కార్యకర్తల కు జిల్లాశాఖ అభినందించింది.

### ప్రకాశం జిల్లా

## విద్యా, వైజ్ఞానిక సెమినార్



2019 నవంబర్ 30, డిసెంబర్ 1వ తేదీలలో ప్రకాశం జిల్లా 45వ కౌన్సిల్ సమావేశాలు మరియు విద్యా, వైజ్ఞానిక సెమినార్ ఒంగోలు రంగాభవన్‌నందు ఉద్యమ స్ఫూర్తితో జరిగాయి. నవంబర్ 30న జాతీయ జెండాను డిఆర్ఆర్ఎం హైస్కూలు ప్రధానోపాధ్యాయులు, ఎస్‌టిఎఫ్ఐ జెండాను రాష్ట్ర కోశాధికారి కొమ్మోజు శ్రీనివాస రావు, యుటియఫ్ జెండాను జిల్లా అధ్యక్షులు ఎస్.రవి ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర యుటియఫ్ అధ్యక్షులు షేక్ సాబ్జీ హాజరైనారు.

ప్రారంభ సభకు ఒంగోలు డివిజన్ కార్యదర్శి చినస్వామి ఆహ్వానం పలుకగా ఎస్.రవి అధ్యక్షత వహించారు. ఉద్యమ నాయకులు దాచూరి రామిరెడ్డి గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి సభను ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ, రాష్ట్ర కోశాధికారి కె. శ్రీనివాసరావు హాజరైనారు. ఈ సభలో సీనియర్ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, నారాయణ, ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, రాష్ట్ర కార్యకార్యవర్గ సభ్యులు పి.రమణారెడ్డి, సహాధ్యక్షులు కేశవరాజు, రాజసులోచన, కోశాధికారి కె.లక్ష్మీనారాయణ మరియు జిల్లా కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ మాట్లాడుతూ జాతీయ మరియు రాష్ట్ర విద్యా విధానాలలో పెద్ద మార్పులు రాబోతున్నాయని, రోజు రోజుకూ విద్యా కార్పొరేటీకరణ పెరుగుతుందని, ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేయాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం ఉపాధ్యాయులకు అనేక రాయితీలు, సౌకర్యాలు సాధించి పెట్టిందని, బ్రతకలేని బడిపంతులు నేను బ్రతకగలిగి, బ్రతుకు నేర్పే ఉపాధ్యాయులుగా తీర్చి దిద్దిందని, వీటి సాధనలో యుటియఫ్ నాయకులు అనేక త్యాగాలు చేశారని, ఆ త్యాగాల ఫలితం మనం అనుభవిస్తున్నామని ఈ ఫలాలను నిలుపుకొని భవిష్యత్ తరాలకు అందించాలని, ఉద్యమాన్ని బలోపేతం చేయాలని అన్నారు. తరువాత నివేదికలను ప్రవేశపెట్టారు. కార్యదర్శి నివేదిక ఓ.వి.వీరారెడ్డి, ఆర్థిక నివేదిక కె.లక్ష్మీనారాయణ, కుటుంబ సంక్షేమ నివేదికలు కేశవ రాజు, ఎం.శ్రీనివాసరెడ్డిలు, పత్రిక నివేదిక కె.వెంకటేశ్వర్లు, మహిళా నివేదిక జి.ఉమామహేశ్వరి, ఆడిట్ నివేదిక ఎం.రాము, స్టడీ సర్కిల్ నివేదిక మరియు రామిరెడ్డి హెల్త్‌క్యాంప్ నివేదిక డి.వీరాంజనేయులు, ఎయిడెడ్ నివేదిక జి.సూరిబాబు, మున్సిపల్ నివేదిక కె.వి.ప్రసాద్ ప్రవేశపెట్టారు. అనంతరం యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్లు తీర్మానాలను ప్రవేశపెట్టారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి హాజరై ఉపాధ్యాయుల సమస్యలు మరియు ప్రభుత్వ విద్యా విధానాలలో జరిగే లోపాలను తెలియజేశారు. ఉపాధ్యాయులందరూ చైతన్యవంతులై యుటియఫ్ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు. తరువాత మండల చర్చలు ప్రారంభించారు. రెండవరోజు మిగిలిన చర్చలు పూర్తిచేసి నివేదికలను ఆమోదించారు.

సాయంత్రం విద్యావైజ్ఞానిక సెమినార్ ప్రారంభమయ్యింది. ఈ సెమినార్‌కు వక్తలుగా ప్రొ॥ కె.నాగేశ్వర్ ప్రముఖ రాజకీయ విశ్లేషకులు మరియు కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్. లక్ష్మణరావు హాజరైనారు. నాగేశ్వర్ "భారత ఆర్థికరంగం-సవాళ్ళు" అనే అంశంపై ఉపన్యసించారు. భారత దేశం 2008 ఆర్థిక మాధ్యంను తట్టుకొని నిలబడటానికి కారణం పబ్లిక్ సెక్టార్ బలంగా ఉన్నందువల్లేనని, ప్రస్తుత ఆర్థిక మాధ్యం దేశ పునాదులను వణికిస్తుందని తెలియజేశారు.

ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ "ఆంధ్రప్రదేశ్ విద్యారంగం-పరిణామాలు" అనే అంశంపై ఉపన్యసించారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగం వ్యాపారీకరించబడిందని, ఈ విషయంలో దేశంలోనే ముందున్నదని తెలియజేశారు. అంతేకాక ఆంధ్రప్రదేశ్‌లో ప్రాథమిక విద్యలో రెండు మీడియంలు కొనసాగాలని, ప్రభుత్వ విద్యా విధానాన్ని బలోపేతం చేయాలని ఉద్యమంలో యుటియఫ్ కార్యకర్తలు ముందు వరుసలో ఉండాలని కోరారు. ఈ సెమినార్‌కు డి.వీరాంజనేయులు అధ్యక్షత వహించారు.

సెమినార్ అనంతరం జిల్లా ఎన్నికలు జరిగాయి. ఎన్నికల అధికారిగా రాష్ట్ర మహిళా కార్యదర్శి బి.శ్రీదేవి, పరిశీలకులుగా కె. శ్రీనివాసరావు మరియు ఎం.వెంకటేశ్వరరెడ్డిలు వ్యవహరించి ఎన్నికలు నిర్వహించారు. జిల్లా గౌరవాధ్యక్షులు డి.వీరాంజనేయులు, అధ్యక్షులు ఎస్.రవి, సహాధ్యక్షులు జె.కేశవరావు, రాజసులోచన, ప్రధానకార్యదర్శి ఓ.వి.వీరారెడ్డి, కోశాధికారి కె.లక్ష్మీనారాయణలను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కౌన్సిల్ ఉపాధ్యాయులకు ఉద్యమస్ఫూర్తిని నింపింది.

**నెల్లూరు జిల్లా**

## ఐకమత్యమే యుటియఫ్ బలం




కొత్త విద్యా ముసాయిదాతో దేశంలో విదేశీ ప్రైవేట్ విధానం అమల్లోకి వస్తుందని మాజీ ఎమ్మెల్సీ ఎం.వి.ఎస్.శర్మ పేర్కొన్నారు. పట్టణంలోని కె.ఎం.ఆర్. కన్వెన్షన్ హాల్లో నవంబర్ 24న యుటియఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యపై రాష్ట్రాలకు హక్కు లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందన్నారు. కొత్త విద్యా విధానం అమల్లోకి వస్తే ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. తెలుగు భాషలోనే బోధన జరగాలన్నారు. సంఘాలను ముక్కలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఐకమత్యంతో పాలకుల మెడలు వంచాలన్నారు.

ఎమ్మెల్సీ వై.శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ విద్యకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుంటున్నాయన్నారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యం ఇస్తుం దన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను బలోపేతం చేసేందుకు నడుం బిగించాలన్నారు. యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయుల పురవీధుల్లో ప్రదర్శన చేశారు. తరువాత

సమావేశ భవనం ఎదుట జాతీయ, యుటియఫ్ పతాకాలు ఆవిష్క రించారు. కళాకారులు గీతాలు ఆలపించారు.

జిల్లా అధ్యక్షులు మస్తానయ్య సభకు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి నవకోటేశ్వరరావు, రాష్ట్ర సహాధ్యక్షులు బి.శ్రీదేవి, జెవివి జిల్లా అధ్యక్షులు పెంచలయ్య, యుటియఫ్ జిల్లా సహాధ్యక్షులు విజయకుమారి, జిల్లా గౌరవాధ్యక్షులు రాజశేఖర్, కోశాధికారి జి.వి.శేషులు, జిల్లా కార్యదర్శులు కె.శేఖర్, ఎం.రామ్మూర్తి, నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సాయిమోహన్‌రెడ్డి, సుబ్బారావు, రమేష్, శ్రీనివాసులు, ప్రభుదాస్, కె.వి.కె.రాజు, సంఘం నాయకులు చిరంజీవి, శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**చిత్తూరు జిల్లా**

## సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలి



ప్రభుత్వ ఉపాధ్యాయులకు శాపంగా మారిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఏపి యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తిలోని మహేష్ కల్యాణ్ సదన్‌లో నవంబర్ 24, 25 తేదీలలో జరిగిన యుటియఫ్ జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేయాలన్నారు. విద్యాశాఖలో ఖాళీగా వున్న ఉపాధ్యాయ స్థానాలను వెంటనే భర్తీ చేయాలని, ఖాళీల భర్తీ ప్రక్రియ పూర్తయ్యేలోగా అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని కోరారు.

ఎమ్మెల్సీ యండపల్లి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు, ఆంగ్ల మాధ్యమాలు సమాంతరంగా ఉండా లన్నారు. మాతృభాష సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు దూరం చేయడం భావితరాలకు మంచిది కాదన్నారు. అలాగే ఇంటర్మీడియేట్ ను పాఠశాల విద్యలో విలీనం చేయాలన్నారు.

యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ 'అమ్మఒడి' పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు. 'నాడు–నేడు' కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో నిర్వహిం చాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, యుటియఫ్ రాష్ట్ర నాయకులు గుణశేఖర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కె.ముత్యాలరెడ్డి, ప్రధానకార్యదర్శి జి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :**

యుటియఫ్ జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, ప్రధానకార్యదర్శి జి.వి.రమణ ఎన్నికయ్యారు. గౌరవాధ్యక్షుడిగా రవిప్రకాష్, సహాధ్యక్షు లుగా నిర్మల, సూర్యప్రకాష్, కోశాధికారి రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శులుగా రామచంద్రయ్య, మునిరత్నం, ప్రకాష్, సుధాకర్, మధు, సుధాకర్‌రెడ్డి, శేఖర్, మధుసూదన్, బివి రమణ, జగన్మోహన్ రెడ్డి, శేఖర్, దామోదరం, శివారెడ్డి, అక్రం, రవికుమార్, శ్రీదేవీ, హేమలత ఎన్నియ్యారు. రాష్ట్ర కౌన్సిలర్లుగా కె.ముత్యాలరెడ్డి, జివి రమణ, ఎస్ఎస్ నాయుడు, పద్మజ, సోమశేఖర్, సదాశివ, శ్రీని వాసులు, రఘుపతి, జ్ఞాన ప్రసూనాంబ, భాస్కర్, ప్రసాద్, మణి గండన్, సభ్యులు గురునాథం, నాగరాజు, కృష్ణమూర్తి, చెంగల్రాయలు, శాంబిరెడ్డి, లోకనాథం, రెడ్డెప్ప, చంద్రారెడ్డి, కామాక్షయ్య, మహిళా కమిటీ కన్వీనర్‌గా రహేనా, సిపిఎస్ కమిటీ కన్వీనర్ ఎస్‌పి బాషా ఎన్నికయ్యారు.

**కడప జిల్లా**

## రెండు మాధ్యమాలు కొనసాగించాలి

జిల్లా కౌన్సిల్ సమావేశాలు యుటియఫ్ జిల్లా నూతన కార్యాల యంలో డిసెంబర్ 1న ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.యస్.యస్. ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టడం వెనుక దుర్మార్గమైన కుట్ర దాగివుందని, బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఏ మాధ్యమం లో చదువుకోవాలో ఎంచుకునే హక్కు లేకుండా చేయడం దారుణ మని అన్నారు.

రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్.జాబీర్, జిల్లా సహాధ్యక్షులు హరిప్రసాద్, ఆర్థిక కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, మహేష్‌బాబు, శ్రీనివాసులు, రామాంజ నేయులు, మురళి, దావుద్దీన్, చెంగల్‌రాజు, రాష్ట్ర కౌన్సిలర్లు నాగేశ్వర గౌడ్, విజయ్‌కుమార్, గంగన్న, ఆడిట్ కమిటీ కన్వీనర్ సి.వి.రమణ వివిధ మండలాల నాయకులు హాజరయ్యారు.

**నూతన కమిటీ :**

గౌరవాధ్యక్షులు యస్.ఓబుల్‌రెడ్డి, అధ్యక్షులు బి.హరిప్రసాద్, సహాధ్యక్షులు డి.కృష్ణారెడ్డి, డి.రూతుఆరోగ్యమేరి, ప్రధానకార్యదర్శి యస్.జాబీర్, కోశాధికారి వై.మస్తానయ్య, జిల్లా కార్యదర్శులు యన్. నాగర్జునరెడ్డి, డి.రవీంద్రుడు, వై.రవికుమార్, జి.శ్రీనివాసులు, కె. చెన్నయ్య, శశిధర్‌కుమార్, పి.మహేష్‌బాబు, యస్.రామాంజనేయు లు, అశోక్‌కుమార్, చెరుకూరి శ్రీనివాసులు, పి.వెంకటసుబ్బయ్య, భాగ్యవతి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యస్.జాబీర్, బి.హరిప్రసాద్, మాదన విజయకుమార్, డి.చెంగల్‌రాజు, డి.రూతుఆరోగ్యమేరి.

ఆడిట్ కమిటీ : కన్వీనర్ సి.వి.రమణ, సభ్యులు యస్.జిలాన్, బి.గోపాల్‌నాయక్, గంగన్న, ఎ.శ్రీనివాసులు, యస్.సుబ్బరాజు యాదవ్, తిరుపాల్‌రెడ్డి.

## కర్నూలు జిల్లా

### ఆంగ్లంతో సమానంగా మాతృభాషను అమలు చేయాలి




రాష్ట్ర ప్రభుత్వం ఆంగ్ల మాధ్యమంతో సమానంగా మాతృభాషను అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పేర్కొన్నారు. యుటియఫ్ కర్నూలు జిల్లా కౌన్సిల్ సమావేశం నవంబర్ 10న నంద్యాలలోని రామకృష్ణా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జిల్లా కార్యదర్శులు జాకీర్‌హుస్సేన్, ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. స్థానిక పురపాలక కార్యాలయం నుంచి ఆడిటోరియం వరకు ఉపాధ్యాయులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై స్పందించారు. కానీ ఆచరణకు నోచుకోవడం లేదన్నారు. ప్రతిగ్రామంలో మైదానంతో పాటు మెరుగైన వసతులతో ఒక పాఠశాలను ఏర్పాటుచేసి ఉపాధ్యాయులను కొరతలేకుండా భర్తీ చేసి ఆంగ్ల, తెలుగు మాధ్యమాలను అమలు చేయాలని గతంలో మంత్రులను కోరినట్లు తెలిపారు. విద్యార్థులకు ఇష్టమైన మాధ్యమాన్ని తీసుకునే అవకాశం కల్పించాలన్నారు.

"అమ్మఒడి" పథకాన్ని ప్రభుత్వ పాఠశాలలోనే అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో కూడా అమలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. సిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని అధికారం చేపట్టిన జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి 6 నెలలు గడిచిన రద్దు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శులు కె.సురేష్ కుమార్, బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్షుడు జె.యల్లప్ప, ప్రధాన కార్యదర్శి యం.సుధాకర్, జిల్లా నాయకులు శాంతిప్రియ, తిమ్మన్న, హనుమంతు, వెంకటేశ్వర్లు, ముర్తుజావలీ పాల్గొన్నారు. అనంతరం నివేదికలు ప్రవేశపెట్టి, చర్చించారు. తదనంతరం నూతన కమిటీ ఎన్నికలు జరిగాయి.

## అనంతపురం జిల్లా

### విజయవంతమైన జిల్లా కౌన్సిల్ సమావేశాలు




అనంతపురం జిల్లా కౌన్సిల్ సమావేశం ఎన్‌జిఓ హోమ్ ధర్మవరం నందు డిసెంబర్ 1న జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి, ప్రముఖ కవి సింగమనేని నారాయణ, లెక్చరర్ ప్రగతి, యుటియఫ్ పూర్వ అధ్యక్షులు ఇ.మాంసాహెబ్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్ గౌరవ అతిథిగా హాజరైనారు.

సమావేశానికి ముందు జాతీయ జెండాను బాబురెడ్డి, యుటియఫ్ పతాకాన్ని ఇమాంసాహెబ్, ఎస్‌టిఎఫ్ఐ పతాకాన్ని సిహెచ్.నాగేంద్ర బాబు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. బాబురెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'నాడు–నేడు' కార్యక్రమంలో భాగంగా మండలాల్లో ఒకటి, రెండు పాఠశాలలనే ఎంపిక చేసిందని, మున్సిపాలిటీలలో వార్డుకు ఒక పాఠశాలను ఎంపిక చేయాలని కోరారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన మేరకు సిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్సీ డా॥ యం.గేయానంద్, ప్రముఖ కవి సింగమనేని నారాయణలు మాట్లాడుతూ ఆంగ్లేయులు పరిపాలించిన వలస దేశాల వాళ్ల పాలనా సౌకర్యం కోసం ఏర్పాటు చేసుకొన్న భాషను ప్రభుత్వాలు మన నెత్తిన పెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా కార్పొరేట్ శక్తులు తమ మార్కెట్‌కోసం మాతృభాషలను నాశనం చేస్తున్నాయి. అలాగే నిన్ను మార్కెట్ మనిషిగా మార్చాలంటే మన సంస్కృతి నాశనం కావాలి. అందుకే ఈ ఇంగ్లీషు మీడియం ప్రయత్నాలు దీన్ని ప్రజలు, తల్లిదండ్రులు తెలుసుకొని తెలుగు మీడియంను సమాంతర మీడియంగా కొనసాగించాలని పోరాటం చేయాలన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, లెక్చరర్ ప్రగతిలు మాట్లాడుతూ మానవ సంబంధాలు ఇంగ్లీషు మీడియం వల్ల దెబ్బ తింటాయన్నారు. మాతృభాషలోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని, ప్రభుత్వం ఆంగ్లమాధ్యమంలో పాటు మాతృభాష మాధ్యమాన్ని కొనసాగించాలన్నారు.

ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు జయంద్రారెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య, సహాధ్యక్షులు గోవిందరాజులు, సరళ, కోశాధికారి సాయినాథ్‌బాబు, కార్యదర్శులు నాగేంద్ర, రామప్పచౌదరి, వెంకట్రామిరెడ్డి, రఘురామయ్య, శ్రీనివాసులు, మాలింగప్ప, ప్రమీళ, నరసింహప్ప, అశ్వతప్ప, మోహన్ బాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్స్ దేవేంద్రమ్మ, ఈశ్వరయ్య, కోటేశ్వరప్ప, ఓబులేసు, అర్జున్‌ల ఆధ్వర్యంలో కార్యకర్తలు హాజరైనారు. దాదాపుగా 400మంది పాల్గొన్నారు.

# మండల కౌన్సిల్ సమావేశాలు

శ్రీకాకుళం జిల్లా

### 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ప్రకటించాలి

**లావేరు :** యుటియఫ్ లావేరు మండల కౌన్సిల్ సమావేశం మండల శాఖ అధ్యక్షులు పి.శ్యామలరావు అధ్యక్షతన బుడుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది.

సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్, జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం 55% ఫిట్ మెంట్‌తో పిఆర్‌సిని వెంటనే ప్రకటించాలని, బకాయిపడిన మూడు డిఏలను చెల్లించాలని, ప్రాథమిక విద్యలో తెలుగు మీడియం కొనసాగించాలని, ఇంగ్లీషు మీడియంను సమాంతరంగా నిర్వహిం చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని ప్రైవేటీకరించే నూతన విద్యా విధానాన్ని యుటియఫ్ వ్యతిరేకిస్తున్నదని తెలిపారు.

జిల్లా కార్యదర్శి యండ ఉమాశంకర్ ఎన్నికల అధికారిగా వ్యవహరించగాయుటియఫ్ మండల శాఖ నూతన కమిటీకి ఎన్నికలు జరిగాయి.

తూర్పుగోదావరి జిల్లా

### ఎన్ఇపి-2019లో మార్పులు అవసరం

**కాజులూరు :** తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండల యుటియఫ్ నూతన కౌన్సిల్ సమావేశం నవంబర్ 4న కాకినాడ యుటియఫ్ హోమ్‌నందు అధ్యక్షులు సత్తిబాబు అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు "నూతన విద్యా విధానం-2019" నివేదిపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ కార్యదర్శి చలపతి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎం.వి.రమణ, సుభాకర్‌కుమార్, జిల్లా కార్యదర్శి నగేష్, అసోసియేట్ అధ్యక్షులు చక్రవర్తి సుమారు 100మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ విద్య అందరికి అందుబాటులో ఉండాలి

**తాళ్ళరేవు:** తూర్పుగోదావరి జిల్లా తాళ్ళరేవు మండల నూతన కౌన్సిల్ సమావేశం నవంబర్ 3న జెడ్‌పి హైస్కూల్, తాళ్ళరేవు యుటియఫ్ మండల అధ్యక్షులు వీర్రాజు అధ్యక్షతన జరిగింది.

ఈ సభలో "విద్యారంగం-సవాళ్ళు" అనే అంశంపై జిల్లా ఐక్య ఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి త్రిమూర్తులు, పి. శ్రీనివాసరావు, ఎస్.వి.రమణకుమార్, శ్రీమతి వేణు, గోవింద రాజులు సుమారు 80 మంది మండల కౌన్సిలర్స్ పాల్గొన్నారు.

**రాజోలు :** యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండల శాఖ నూతన కార్యవర్గం నవంబర్ 4న ఎన్నిక కాబడింది. గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దొంగ సత్యనారాయణ ఎన్నియ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కె.రాజబాబు, ఎన్‌సిహెచ్ జ్యోతి, కోశాధికారి కె.వి.ఎస్.ఎన్.బాబు, కార్యవర్గ సభ్యులు ఎ.సత్తిరాజు, కె.రామదుర్గారావు, ఆర్.శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిలర్స్ అడబాల కాశీ, రేకపల్లి నాగేశ్వరరావు, జి.వి.ఎస్.ఎన్.మూర్తి, బి.రాచయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా

### ఇంగ్లీష్ మీడియంతో పాటు తెలుగు మీడియంను కొనసాగించాలి

**మాచర్ల :** మాచర్ల జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నవంబర్ 18న యుటియఫ్ మాచర్ల, వెల్దుర్తి మండలాల నూతన కౌన్సిల్ ఎన్నికలకు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో ఒక యూనివర్శిటీని ఏర్పాటు చేయుట కోసం తాను, స్థానిక ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి, నర్సారావుపేట ఎం.పి.శ్రీకృష్ణ దేవరాయలు కలిసి కృషి చేస్తున్నామని, పాలిటెక్నిక్ కళాశాలకు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమానికి స్థానిక అధ్యక్షుడు పి.రామారావు అధ్యక్షత వహించగా గుంటూరు జిల్లా అధ్యక్షులు మహమ్మద్ గౌస్, జిల్లా కార్యదర్శి ఎస్.వి.ఎస్.నాగరాజు మాట్లాడుతూ యుటియఫ్ సంఘ అభివృద్ధికి నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిలర్స్ గాలిబ్, ఫ్రాంక్లిన్, నాసర్‌రెడ్డి, కె.కోటేశ్వరరావు, పి. రామకృష్ణ, గోవిందరెడ్డి, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జె.వి.కె.ఎస్.ప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లా

**ఒంగోలు నగరశాఖ :**

యుటియఫ్ ఒంగోలు నగరశాఖ కౌన్సిల్ సమావేశాలు నవంబర్ 9న జిల్లా యుటియఫ్ కార్యాలయం, ఒంగోలునందు జరిగింది. ఒంగోలు నగరశాఖ నూతన కౌన్సిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడ మైనది. నూతన కౌన్సిల్‌నందు గౌరవాధ్యక్షు లు సిహెచ్.వెంకట రమణయ్య, అధ్యక్షులు ఎం.బాలరాజు, సహాధ్యక్షు లు ఎస్.భాస్కర్, బి.గీత, ప్రధానకార్యదర్శి సిహెచ్.లక్ష్మీ నారాయణ, కోశాధికారి ఎన్.ఏడుకొండలు మరియు నగరశాఖ కార్యదర్శులు మరియు జిల్లా కౌన్సిలర్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది.

నెల్లూరు జిల్లా

**ఇందుకూరు పేట :** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట(మం) మండల శాఖ కౌన్సిల్ సమావేశం నవంబర్ 21న జరిగింది. మండల కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా యుటియఫ్ అధ్యక్షులు ఎం. మస్తానయ్య, ఎన్నికల పరిశీలకులుగా ఎన్.మధుసూదనరావు హాజరైనారు.

అనంతపురం జిల్లా

**విడపనకల్లు :**

విడపనకల్లు(మం) యుటియఫ్ మండల కౌన్సిల్ సమావేశం మండల అధ్యక్షులు శ్రీధర్ అధ్యక్షతన యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయం ఉరవకొండనందు జరిగింది. ఈ కౌన్సిల్ సమావేశానికి ఎన్నికల అధికారిగా జిల్లా కార్యదర్శి రామప్పచౌదరి పరిశీలకులుగా, జిల్లా అధ్యక్షులు యం.సుధాకర్, జిల్లా ఆడిట్ అధికారి సలావుద్దీన్ హాజరయ్యారు. మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# RMSA టీచర్ల జీతాలకై నిరాహారదీక్షలు

విజయనగరం జిల్లా

### ఆర్‌ఎంఎస్ఏ టీచర్ల జీతాలు తక్షణమే చెల్లించాలి



ఆర్ఎంఎస్ఏ పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల జీతాలు వెంటనే విడుదల చేయాలని యుటియఫ్ విజయనగరం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నవంబర్ 28న "నిరాహారదీక్ష" చేయడం జరిగింది. ఈ దీక్షా శిబిరాన్ని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌పట్నాయక్ ప్రారంభించి అధ్యక్షత వహించారు.

జిల్లా ప్రధానకార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ ఈ సమస్య వచ్చిన వెంటనే యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ వారు అనేక సార్లు ప్రాతినిధ్యం చేసారని, అదే విధంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కూడా ప్రాతినిధ్యం చేశారని, అయినా ప్రభుత్వం స్పందించక పోవడంతో ఈ నిరాహారదీక్ష చేస్తున్నామని తెలియజేశారు.

ఈ సందర్భంగా యుటియఫ్ గౌరవాధ్యక్షులు ఎ.సత్యశ్రీనివాస్, సహాధ్యక్షులు విజయకుమార్, కోశాధికారి అరిక భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు సూర్యారావు, ఎన్.శ్రీనివాసరావు, రాష్ట్ర కౌన్సిలర్ నిర్మల, పూర్వ సహాధ్యక్షులు మధుసూధనరావు పాల్గొన్నారు. అనంతరం డిఆర్ఓకి వినతి పత్రాన్ని ఇచ్చారు.

**విశాఖపట్నం జిల్లా**

కేంద్ర ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ గ్రాంటు విడుదల చేయలేదనే పేరుతో ఆర్ఎంఎస్ఏ పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా జీతాలు నిలుపుదల చేయడాన్ని నిరసిస్తూ నవంబర్ 28న జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వరంలో ఉపాధ్యాయులు నిరహారదీక్షలు చేయడం జరిగింది.

జిల్లా అధ్యక్షులు టి.అప్పారావు అధ్యక్షత వహించిన ఈ నిరాహార దీక్ష శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి డి.రాము ప్రారంభింస్తూ ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ, ఐఇడి టీచర్లు పనిచేసిన కాలానికి జీతాలు నెలలు తరబడి ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి జి.చిన్నబ్బాయి, జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్.నాగరాజు, జిల్లా నాయకులు టి.ఆర్. అంబేద్కర్, ఎస్.కె.స్వామి, ఎస్.నూకరాజు, రవి, ఎర్రినాయుడు, వి.ఎస్.ప్రకాష్ మరియు ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులు వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా

### ఆర్‌ఎంఎస్ఏ టీచర్లకు జీతాలు వెంటనే చెల్లించాలి




**కాకినాడ :** గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్ఎంఎస్ఏ టీచర్ల జీతాలను, గత నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఐఇడిఎస్ఎస్ టీచర్ల జీతాలను తక్షణమే చెల్లించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.ప్రభాకరవర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నవంబర్ 28న యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరాహారదీక్ష ముగింపులో వర్మ మాట్లాడారు. నిరాహారదీక్ష శిబిరానికి అధ్యక్షత వహించిన యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ అధ్యక్షులు యస్.జ్యోతిబసు మాట్లాడుతూ జీతాలు లేకపోవుట వలన ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి టి.కామేశ్వరరావు మాట్లాడారు.

నిరాహారదీక్షా శిబిరాన్ని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు సిహెచ్.సత్యనారాయణరాజు ప్రారంభించారు. యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా గౌరవాధ్యక్షులు టిజి వాషింగ్టన్ సహాధ్యక్షురాలు ఎం.విజయగౌరి, జిల్లా కార్యదర్శులు జె.రూపస్‌రావు, బి.ధర్మరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బేతినీడి శ్రీనివాసరావు, వి.వి. నరసారెడ్డి, జోగా అప్పారావు, రాష్ట్ర కౌన్సిలర్ యస్.శ్రీరాములు తదితరులు మాట్లాడారు. అనంతరం వినతిపత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ వారికి సమర్పించారు. జెఎసి తూర్పుగోదావరి చైర్మన్ బూరిగ ఆశీర్వాదం, ఏపిఎన్‌జిఓ రాష్ట్ర ఉపాధ్యక్షులు పసుపులేటి శ్రీనివాస్ నిరాహార దీక్ష శిబిరానికి విచ్చేసి మద్ధతును, సంఘీభావాన్ని తెలియజేశారు.

గుంటూరు జిల్లా

### ఆర్‌ఎంఎస్ఏ టీచర్లకు జీతాలు విడుదల చేయాలి

ఆర్ఎంఎస్ఏ పథకంలో ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్‌లకు జీతాలు చెల్లించాలని కోరుతూ యుటియఫ్ ఆధ్వర్యం

లో నవంబర్ 28న కలెక్టరేట్ ఎదుట నిరాహారదీక్ష నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.గౌస్ ప్రారంభించారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ కేంద్రం గ్రాంట్లు విడుదల చేయలేదనే నెపంతో ఆయా స్కూల్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుండి వేతనాలు చెల్లించట్లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, లేదంటే భవిష్యత్‌లో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

ఈ దీక్షలో యుటియఫ్ జిల్లా కోశాధికారి ఎన్.వి.జగదీష్ కుమార్, జిల్లా నాయకులు కె.రవిచంద్రశేఖర్, వై. శ్రీనివాసరావు, పి.ఐ. పాల్ రాజ్, వై.శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

### నెల్లూరు జిల్లా

## ఆర్ఎంఎస్ఏ టీచర్ల జీతాలకై నిరాహారదీక్షలు



కేంద్ర ప్రభుత్వం ఆర్ఎంఎస్ఏ గ్రాంట్ విడుదల చేయలేదనే పేరుతో, ఆ పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, గత 4 నెలల నుండి రాష్ట్రం మొత్తం మీద జీతాలు నిలుపుదల చేయడం జరిగిందని, ఈ సమస్యపై యుటియఫ్ రాష్ట్ర సంఘం అనేక పర్యాయాలు ప్రాతినిధ్యం చేసినప్పటికీ, ప్రభుత్వం స్పందించక పోవడంతో, రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు, జిల్లా కలెక్టరేట్ల ఎదుట నవంబర్ 28న నిరాహారదీక్షలు చేస్తున్నామని జిల్లా గౌరవాధ్యక్షులు యం.మస్తానయ్య జిల్లా ప్రధానకార్యదర్శి కె.తులసీరామ్ బాబు, సహాధ్యక్షులు ఎం. అచ్చయ్యలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు కె. పరంధామయ్య, డి.గోపాల్, కె.నాగిరెడ్డి, ఎన్.మధుసూదన్ రావు, మండల నాయకులు, నరసింహులు, రవికాంత్, రియాజ్, విజయ్, సురేంద్రబాబు, భాస్కర్‌రెడ్డి, ఇంకా అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

### కర్నూలు జిల్లా

## ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయుల జీతాలు చెల్లించాలి

గత మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయుల జీతాలను వెంటనే చెల్లించాలని, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.సురేష్‌కుమార్ డిమాండ్ చేశారు. నవంబర్ 28న కర్నూలులోని శ్రీకృష్ణ దేవరాయ సర్కిల్‌లో యుటియఫ్ ఆధ్వర్యంలో నిరాహారదీక్ష చేపట్టారు. జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప అధ్యక్షత వహించారు. సురేష్‌కుమార్ దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్లనే ఉపాధ్యాయులకు ఈ గతి పట్టిందని తెలిపారు. ఎన్నిసార్లు నిరసనలు చేపట్టినా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతో సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని చెప్పారు. దీక్షల్లో నరసింహ, తాజుద్దీన్, మద్దిలేటి, మురహరి, రాముడు, చంద్రమోహన్, హనుమంతు, నాగమునీంద్ర, విజయ, లలిత, రాధ కూర్చున్నారు.



యుటియఫ్ నాయకులు రఫిక్, శాంతి ప్రియ, జయరాజు, హేమంత్, అబ్దుల్ లతీఫ్, యెహోషువా, వీరా రెడ్డి, నవీన్ పాటి, అమీర్, నారాయణస్వామి, నరసింహారెడ్డి, రాజా రెడ్డి, వెంకటేశ్వర్లు, జ్ఞానప్రకాష్ పాల్గొన్నారు.

### అనంతపురం జిల్లా

## ఆర్ఎంఎస్ఏ మరియు స్పెషల్ విద్యా సహాయకుల జీతాల కొరకు కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరాహారదీక్ష



యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆర్ఎంఎస్ఏ జీతాలు మరియు పాఠశాల సహాయకులు (స్పెషల్ విద్య) జీతాల కొరకు అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నవంబర్ 28న నిరాహారదీక్షలు చేపట్టడమైనది. జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్య మాట్లాడుతూ గత 4 నెలలుగా ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులకు జీతాల చెల్లింపులు నిలిచిపోయాయని దీంతో ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వము జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

గౌరవాధ్యక్షులు జయంద్రారెడ్డి మరియు కోశాధికారి సాయినాథ్ బాబు, ఆడిట్ కన్వీనర్ అనిల్‌కుమార్‌లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దేవేంద్రమ్మ, శ్రీనివాసులు, కాటమయ్య, దివ్యలక్ష్మి, యెహజాబి, రంగస్వామి, ఈశ్వరోజిరావు, రాంప్రసాద్, మల్లికార్జున, రమేష్ రెడ్డి, నాగరాజు, తిరుపాల్ నాయక్ తదితరులు నిరాహార దీక్షకు కూర్చున్నారు. అనంతరం డిఆర్ఓ సుబ్బారెడ్డికి వినతిపత్రం ఇవ్వడమైనది.

# నిరసనలు - ధర్నాలు

శ్రీకాకుళం జిల్లా

## పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



ప్రభుత్వ పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా విద్యాశాఖాధికారి (డిఇఓ) కార్యాలయం వద్ద డిసెంబర్ 5న ధర్నా జరిగింది.

ధర్నా కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పాఠశాలల, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జులై 2018 నుండి అమలు జరపాల్సిన 11వ పిఆర్‌సిని 55% ఫిట్‌మెంట్‌తో వెంటనే అమలు జరపాలని, బకాయి పడిన 3 డిఏలను చెల్లించాలని, తన ప్రభుత్వం వచ్చిన వారంరోజుల్లో సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానన్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ తీసుకున్న అసంబద్ధ నిర్ణయం కారణంగా రాష్ట్ర విద్యారంగం తీవ్రంగా నష్టపోతుందని, కావున వెంటనే తెలుగు మాధ్యమాన్ని కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.


యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పొందూరు అప్పారావు, రెడ్డిమోహనరావు ప్రసంగిస్తూ ఆర్ఎంఎస్ఏ టీచర్ల జీతాలను వెంటనే చెల్లించాలని, ప్రతీ ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలని, ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టును కేటాయించాలని, యుపి పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ పోస్టులను అప్‌గ్రేడ్‌చేసి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ సభ్యులు ఎస్.కిశోర్ కుమార్, జిల్లా సహాధ్యక్షులు లండబాబూరావు, జిల్లా కోశాధికారి బమ్మిడి, సిహెచ్.రవీంద్ర, శ్రీరామమూర్తి, జిల్లా కార్యదర్శులు కె.వి.శ్రీరామ మూర్తి, యండ ఉమాశంకర్, కోరాడ, వైకుంఠరావు, జి.శ్రీరంగ నాయకులు, బి.రవికుమార్, ఎం.పైడిరాజు, జి.శారద, ఆర్.దమ యంతి, కె.కామేశ్వరరావు, బి.గౌరీశ్వరరావు, బి.శ్రీను, జి.ఓంకార్, సి.బాబూరావు, బి.సురేష్, టి.వి.టి.భాస్కర్, ఎస్.చంద్రశేఖర్, ఎం.వి. రమణ, బళ్ళ చిట్టిబాబు, టి.వైకుంఠరావు ధర్నాను ఉద్దేశించి ప్రసంగించారు.

ధర్నా కార్యక్రమంలో అన్ని మండలాల నుండి 400మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శ్రీకాకుళం డిఇఓ చంద్రకళకి విజ్ఞాపన పత్రాన్ని యుటియఫ్ ప్రతినిధి వర్గం అందజేసింది.

విజయనగరం జిల్లా

## పాఠశాలల, ఉపాధ్యాయులు పరిష్కరించాలి



యుటియఫ్ విజయనగరం జిల్లాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిసెంబర్ 4న జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట 400మంది ఉపాధ్యాయులతో ధర్నా నిర్వహించి జిల్లా విద్యాశాఖాధికారికి మెమో రాండం సమర్పించాము. జిల్లా అధ్యక్షులు జె.రమేష్‌పట్నాయక్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నా శిబిరాన్ని రాష్ట్ర మహిళా కమిటీ కన్వీనర్ కె.విజయగౌరి ప్రారంభించగా జిల్లా గౌరవాధ్యక్షులు ఎ. సత్యశ్రీనివాసు, జిల్లా ప్రధానకార్యదర్శి జెఎవిఆర్‌కె ఈశ్వరరావు, మాజీ ప్రధానకార్యదర్శి ఎస్.మురళీమోహన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.శేషగిరి, ఐ.రాజమణి, జిల్లా కోశాధికారి సిహెచ్.భాస్కరరావు, జిల్లా కార్యదర్శులు సిహెచ్.కృష్ణంనాయుడు, పి.త్రానాథ్, ఎ.కుసు మన్న, ఆర్‌కెఎవిఎస్ ఉమామహేశ్వరరావు, ఎన్.గీత, కె.ప్రసాద రావు, సూర్యారావు, శంకర్రావు, కేశవ, ఎన్.మురళి, ఉపాధ్యక్షులు విజయ్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు రాజారావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం జిల్లా

## డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా

యుటియఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా విద్యాశాఖ కార్యాలయం, విశాఖపట్నం ఎదుట డిసెంబర్ 5న ఏర్పాటు చేసిన ధర్నా కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డి.రాము ప్రసంగిస్తూ అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విద్యాశాఖను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్. నాగరాజు అధ్యక్షులు టి.అప్పారావు, జిల్లా కార్యదర్శి ఎస్.రాజులు, ప్రధాకార్యదర్శి జి.చిన్నబ్బాయి, ఉపాధ్యక్షులు ఎస్.రాంబాబు, వి. శ్రీలక్ష్మి, మహిళా కమిటీ కమిటీ కన్వీనర్, సుభాషిణిదేవి, ఆడిట్ కమిటీ కన్వీనర్ జె.ఆర్.అంబేద్కర్, కోశాధికారి స్వామి తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి జిల్లా

## పాఠశాల, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి యుటిఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా



యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు యుటిఎఫ్ పశ్చిమ గోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 5న యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు పి జయకర్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో జిల్లావ్యాప్తంగా దాదాపుగా వెయ్యి మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ ధర్నా శిబిరానికి ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రాము సూర్యారావు హాజరై ప్రభుత్వం వెంటనే యుటిఎఫ్ రాష్ట్ర నాయకత్వాన్ని చర్చలకు కలిసి వారు డిమాండ్ చేసిన న్యాయమైన పాఠశాల, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల ఉపాధ్యాయ సమస్యలను శాసనమండలిలో చర్చిస్తానని ఉపాధ్యాయులకు ఆయన తెలిపారు.

యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.ఎస్.ఎస్.ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై ధర్నా శిబిరానికి మద్దతు తెలియజేస్తూ గత ప్రభుత్వం అనేక సమస్యలను పరిష్కరించలేని కారణంగా కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకుంటే కొత్త ప్రభుత్వం కూడా సమస్యల పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, సిపిఎస్‌ను కమిటీలతో కాలయాపన కాకుండా వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయా పోస్టును మంజూరు చేయాలని, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఉన్న అన్ని సెకండరీ గ్రేడ్ పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన స్పెషల్ టీచర్లకు కూడా నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

జిల్లా జేఏసీ చైర్మన్ మరియు సెక్రటరీ జనరల్ ఆర్ హరనాథ్, సిహెచ్ శ్రీనివాసరావు లు ధర్నా శిబిరానికి మద్దతు తెలియజేస్తూ ప్రభుత్వం వెంటనే 11వ పిఆర్సి అమలు చేయాలని, బకాయి పడ్డ మూడు విడతల డిఏలను విడుదల చేయాలని ,కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని ని హెల్త్ కార్డులు సక్రమంగా అమలు అయ్యే విధంగా చూడాలని, యుటిఎఫ్ పెట్టినటువంటి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం సమాంతరంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పీవీ నరసింహారావు మాట్లాడుతూ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులలో తాత్కాలికంగా అకడమిక్ ఇన్ స్ట్రక్టర్స్ లను నియమించాలని డిమాండ్ చేశారు యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపి మూర్తి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి సమస్యలతోపాటు జిల్లా స్థాయి లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు కూడా జిల్లా విద్యాశాఖ అధికారి పరిష్కరించాలని ని డిమాండ్ చేశారు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని మెడికల్ రియంబర్స్మెంట్ లో గానీ ,ఉన్నత చదువులకు కు అనుమతి పత్రాల కు గాని ,,లీవ్ మంజూరుకు గాని ఇతర అవసరాల కొరకు ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకుంటే నెలల తరబడి జాప్యం చేస్తున్నారని సిటిజన్ చార్టర్ ప్రకారం దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు.

జిల్లా గౌరవాధ్యక్షులు ఎం వి సాంబాబు, కోశాధికారి ఆర్ రవి కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిహెచ్ జగన్మోహన్రావు ,జిల్లా కార్యదర్శులు పి శివ ప్రసాద్, ఎం వెంకటేశ్వరరావు, పి విష్ణుమూర్తి, సిహెచ్ పట్టాభి రామయ్య ,పూరేటి శ్రీనివాస్ ,పి ఎస్ విజయరామ రాజు, ఎస్ రత్నం రాజు,ఏ విక్టర్ ,ఎం మార్కండేయుడు,ఐ వి సత్యం, టి జె జయకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సభ్యులు ఎన్ రాంబాబు, వివి రమణ టి వెంకటేశ్వరరావు, కే అప్పారావు తదితరులు పాల్గొన్నారు

ధర్నా శిబిరానికి డిఈఓ కార్యాలయము నుండి ఏ డి 2 రమణ హాజరై జిల్లా కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్నటువంటి సమస్యలను పది రోజుల్లో పరిష్కరిస్తామని డిఇఒ సి వి రేణుకకి చెప్పినట్లు చెప్పారు.

కృష్ణా జిల్లా

## తెలుగు మీడియంను కొనసాగించాలి



**గుడ్లవల్లేరు :** తెలుగు మీడియంను రద్దు చేయడం సరికాదని, తెలుగు మీడియంను కొనసాగించాలని ఫ్యాప్టో ఆధ్వర్యంలో నవంబర్ 8న గుడ్లవల్లేరు మండల కేంద్రం ఎండిఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంతోపాటు తెలుగు మీడియం కొనసాగించాలని, నూతన జాతీయ విద్యా విధానం, కొఠారి కమీషన్, యునెస్కో మాతృభాషలో విద్యా బోధన జరగాలని అంటే దానికి విరుద్ధంగా తెలుగుమీడియం ను రద్దు చేయడం మంచిది కాదన్నారు.

ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు ఎస్.సుభాకర్ వినతి పత్రాని ఎంఇఓ భవిరి శంకర్‌నాథ్‌కు అందజేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమానికి ఫ్యాప్టో నాయకులు పి.హరిశ్రీనివాస్, టి. శ్రీనివాస్, ఏ.వి.వరలక్ష్మి, డి.శ్రీనివాస్, ఆర్.శామ్యూల్, ఎం.వెంకటే శ్వరరావు. బి.శ్రీనివాస్, ఎం.డి.ఈసా తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా

## అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలి




జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ యుటియఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిఇఓ కార్యాలయం ముందు డిసెంబర్ 5న ధర్నా నిర్వహించడం జరిగింది. ధర్నా శిబిరాన్ని యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు ప్రారంభించి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం మీద ఉపాధ్యాయులకు ఎన్నో ఆశలు, ఆకాంక్షలు ఉన్నా 6 నెలలు గడుస్తున్నా ఒక్క సమస్య కూడా పరిష్కారంకాకపోగా సరికొత్త యాప్‌లతో ఉపాధ్యాయులమీద భారం పెంచారన్నారు. జిఓ నం.81ని తెచ్చి ఏకపక్షంగా ఇంగ్లీష్ మీడియం తెస్తున్నారన్నారు. యుటియఫ్ ఇంగ్లీషు మీడియంను వ్యతిరేకించడం లేదని, సమాం తరంగా తెలుగు మీడియం కొనసాగించాలన్నదే యుటియఫ్ డిమాండ్ అని చెప్పారు. సమస్యలను పరిష్కారం చెయ్యకపోతే పెద్దఎత్తున ఆందోళన చేస్తామన్నారు.

శాసనమండలి సభ్యులు కె.యస్.లక్ష్మణరావు మాట్లాడుతూ ఎయిడెడ్ టీచర్స్‌కు హెల్త్‌కార్డులు మంజూరు చేయాలని, 2018 డిఎస్‌సి ద్వారా ఎంపికైన టీచర్స్‌కు పోస్టింగ్స్ ఇవ్వాలని, డిపార్ట్‌మెంట్ పరీక్షల్లో మైనస్ మార్కులు తొలగించాలని డిమాండ్ చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్.పద్మావతి మాట్లాడుతూ బదిలీ సంక్రాంతి సెలవుల్లో చేపట్టాలని, పాఠశాలల్లో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని కోరారు. ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా విధానాలు వుండాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాకు యుటియఫ్ జిల్లా అధ్యక్షులు పి.ప్రేమ్‌కుమార్ అధ్యక్షత వహించారు.

ధర్నా అనంతరం డిఇఓ ఆర్ఎస్ గంగాభవానిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కె.నాగమల్లేశ్వరరావు, జిల్లా గౌరవాధ్యక్షులు జి. విజయసారధి, సహాధ్యక్షులు ఎన్.సుందరరావు, బి.ఆదిలక్ష్మి, కోశాధికారి ఎం.కళాధర్, రాష్ట్ర ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్. తాండవకృష్ణ, కన్వీనర్ ఎం.హనుమంతరావు, జిల్లా కార్యదర్శులు ఎం.డి.గయాసుద్దౌలా, జి.శాంతారావు, ఎండి షకీలా బేగం, కె. సాంబశివరావు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిత్తూరు జిల్లా

## డిఇఓ కార్యాలయం ఎదుట ధర్నా



యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు చిత్తూరు జిల్లా డిఇఓ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయటానికి రాష్ట్ర పరిశీలకులుగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న 25000 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, ఖాళీ పోస్టులలో అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని, పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు గత 24 నెలలుగా ఇవ్వాల్సిన జీతాలను వెంటనే విడుదల చేయాలని, నెలవారీ పదోన్నతులలో సీనియార్టీ లిస్టులను ముందుగానే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిఓ 223ను రద్దుచేసి 40% జూనియర్ లెక్చరర్లను ఇకో సర్వీసు ద్వారా ప్రమోషన్ ఇవ్వాలన్నారు.

40 సం॥లు దాటిన స్కూల్ అసిస్టెంట్ మరియు 50 సం॥లు దాటిన ఎస్‌జిటిలకు ఏఏఎస్‌ల కోసం డిపార్టుమెంట్ టెస్ట్‌లను మినహాయించాలని, డిపార్ట్‌మెంట్ టెస్ట్ పరీక్షలలో మైనస్ మార్కులు తొలగించాలన్నారు. బోధనకు ఆటంకం కల్గించకుండా అనవసరమైన యాప్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు.

డిఇఓ పూల్‌లో ఉన్న భాషా పండితులకు సత్వరమే జీతాలు చెల్లించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు చెల్లించడంలో జరుగుతున్న ఆలసత్వంను పరిష్కరించాలని కోరారు. గత 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న జెడ్‌పిపిఎఫ్, ఏపిజిఎల్ఐ లోన్లు వెంటనే ఉపా ధ్యాయుల ఖాతాల్లోకి జమచేయాలని, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.ముత్యాలరెడ్డి, ప్రధానకార్యదర్శి జి.వి.రమణ, గౌరవాధ్యక్షులు ఎన్.రవిప్రకాష్, అసోసియేట్ అధ్యక్షులు డి.నిర్మల, కోశాధికారి పి.రమేష్‌నాయుడు, సీనియర్ నాయకులు ఎన్.సోమచంద్రారెడ్డి, సోమశేఖర్‌నాయుడు,

రాధాకృష్ణ, రామచంద్రయ్య, హేమలత, సుధాకర్ నాయుడు, భాస్కర్ రెడ్డి, మధు, మధుసూధనరెడ్డి, ఎన్.శేఖర్, ఎస్ఎస్ నాయుడు, రఘు పతిరెడ్డి వివిధ మండలాల నుండి ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరైనారు. బి.వి.రమణ, బి.చంద్రశేఖర్, జగన్‌మోహన్‌రెడ్డి, పి. సుధాకర్‌రెడ్డి, ఎస్.పి.భాషా తదితర జిల్లా కార్యదర్శులు హాజరు అయినారు.

నెల్లూరు జిల్లా

### ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయండి

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రాథమిక పాఠశాలల వ్యవస్థను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి పిలుపునిచ్చారు. డిసెంబర్ 4న జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్.నవకోటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

బాబురెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర వ్యాప్తంగా 13 జిల్లాల్లో విద్యాశాఖ కార్యాలయాల ఎదుట యుటియఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు భారీ స్థాయిలో హాజరై ధర్నాలు నిర్వహిస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని తాము కొత్త కోర్కెలు కోరడం లేదన్నారు. ఎన్నికల సమయంలో వైసిపి నాయకులు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాదయాత్రలు నిర్వహించిన సమయంలో రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకుండా ఏడాదిపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పాద యాత్రల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల పిఆర్‌సి గురించి ఇప్పటి వరకు ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికే మూడు విడతల డిఏలు పెండింగ్‌లు ఉన్నాయన్నారు. స్పెషల్ టీచర్లకు సంబంధించి నోషనల్ ఇంక్రిమెంట్ ఫైల్ సిఎం కార్యాలయంలో ఇప్పటికీ పెండింగ్‌లో ఉందన్నారు. ఉపాధ్యాయులు రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేసే వరకు వేచి చూడకుండా సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి సూచించారు. సమస్యలు పరిష్కారం జరగకపోతే యుటియఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో భారీ స్థాయి పోరాటాలకు దిగుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి తులసీరాంబాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎం.మస్తానయ్య, అసోసియేట్ అధ్యక్షులు ఎం.సి.అచ్చయ్య, కార్యదర్శులు మధుసూధనరావు, వేణుగోపాల్, హరిబాబు, రాష్ట్ర సహాధ్యక్షురాలు బి.శ్రీదేవి, రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పరం ధామయ్య, కోశాధికారి వి.వి.శేషులు, జిల్లాలోని యుటియఫ్ కార్యకర్తలు, వివిధ మండలాల నుంచి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కడప జిల్లా

### విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు ధర్నా

ఎన్నో ఏళ్ళుగా అపరిష్కృతంగా ఉన్న విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారము చేయాలని ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి చాలాసార్లు తీసుకువెళ్లినప్పటికీ పరిష్కరించనందున యుటియఫ్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు డిఇఓ కార్యాలయం ఎదుట డిసెంబర్ 4న ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ సాబ్జీ అన్నారు. ధర్నానుద్దేశించి సాబ్జీ మాట్లాడుతూ సమస్యల పరిష్కారము కొరకు పోరాటమార్గమే శరణ్యం అంటూ, సమస్యలు పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్, గౌరవాధ్యక్షులు ఓబుల్ రెడ్డి, కోశాధికారి మస్తానయ్య, కార్యదర్శులు మహేష్‌బాబు, శ్రీనివాసులు, రవి కుమార్, వెంకటసుబ్బయ్య, సిహెచ్.శ్రీనివాసులు, రాష్ట్ర కౌన్సిలర్ యం.విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

### కాలయాపన కమిటీలు వద్దు - సిపిఎస్‌ని రద్దు చేయండి



రాష్ట్రంలోని లక్షా ఎనభైవేల సిపిఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు భరోసానిస్తూ వెంటనే సిపిఎస్‌ను రద్దు చేయాలని, కాలయాపన కమిటీలతో సిపిఎస్ ఉద్యోగుల్లో నమ్మకం కల్గించలేరని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజ విమర్శించారు. సియస్ అధ్యక్షతన 6మంది సభ్యులతో సిపియస్‌పై కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను ఇవ్వడాన్ని నిరసిస్తూ నవంబర్ 27న డిఇఓ కార్యాలయం వద్ద జిఓ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో సిపిఎస్ రద్దుకై మరలా ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు సుబ్బారాజు యుటియఫ్ జిల్లా కార్యదర్శులు మస్తానయ్య, పి.మహేష్‌బాబు, దావుద్దీన్, రామాంజనేయులు, ఆడిట్ కమిటీ కన్వీనరు ఇ.వి. రమణ, ఆంధ్రప్రదేశ్ సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగ భూషణం, శైలేశ్వర్‌రెడ్డి, సాయి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

## ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలి



**డోన్ :** ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి పాఠశాలలు సక్రమంగా నడిచేలా చూడాలని యుటియఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎస్ఎస్ బాబు డిమాండు చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 6న స్థానిక ఉపవిద్యాశాఖ కార్యాలయం ఎదుట ప్రసాద రెడ్డి అధ్యక్షతన నిరసన తెలిపారు.

జిల్లా కార్యదర్శులు ఎం.వి.సుబ్బారెడ్డి, ఎస్ఏ లతీఫ్, జిల్లా సీనియర్ నాయకులు బి.మాణిక్యంశెట్టి, నాయకులు మండల నాయకులు కె.లక్ష్మయ్య, నరసింహారెడ్డి, బి.వెంకటేశ్వర్లు, రఘు నాయక్, లక్ష్మీకాంతరెడ్డి, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప విద్యాధికారులను నియమించాలి



**ఆదోని :** జిల్లాలోని ఆదోని, నంద్యాల, డోన్ డివిజన్లకు ఉప విద్యాధికారులను నియమించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్. నాగమణి, జిల్లా అధ్యక్షులు జె.యల్లప్ప, జిల్లా కార్యదర్శి హనుమంతు డిమాండ్ చేశారు. నవంబర్ 6న ఉపవిద్యాధికారి కార్యాలయం ఎదుట యుటియఫ్ నాయకులు, ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలన్నారు. జడ్పిపిఎఫ్, ఏపిజిఎల్ఐ ఋణాలు మంజూరు చేయాలన్నారు. పిఎస్ హెచ్ఎం పదోన్నతులు 1996 నుంచి కల్పించాలన్నారు. తమ డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సునీల్ రాజ్‌కుమార్, మల్లికార్జున, నగేష్, వెంకటేష్, గాదిలింగ, రాజాహుస్సేన్, సుధాకర్, దేవపాల్ తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లా

## ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించి విద్యారంగాన్ని బలోపేతము చేయాలి

యుటియఫ్ రాష్ట్ర కేంద్రం పిలుపుమేరకు పాఠశాల విద్యారంగ సమస్యల పరిష్కారానికి అనంతపురం జిల్లా విద్యాశాఖా కార్యాలయం ఎదుట డిసెంబర్ 5న ధర్నా జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.

ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్సీ యం.గేయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వానికి ప్రస్తుత ప్రభుత్వా నికి తేడా లేదన్నారు. ఆర్ఎంఎస్ఏ ఉ పాధ్యాయుల జీతాలివ్వలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందన్నారు. జీతాలు చెల్లించము ప్రభుత్వాల కనీస బాధ్యత అన్నారు. నిజంగా పిల్లల విద్య బాగుపడాలంటే ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ సమస్యలు, మౌలిక వసతులు కల్పించి విద్యారంగాన్ని బలపేతము చేయాలన్నారు. ఏ మీడియంలో పిల్లలను చేర్చాలన్న తల్లిదండ్రులకు వదిలిపెట్టాలి. ఇంగ్లీష్ మీడియం బలవంతంగా రుద్దితే పిల్లలు డ్రాపౌట్స్ అయితే ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందా అన్ని ప్రశ్నించారు. అలాగే కేంద్రం జాతీయ విద్యా విధానం ద్వారా మతతత్వాన్ని విద్యలోకి చొప్పించే ప్రయత్నము చేస్తున్నదన్నారు. పోరాటాల ద్వారానే ఉపాధ్యాయులు సమస్యలు పరిష్కారము కాగలవన్నారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శుల జయచంద్రారెడ్డి, రమణయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 6 నెలలైనా సమస్యలు తీరలేదని ఎక్కడి సమస్యలు అక్కడే వున్నాయన్నారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్ సమస్య, పిఆర్‌సి కాల పరిమితిని పెంచుతున్నారు, వెంటనే నివేదిక తెప్పించుకొని 55% ఫిట్‌మెంట్‌తో పిఆర్‌సి ఏర్పాటుచేసి వాటికి పిఎస్‌హెచ్ఎం పోస్టును మంజూరు చేయాలి.

ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు నాగేంద్ర, సహాధ్యక్షులు, గోవిందరాజులు, సరళ, కోశాధికారి కోటేశ్వరప్ప, కార్యదర్శులు రఘు రామయ్య, రామప్పచౌదరి, ప్రమీళ, అశ్వత్థప్ప, మాలింగప్ప, మోహన్‌బాబు, సుధాకర్, లింగమయ్య, రాష్ట్ర కౌన్సిలర్, ప్రమీళ, దేవేంద్రమ్మ, ఓబులేసు మరియు వివిధ మండలాల యుటియఫ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఇన్‌చార్జ్ డిఇఓకి వినతి పత్రం ఇవ్వడమైనది.

# ఏపిజెఏసి పిలుపు మేరకు నిరసనలు

## శ్రీకాకుళం జిల్లా

**రాజాం :**



శ్రీకాకుళం జిల్లా రాజాం తాలూకా కేంద్రంలో జరిగిన జెఏసి ధర్నానుద్దేశించి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రెడ్డి మోహనరావు ధర్నాలో మాట్లాడారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ గౌరీశ్వరరాజన్, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బాలమురళీ కృష్ణ, జి.రమేష్, హాధ్యక్షులు వి.ఉషారాణి, రేగిడి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తాతన్నాయుడు, డి.రామారావు, జి.సిగడాం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వాసుదేవరావు, దాలిరాజు, రామినాయుడు రవికుమార్, సిపిఎస్ నాయకులు పళ్ళ మురళి చంద్రశేఖర్, నాయుడు శ్రీనివాసరావు, శ్రీరామ్ సింహాచలం, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

**రాజోలు :**



ఏపిజెఏసి పిలుపు మేరకు తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండల ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల ఐక్య కార్యాచరణ సమితి ఉద్యోగుల సమస్యలపై దశలవారీ ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. ఈ ఆందోళన కార్యక్రమంలో భాగంగా నవంబర్ 22న మండల తహశీల్దార్‌కి కార్యాచరణను ఏపిజెఏసి సభ్యులు అందజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, జెఏసి నాయయకులు అల్లు శ్రీనివాస్, డిఎన్ సుబ్రహ్మణ్యం, కె.ధనరాం, భాస్కర్, దేవళ్ళ శ్రీనివాస్, ఉపాధ్యాయులు రేకపల్లి నాగబాబు, కె.ఏసుబాబు, జి.రాధాకృష్ణ, ఎన్.సి.హెచ్.జ్యోతి, కె. రామదుర్గారావు, ఎ.సత్తిబాబు, దొంగప్రసాద్, పితాని సత్యనారాయణ, వై.ప్రసాద్, కె.జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణా జిల్లా

**గుడ్లవల్లేరు :**





ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్యకార్యాచరణ సమితి (ఏపిజెఏసి) పిలుపుమేరకు జెఏసి గుడ్లవల్లేరు కమిటీ ఆధ్వర్యంలో నవంబర్ 22న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రం మండల పరిషత్ కార్యాలయం నందు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి కె.ఎల్.శ్రీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అధికారంలోకి వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం సాచివేత ధోరణి అవలంభిస్తుండటంతో ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాలలో ఆందోళన నెలకొంటుందన్నారు.

ఈ కార్యక్రమానికి తహశీల్దారు కె.ఆంజనేయుల మద్దతు తెలియ జేసినారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.శ్రీనివాస్, టి.శ్రీనివాస్, సిఐటియు మండల అధ్యక్షులు శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, బి.శ్రీనివాస్, విఆర్ఏ అధ్యక్షులు నాగరాజు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా



**బద్వేల్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు 55% ఫిట్ మెంట్‌తో తక్షణం పిఆర్‌సిని అమలు చేయాలని యుటియఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాదన విజయకుమార్ డిమాండ్ చేశారు. నవంబర్ 22న బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని చిన్నకేశంపల్లె ఉన్నత పాఠశాలలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి (ఏపిజెఏసి) పిలుపు మేరకు యుటియఫ్ ఆధ్వర్యంలో మధ్యాహ్నభోజన విరామంలో ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శి యస్.శశిధర్ కుమార్, బద్దేలు మండల అధ్యక్షులు డి.గురుప్రసాద్, జిల్లా కౌన్సిలర్స్ పి.శ్రీనివాసులురెడ్డి, పి.చంద్రశేఖర్, నాయకులు కె.గంగయ్య, పి.సుబ్రహ్మణ్యం, ఎన్.సురేష్‌కుమార్, పి.పెంచలయ్య, యస్.గౌస్‌బాష, కె.ఓబులేసు, యస్.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

**ప్యాపిలి :**




ప్యాపిలిలోని ఎంఆర్‌సి భవనం వద్ద ప్రధానోపాధ్యాయు ల సమావేశం అనంతరం నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు అబ్దుల్ లతీఫ్, మండల శాఖ ప్రధానకార్యదర్శి నరసింహా రెడ్డి, అరవింద్, మురళి రెడ్డి, అనురాధ, హేమలత, పురుషోత్తం నాయుడు మరియు జెఏసి నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా మండలంలో ఉన్న ప్యాపిలి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పిఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బూరుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పిఆర్ పల్లి పాఠశాలల యందు మండల శాఖ అధ్యక్షులు లక్ష్మీదేవి, చంద్రమోహన్, సురేంద్రనాథ్, రాజ కుళ్లాయప్ప, శేషయ్య తదితరులు భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

**సంజామల :** ఏపి జెఏసి ఇచ్చిన పిలుపుమేరకు సంజామల మండ లంలోని ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి బాబా ఫకృద్దీన్ మాట్లాడారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేటట్లు చర్యలు తీసుకోవాలని అన్నారు. హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు శ్రీరాములు, యాదవ్, ఈశ్వరయ్య, నబిరసూల్, కిరణ్ కుమార్, ఉష, శ్రీలక్ష్మి, విమల, విజయలక్ష్మి పాల్గొన్నారు.

**బనగానపల్లె :** నవంబర్ 22న జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. జెఏసి కన్వీనర్ మాధవస్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు, ఉద్యోగులు నిరసన తెలిపారు. నాయకులు నాగరాజు, లింగమయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

**ఆదోని :** ఉద్యోగ, ఉపాధ్యాయ రాష్ట్ర ఐ.కా.సా. పిలుపు మేరకు నవంబర్ 22న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు, నాయకులు సునీల్‌రాజ్ కుమార్, గిరిబాబులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో జలాలుద్దీన్, దస్తగిరి, మహేష్, నిరంజన్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు సాధిస్తామని రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పింఛన్ దారుల సంఘాల ఐక్యకార్యాచరణ సమితి (ఏపిజెఏసి) రాష్ట్ర నాయకులు నాగరాజు తెలిపారు. నవంబర్ 22న యుటియఫ్ నాయకులు హనుమంతు అధ్యక్షతన నెహ్రూ స్మారక పురపాలక ఉన్నత పాఠశాలలో నాయకులు నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. నాయకులు రవి, సువేదమ్మ, కల్యాణి, అవి దాబేగం, జయప్రద పాల్గొన్నారు.

**కోడుమూరు :** మూడు విడతల కరువు భత్యం వెంటనే మంజూరు చేయాలని ఏపి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల సంఘం ఐక్య కార్యాచరణ సమితి (ఏపి జెఏసి) డిమాండ్ చేసింది. జీవీఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 22న భోజన విరామ సమయంలో ఏపి జెఏసి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యుటియఫ్ జిల్లా కార్యదర్శి నవీన్‌పాటి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒకసారి చెల్లించాల్సిన కరువు భత్యం విడుదల చేయడం లేదన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్రహాం, రవి, మునిస్వామి, శ్రీనివాసులు, మల్లికార్జునరెడ్డి, ఖాదర్, వెంకట్, కిశోర్‌కుమార్ రెడ్డి, సలోమి, శిల్ప, సరస్వతి, గౌరమ్మ పాల్గొన్నారు.

**కర్నూలు రూరల్ :** కర్నూలు మండలం వసంతనగర్ ప్రభుత్వ పాఠశాలలో భోజన విరామ సమయంలో నవంబర్ 22న ఉపాధ్యా యులు నల్ల రిబ్బన్ ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు సంపత్‌కుమార్, మస్తాన్‌వలి, పుల్లన్న, మహిళా టీచర్లు పాల్గొన్నారు.

**గోనెగండ్ల :** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని ఏపిజెఏసి తాలూకా అధ్యక్షులు ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట ఐక్యపోరాట సమితి ఆధ్వర్యంలో నవంబర్ 22న నిరసన చేపట్టారు. యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి నాగలక్ష్మి, జెఏసి నాయకులు మద్దిలేటి, ప్రసన్నరాజు, కృష్ణ అన్ని ఉద్యోగ సంఘాలు, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

**కడివెళ్ల :** ఉపాధ్యాయులు మధ్యాహ్నభోజన సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు పురుషోత్తం రెడ్డి, విజయభాస్కర్, ప్రసన్నరాజు, అన్నపూర్ణ జగదీష్, మూర్తుజావలి, నాగరాజారావు, పాండురంగన్న, తిక్కయ్య, భవాని పాల్గొన్నారు.

**ఎర్రకోట :** ఎర్రకోట గ్రామంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రఘు, చంద్రశేఖర్, రమేష్, రాఘవేంద్ర, గోపాల్, రోజా తదితరులు పాల్గొన్నారు.

**గోనెగండ్ల తహశీల్దారు** కార్యాలయం వద్ద జెఏసి నాయకులు శాంతి రాజ్, వెంకట్రాముడు, రామచంద్ర, శ్రీను తదితరులు జెఏసి ఆధ్వర్యం లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.

**నందవరం :** నందవరం మండలం నాగలదిన్నె జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల ఉపాధ్యాయులు నవంబర్ 22న నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

# సదస్సులు - సమావేశాలు

శ్రీకాకుళం జిల్లా

### తెలుగు మీడియంను కొనసాగించాలి



**సీతంపేట :** రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ సీతంపేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ సమాంతరంగా రెండు మీడియంలను కొనసాగించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పొందూరు అప్పారావు మాట్లాడుతూ ప్రాథమిక విద్య మాతృభాషలోనే కొనసాగాలని, ఇంగ్లీష్ విద్యవల్లే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయనడంలో పచ్చిమోసం ఉందన్నారు. ఈ సమావేశంలో ఆరిక భాస్కరరావు, పాలక క్రిష్ణారావు, కొండన్ క్రిష్ణారావు, యస్.మహేశ్వరరావు, బి.పకీరు, జి. శ్రీరాములు, జయప్రకాష్ తదితరులు హాజరైనారు.

విజయనగరం జిల్లా

### బాలికల సంతకాల సేకరణ



**పార్వతీపురం :** స్థానిక సిఐటియు కార్యాలయంలో యుటియఫ్ మహిళా విభాగం పార్వతీపురం డివిజన్ స్థాయి సమావేశం జిల్లా కో-కన్వీనర్ ఉయ్యక జ్యోతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా విభాగం కన్వీనర్ కె.విజయగౌరి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థినులందరికీ ప్రభుత్వం శానిటరీ నాప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేయాలని ముఖ్యమంత్రికి సంతకాల సేకరణ చేసి విజ్ఞాపన పత్రం ఇస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఎస్.మురళీమోహన్, జిల్లా కార్యదర్శులు కృపానందం, భాస్కరరావు, కె.మురళి, ఎన్.శ్రీనులతోపాటు మహిళా నాయకులు భరతలక్ష్మి, జ్యోతి, గోవిందమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొని మాట్లాడారు.

గుంటూరు జిల్లా

### సమాంతరంగా తెలుగు మీడియంను కొనసాగించాలి

వచ్చే విద్యాసంవత్సరం నుండి తెలుగు మీడియం రద్దుచేసి ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం సరిఅయిన చర్యకాదని, తక్షణం జిఓ 81ని రద్దుచేసి తెలుగు, ఇంగ్లీషు మీడియంల సమాంతర వ్యవస్థను కొనసాగించాలని వివిధ ప్రజాసంఘాలు నిర్వహించిన రౌండ్ టేబుల్ డిమాండ్ చేసింది. యుటియఫ్ హాల్ గుంటూరులో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి గౌస్ అధ్యక్షత వహించిన సమావేశంలో యుటియఫ్, జెవివి, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ రెండు మీడియంలను కొనసాగించాలని తీర్మానాన్ని విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, యుటియఫ్ నాయకులు ఎం.హనుమంతరావు, కె.నాగ మల్లేశ్వరరావు, పి.ప్రేమ్‌కుమార్, జగదీష్, షకీలాబేగం, జెవివి నాయకులు డా॥ ఏ.సత్యన్నారాయణ ప్రసాద్, డి.ప్రసాద్, డివైఎఫ్ నాయకులు బి.లక్ష్మణరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు చెకన్నకేశరావు, కెవిపిఎస్ నాయకులు టి.కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు. సిఐటియు నాయకులు వై.నేతాజి పాల్గొన్నారు.

కడప జిల్లా

### అప్‌గ్రేడేషన్‌లో ఎస్‌జిటిలకు జరిగిన అన్యాయం సవరించాలి



నవంబర్ ఒకటవ తేదీన జరిగిన అప్‌గ్రేడేషన్ పదోన్నతులలో కడప జిల్లాలో ఎస్‌జిటిలకు జరిగిన అన్యాయాన్ని సవరించి వారికి ప్రమోషన్లు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి. బాబురెడ్డి కోరారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఒక విధంగా జరిగితే కడపలో అందుకు విరుద్ధంగా కౌన్సిలింగ్ జరిపి దాదాపు 42మందికి పైగా ఎస్‌జిటిలు పదోన్నతులు పొందకుండా పోవడానికి డిఇఓ వైఖరే కారణమని ఈ విషయమై విద్యాశాఖ కార్యదర్శి, కమీషనర్లకు యుటియఫ్ ప్రాతినిధ్యంచేసి వారికి కూడా పదోన్నతులు కల్పించే విధంగా ఉత్తర్వులు తెప్పించడం జరిగిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా డిఇఓ వారికి పదోన్నతులు కల్పించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుబ్బరాజు, జాబీర్, సహాధ్యక్షులు హరిప్రసాద్, రూతు ఆరోగ్యమేరి ఆర్థిక కార్యదర్శి కృష్ణారెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు ఓబుల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు శ్రీనివాసులు, మస్తానయ్య, రమణ, రామాంజనేయులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

### కాలపరిమితి తగ్గించడం కాదు కమిటీలనే రద్దు చేయాలి



ఎన్నికల హామీలో భాగంగా ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారం చేపట్టి 6 నెలలు గడుస్తున్నా సిపిఎస్ రద్దు చేయకపోగా కమిటీల మీద కమిటీలు వేస్తూ కాలం గడపడం అన్యాయమని సిపిఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు పాళెం మహేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి నాగభూషణం అన్నారు.

స్థానిక ఇరిగేషన్ కార్యాలయంలో సిపిఎస్ ఉద్యోగుల సంఘం ముఖ్య నాయకుతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాటాడ్లారు. ఈ కమిటీలు ఏవీ వద్దు సిపిఎస్ రద్దే ముద్దు, ఆ దిశగా ప్రభుత్వం ముందుడగు వేసి సిపిఎస్ రద్దుకు కట్టుబడి వుండాలని వారు అన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు మనోజ్‌కుమార్, నాయకులు సుబ్బారాయుడు, జె.శ్రీనివాసులు, ఎం.లక్ష్మినారాయణ, కె.నారాయణ, స్వామి, బి.శ్రీనివాసలు, ఎ.గంగార్జున, ఎం.అరుణమ్మ, ఎస్.రసూల్, ఎస్.జానకి, మొహినుద్దీన్ తదితరుల పాల్గొన్నారు.

### పియస్‌హెచ్‌యం సలావుద్దీన్ మృతికి సంతాపం

**అనంతపురం :** యుటియఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సలావుద్దీన్ ఆకస్మిక మృతికి యుటియఫ్ జిల్లాశాఖ పక్షాన తీవ్ర దిగ్భ్రాంతి మరియు విచారం వ్యక్తం చేశారు. రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం. సుధాకర్, ఎస్.వి.వి.రమణయ్యలు మాట్లాడుతూ జిల్లాలో యుటియఫ్ నాయకునిగా, బాధ్యతగా పనిచేసే ఒక నాయకుడిని కోల్పోవడం బాధాకరం అన్నారు. ఎక్కడ పనిచేసినా మంచి ఉపాధ్యాయుడిగా పేరు తెచ్చుకున్న వ్యక్తి అని, అతని మృతికి తీవ్ర సంతాపాన్ని తెలియ జేశారు. సీనియర్ నాయకులు సి.కె.నాగేంద్రబాబు, సరళ, సాయినాథ్ బాబు, నాగేంద్ర, ప్రమీళ, అనిల్‌కుమార్, కోటేశ్వరప్ప తదితరులు నివాళులర్పించారు.



## చెకుముకి పరీక్ష



**కాజులూరు :** తూర్పుగోదావరి జిల్లా కాజులూరు మండలస్థాయి చెకుముకి పరీక్ష యుటియఫ్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా శీల హై స్కూల్‌నందు నవంబర్ 2వ తేదీన నిర్వహించచడమైనది. సుమారు 10 హైస్కూల్స్ విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తూ ఐక్యఉపాధ్యాయ పత్రిక కన్వీనర్ ఐ.ప్రసాదరావు, మండల జెవివి నాయకులు యం.వి.రమణలు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని తెలిపారు. హెచ్ఎం సురేష్ భూషణ్, ఉపాధ్యాయులు రవిశంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఏపి అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ రాజోలు శాఖ వారికి యుటియఫ్ రాజోలు (మం) శాఖ విరాళం



**రాజోలు :** ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్, ఏపి అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ 9వ అఖిల భారత మహాసభలు నవంబర్ 17,18,19,20 తేదీలలో రాజమహేంద్ర వరంలో జరుగు సందర్భంగా రాజోలు యుటియఫ్ మండల శాఖ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ సభ్యులకు రూ.3000/-లను అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల శాఖ గౌరవ అధ్యక్షులు సిహెచ్. దుర్గాప్రసాద్, మండల శాఖ అధ్యక్షులు ఉండ వల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి డి.సత్యనారాయణ, కె.రాజబాబు, అడబాల కాశీవిశ్వేశ్వరరావు, ఎస్ఎస్ఎన్ ఆచార్యులు, వై.వి.ఎస్.వి. ప్రసాద్, రేవు శ్రీనివాసరావు, అంగన్వాడీ వర్కర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యలపై ప్రాతినిధ్యాలు

కృష్ణా జిల్లా

### జిల్లాలో ఉపాధ్యాయుల కేడర్‌స్ట్రెంగ్త్‌ను అప్‌డేట్ చేయాలి



యుటియఫ్ కృష్ణాజిల్లా శాఖ నవంబర్ 22న కృష్ణా జిల్లా ట్రెజరీ అధికారిని కలిసి జిల్లాలో అప్‌గ్రేడ్ అయిన పోస్టుల కేడర్ స్ట్రెంగ్త్‌ను అప్ డేట్ చేయాలని జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు జె.లెనిన్ బాబు, ఎస్.పి.మనోహర్ కుమార్‌లు పాతినిధ్యం చేసారు.

ఈ ప్రాతినిధ్యంలో జిల్లాకార్యవర్గ సభ్యులు అబ్దుల్ వహైద్, మచిలీపట్నం యుటిఎఫ్ ప్రధానకార్యదర్శి జె.ప్రసాద్‌లు మచిలీపట్నం పట్టణ బాధ్యులు నాగార్జున పాల్గొన్నారు.

### మున్సిపల్ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి



**విజయవాడ సిటీ :** నగరపాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలల్లో ఎస్‌జిటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయడంతోపాటు ఆయా పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యుటియఫ్ నగరశాఖ ఆధ్వర్యంలో మంత్రి వెల్లంపల్లి శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటుచేసిన సక్సెస్ పాఠశాలల్లో తగినంతమంది ఉపాధ్యాయులను నియమించారని, కానీ నగరపాలక సంస్థ పాఠశాలల్లో నేటికి పూర్తి స్థాయిలో ఉపాధ్యాయులను నియమించ లేదని తెలిపారు. ఈ కారణంగా ఇప్పటికీ 145మంది ఎస్‌జిటిలే హైస్కూల్ తరగతులకు బోధన కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న విద్యార్థుల సంఖ్య ఆధారంగా హైస్కూళ్లలో పనిచేసే ఎస్‌జిటిలతో కలిపి 190 హైస్కూల్ అసిస్టెంట్ పోస్టులు అవసరమని మంత్రికి వివరించారు. హైస్కూళ్లలో పనిచేసే ఎస్‌జిటి పోస్టులను వెంటనే అప్‌గ్రేడ్ చేయాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి వెల్లంపల్లి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో యుటియఫ్ నగరశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శు లు డి.పూర్ణచంద్రరావు, వి.కొండలరావు, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస రావు, రాష్ట్ర కోశాధికారి ఎ.కృష్ణసుందరరావు, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి మనోహర్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాస రావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సైదా సాహెబ్, కార్యదర్శులు ఎన్ జగన్‌మోహన్‌రావు, జి.రాజేష్, ఎ.అనంతకుమార్, బి.సుబ్బారెడ్డి, జె.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**విజయవాడ సిటీ :**



నవంబర్ 20వ తేదీన విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ పాఠశాలలు, టీచర్లు ఎదుర్కొం టున్న సమస్యలను పరిష్కరించాలని యుటియఫ్ నగరశాఖ అడిషనల్ కమీషనర్ కె.శకుంతల, డివైఇఓ శ్రీనివాసరావును కలిసి ప్రాతినిధ్యం చేయడం జరిగింది. పాఠశాలల్లో మౌలిక సదుపాలను, ఎస్‌జిటి స్కూల్ అసిస్టెంట్‌లుగా అప్‌గ్రేడ్ చేయు నిమిత్తం చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల సంఖ్యను అనుసరించి టీచర్లను నియమిం చేలా చూడాలని, ఖాళీగా ఉన్న డిఎస్‌ఎం హైస్కూల్ హెచ్‌ఎం పోస్టును త్వరితగతిన భర్తీచేయాలని, అవసరమైన చోట క్రొత్త పాఠశాలలు ఏర్పాటు చేయాలని కోరుతూ యుటియఫ్ నగరశాఖ మున్సిపల్ అధికారులకు ప్రాతినిధ్యం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సైదాసాహెబ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పి.నాగమణి, నగరశాఖ ప్రధానకార్యదర్శి వి.కొండలరావు, సహాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, జి.విజయలక్ష్మి, కోశాధికారి వి.నాగేశ్వరరావు, కార్యదర్శులు ఎం.లింగారెడ్డి, ఎం.జగన్మోహనరావు, వి.రమేష్‌బాబు, జి.వెంకటేశ్వరరావు, ఎస్.కె.రహ్మాన్, జి.రాజేష్, ఎ.అనంతకుమార్, ఎ.ఆనందరావు, జె.కృష్ణ, బి.వెంకటేశ్వరవు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**గుడ్లవల్లేరు :**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలకు ప్రభుత్వం ఉచితంగా శానిటరీ నాప్‌కీన్స్ పంపిణీ చేయాలని యుటియఫ్ మహిళా కమిటీ డిమాండ్ చేశారు. 2015 సం11 వరకు ప్రభుత్వం బాలికలకు ఉచితంగా శానిటరీ నాప్‌కీన్స్‌ను పంపిణీ చేసిందని, అప్పటినుండి సరఫరా ఆగిందని, గత ప్రభుత్వం 2018 మార్చి బడ్జెట్‌లో నాప్‌కిన్స్ కోసం 25కోట్లు కేటాయించిందని,

అయినప్పటికి నాప్‌కిన్స్ పంపిణీ చేయలేదని, బాలికల విద్య ప్రోత్సాహం కోసం, ఆరోగ్యపరంగా నాప్‌కిన్స్ పంపిణీ చేయాలని, బాలికాభివృద్ధి కోసం ఉపయోగపడే ఈ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ, గుడ్లవల్లేరు మండల యుటియఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు జె.ఝాన్సీ, జిల్లా కౌన్సిలర్ ఏ.వి.వరలక్ష్మి, మండల ఎంఇఓ భవిరి శంకర్‌నాథ్‌కు మండల యుటియఫ్ మహిళా కమిటీ తరపున వినతి పత్రం అందజేయడం జరిగింది.




## విఎంసి స్కూళ్లలో హెచ్‌ఎం పోస్టుల భర్తీకి చర్యలు

విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పాఠశాలల్లో పనిచేసే హెచ్‌ఎం పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని యుటియఫ్ పక్షాన పురపాలక శాఖామంత్రి బొత్స సత్యనారాయణకు డిసెంబర్ 4న వినతిపత్రం అందజేశారు. మున్సిపల్ టీచర్లకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, మున్సిపల్ స్కూళ్లలో పనిచేసే ఎస్‌జిటిలను అప్‌గ్రేడ్ చేయాలని, ఎల్‌ఎఫ్‌ఎల్ పోస్టులను ఏర్పాటు చేయాలని, 450లకు పైగా విద్యార్థులున్న హైస్కూళ్లను కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, పిఆర్‌సి, పెండింగ్ డిఏలను ప్రకటించాలని, సాధారణ బదిలీలను నిర్వహించాలని, స్కూళ్లకు అవసరమైన కంటింటింజెంట్ సిబ్బందిని నియమించాలని కోరుతూ కృష్ణా-గుంటూరు పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ కె.యస్.లక్ష్మణ రావు, యుటియఫ్ పత్రిక ప్రధాన సంపాదకులు టి.ఎస్.ఎల్.ఎన్. మల్లేశ్వరరావు వినతిపత్రాన్ని అందించగా, మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కె సైదాసాహెబ్, యుటియఫ్ నగర శాఖ అధ్యక్షుడు డి.పూర్ణచంద్రరావు, కార్యదర్శి వి.కొండలరావు, సహాయ అధ్యక్షులు కె.శ్రీనివాసరావు, విజయలక్ష్మి, కార్యదర్శులు పి.శ్రీనివాస రావు, ఎం.లింగారెడ్డి, ఏ.అనంతకుమార్, జి.వెంకటేశ్వరరావు, ముజఫర్, రెహమాన్, జి.సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

**అనంతపురం జిల్లా**

## మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ఐ.ఆర్. మరియు ఏఏఎస్ మంజూరు చేయాలి



మోడల్ పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యాయులకు ఇంటరీయమ్ రిలీఫ్ మంజూరు చేయాలని యుటియఫ్ మరియు ఏపిఎంఎస్‌టిఏఫ్ ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం ఇవ్వడమైనది.

ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మజిలాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ మోడల్ స్కూళ్లలో పనిచేయు ఉపాధ్యాయులకు 2019 జులై 1 నుంచి ఇంటిరియమ్ రిలీఫ్‌ను మంజూరు చేస్తు కమీషనర్ ఉత్తర్వులు ఇచ్చారని, అలాగే డిఇఓ ప్రొసీడింగ్స్ ఇస్తూ జిల్లాలో కూడా ఐ.ఆర్. తీసుకొనేలా ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. అలాగే ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ అరియర్స్ కొరకు 4 నెలలైనా మంజూరు చేయలేదని, కాని 6 మందికి మాత్రమే మంజూరు చేశారని ఇందులో మతలబు ఏమిటని ప్రశ్నించారు. అలాగే ప్రతి పనికి ఒక రేటు తీసుకుంటున్నారు అని, మా దృష్టికి వచ్చిందని, భవిష్యత్తులో మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చ రించారు.

ఇన్‌చార్జ్ డిఇఓ శ్రీరాములు మాట్లాడుతూ 15 రోజులులోగా సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎంఎస్‌టిఏఫ్ కోశాధికారి ప్రతాప్‌రెడ్డి, వెంకటేష్, బాలకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అప్‌గ్రేడేషన్ పదోన్నతులపై సమగ్ర విచారణ చేయించాలి



అనంతపురం జిల్లాలో పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్ పదోన్న తులలో అనేక అవకతవకలు, అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నందున రాష్ట్రస్థాయి ప్రత్యేక అధికారిచే సమగ్ర విచారణ చేయించాలని యుటియఫ్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. పదోన్న తులలో జరిగిన అవకతవకలపై విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, డైరెక్టర్, జిల్లా కలెక్టర్, ప్రాంతీయ ఉపసంచాలకులు, డిఇఓకు యుటియఫ్ జిల్లా శాఖ ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.రమణయ్యలు ప్రసంగిస్తూ తగినంత ముందుగా అర్హులైన పండితుల, ఎస్‌జిటిల, పిఇటిల సీనియార్టీ జాబితాలు సిద్ధంగా ఉంచుకొని, ప్రభుత్వ ఉత్తర్వులు, నియమ నిబంధనల మేరకు నిర్ణీత తేదీలలో పదోన్నతులు కౌన్సిలింగ్ నిర్వహిం

చాలని ఆదేశాలు ఉన్నప్పటికీ విద్యాశాఖాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడము వల్ల అర్ధరాత్రిపూట అనేక అవక తవకలకు, అక్రమాలకు పాల్పడుతూ పదోన్నతులు ఇవ్వడం జరిగిందని, పెద్దఎత్తున పైరవీలు జరిగాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు జయచంద్రారెడ్డి, సరళ, నాగేంద్ర, అనిల్‌కుమార్, దేవేంద్రమ్మ, కోటేశ్వరప్ప, ప్రమీళ, లింగ మయ్యలు పాల్గొన్నారు. వినతిపత్రం తీసుకొన్న డిఇఓ శ్యామూల్ మాట్లాడుతూ విచారణాకారిని నియమించానని, విచారణలో తప్పు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులన్నీ చెల్లించాలి



అనంతపురం జిల్లాలో ఆదర్శ పాఠశాలల్లో పనిచేయు ఉపాధ్యా యుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో 10 రోజుల తర్వాత ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని యుటియఫ్ & ఏపిఎంఎస్‌టిఎఫ్ నాయకులు ఇన్‌చార్జి డిఇఓ లక్ష్మినారాయణకి నోటీస్ అందజేయడమైనది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాట్లాడుతూ జూన్ 2019లో 6 సం॥ల సర్వీస్ పూర్తి చేసుకొన్న చాలామంది ఉపాధ్యాయులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీమ్ బకాయిలు చెల్లించ లేదని, జులై 2019 నుండి కమీషనర్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశానుసారం ఇంటీరియమ్ రిలీఫ్ బకాయిలకు సంబంధించిన బిల్లులను పెట్టడానికి తగు ఆదేశాలు ప్రిన్సిపల్స్‌కు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఏపిఎంఎస్‌టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.మురళీమోహన్ మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయ సిబ్బంది ప్రతి పనికి రేటు ఫిక్స్‌చేసి బలవంతంగా ప్రిన్సిపల్స్ సిబ్బంది నుంచి వసూలు చేస్తున్నారని, ఈ పద్ధతి మానుకొని తక్షణమే సమ్యలన్నీ పరిష్కరించాలని లేని పక్షాన ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు.

ఇన్‌చార్జి డిఇఓ లక్ష్మినారాయణ మాట్లాడుతూ సమస్యలన్నీ పరిష్కరించడానికి కార్యాలయ సిబ్బందికి ఆదేశాలిస్తామని, సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతాప్‌రెడ్డి, శివ, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదువు బాలికలకు ఉచిత శానిటరీ నాప్‌కిన్స్ పంపిణీ చేయాలి



యుటియఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా ఉచిత నాప్‌కిన్స్ కొరకు 4800మంది విద్యార్థులు, ఉపాధ్యాయినిలచే సంతకాలు సేకరించి జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు యం.సుధాకర్, ఎస్.వి.వి. రమణయ్యలు మాట్లాడుతూ 2015వ సం॥ వరకు రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, / కెజిబివి/మోడల్‌స్కూల్స్/ గురుకులాల్లో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నాప్‌కిన్స్‌ను పంపిణీ చేసింది. గత ప్రభుత్వం 2018 మార్చిలో బడ్జెట్‌లో నాప్‌కిన్స్ కోసం 25కోట్లు కేటాయించారు. అయితే నాప్‌కిన్స్‌ను పంపిణీ చేయలేదు. బాలికల విద్య ప్రోత్సాహం కోసం, ఆరోగ్యపరంగా నాప్‌కిన్స్‌ను పంపిణీ చేయాలని, బాలికాభి వృద్ధికోసం ఉపయోగపడే ఈ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ డిఇఓ శ్రీరాములు మాట్లాడుతూ మీరిచ్చిన వినతిపత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి, కమీషనర్‌కి పంపు తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు సరళ, కార్యదర్శులు నాగేంద్ర, ప్రమీళ, అనిల్‌కుమార్, రామకృష్ణ, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

## వాట్సాప్ ఫోటోలు పంపవద్దు

**"ఐక్యఉపాధ్యాయ"** కార్యక్రమాల ఫోటోలను వాట్సాప్‌లో పంపి స్తున్నారు. ఆ ఫోటోలు తక్కువ రిజల్యూషన్ ఉండటం వలన ప్రచురించడం ఇబ్బందిగా ఉంది. కావున కెమేరా ఫోటోలను మెయిల్ ద్వారా పంపగలరు.

**– సంపాదకవర్గం**

## సకాలంలో వార్తలు పంపండి

**"ఐక్యఉపాధ్యాయ"కు** పంపే వార్తలు, ఫోటోలు ప్రతినెల 30,31 తేదీలలోపు పంపగలరు. ఆ తదుపరి వచ్చినవి ప్రచురణకు తీసుకొనుట సాధ్యపడదు.

**– సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

# శానిటరీ నాప్‌కిన్స్ సరఫరా చేయాలి

విజయనగరం జిల్లా

## ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్ సరఫరా చేయాలి



**రామభద్రపురం:** ఉన్నత పాఠశాలలో నవంబర్ 11న యుటియఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో విద్యా ర్థినులకు శానిటరీ నాప్‌కిన్స్ ప్రాముఖ్యతను నాయకులు వివరించారు. ఈ సందర్భంగా నేషనల్ విమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.విజయగౌరి మాట్లాడుతూ 2015 విద్యా సంవత్సరం నుండి నాప్‌కిన్స్ సరఫరాను ప్రభుత్వం నిలిపివేసిందని, 2018లో బడ్జెట్‌లో శానిటరీ నాప్‌కిన్స్ కోసం 25కోట్లు కేటాయించారని, అయినా వాటిని ఖర్చు చేయలేదని అన్నారు.

బాలికలకు పెద్ద సమస్యగా ఉందని, నాప్‌కిన్స్ ఉచిత సరఫరా చేయాలని కోరుతూ 3 దశలుగా ప్రభుత్వానికి, విద్యాశాఖా ధికారులకు ఉపాధ్యాయినులతో, విద్యార్థినులతో సంతకాల సేకరణచేసి పంపు తామని అన్నారు. అనంతరం యుటియఫ్ మహిళా విభాగం జిల్లా కో-కన్వీనర్ పి.జ్యోతి మెమోరాండంను చదివి వినిపించారు. బాలికల విద్యాభివృద్ధికోసం నాప్‌కిన్స్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

అనంతరం పాఠశాల ఉపాధ్యాయిని కృష్ణవేణి, జయమ్మలతో సంతకాల సేకరణ ప్రారంభించగా 550మంది విద్యార్థినులు విజ్ఞాపన పత్రంపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నాగభూషణరావు, యుటియఫ్ జిల్లా నాయకులు వి.ప్రసన్నకుమార్, శశిభూషణ రావు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తూర్పుగోదావరి జిల్లా

## సమస్యలపై సంతకాల సేకరణ



**రాజోలు :** పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులు, బాలికల సమస్యలపై యుటియఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సంతకాల సేకరణ చేపట్టారు. రాజోలు మండలంలోని ఉపాధ్యాయుల సమస్య లను యుటియఫ్ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్ తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాలల్లోని బాలికలకు శానిటరీ న్యాప్‌కిన్స్ సరఫరా చేయాలని కోరారు. పాఠశాలల్లో సమస్యలను గుర్తించి జిల్లా విద్యా శాఖాధికారికి అందజేస్తామని శ్రీనివాస్ తెలిపారు. యుటియఫ్ మండల ప్రధానకార్యదర్శి డి.సత్యనారాయణ, నాయకులు గుబ్బల శ్రీనివాస్, సిహెచ్.వి.రమణావు,జ్యోతి, ఎం.సరస్వతి, లీలావతి, తదితరులు పాల్గొన్నారు.

**రాజోలు :** యూటీఫ్ రాష్ట్ర కమిటి పిలుపు మేరకు తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆదేశంతో రాజోలు మండలంలో మహిళ ఉపాధ్యాయినులు, బాలికలు సమస్యలపై సంతకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళ ఉపాధ్యాయినులు, బాలికలు పాల్గొని సంతకాలు చేసినారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి డి.సత్యనారాయణ, గుబ్బల శ్రీనివాస్, సి.హెచ్.వి.రమణ రావు, ఎన్. సి.హెచ్.జ్యోతి, ఎమ్. నరసింహారావు, కె.సరస్వతి, సిహెచ్.లీలా వతి, కె.రాజబాబు, ఎం.శ్యా మల దేవి, ఆకుల శ్రీనివాస్, ఎమ్. దుర్గా భవాని, అప్పారి దుర్గా ప్రసాద్, కడలి శ్రీనివాస్,రేవు శ్రీనివాస రావు, అమలదాసు సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

## ప్రభుత్వమే శానిటరీ నాప్‌కిన్స్ ఉచితంగా పంపిణీ చేయాలి



**ప్యాపిలి :** యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వమే ఉన్నత పాఠశాలల్లో మరియు కెజిబివి, మోడల్ స్కూలు లలో చదివే బాలికలకు శానిటరీ నాప్‌కిన్స్ ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండుతో యుటిఎఫ్ ప్యాపిలి మండల శాఖ ఆధ్వర్యంలో ఉపా ధ్యాయినీలు మరియు విద్యార్థినీలతో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.

పిఆర్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు మండల ప్రధానకార్యదర్శి నరసింహా రెడ్డి, ప్యాపిలి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలయందు జిల్లా సహాయధ్యక్షురాలు శాంతి ప్రియ మరియు జిల్లా కార్యదర్శి అబ్దుల్ లతీఫ్,రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శేషయ్య,బూరుగుల ఉన్నత పాఠశాల యందు సురేంద్ర,బావిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల యందు అనురాధ,వాసవి,రుక్మిణీ,మామిళ్ల పల్లి యందు రాష్ట్ర కార్యదర్శి సురేశ్ కుమార్,ఏనుగు మర్రి యందు రఘు నాయక్,హుస్సేనాపురం యందు అంజనప్ప,చిన్న పూదిళ్ల యందు మోహన్ సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది.

### పాఠశాల బాలికలకు నాప్‌కిన్స్ ఉచితంగా ఇవ్వాలి



**ఎమ్మిగనూర్ రూరల్ :** ప్రభుత్వ పాఠశాల బాలికలకు నాప్‌కిన్స్ ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎన్.నాగమణి, ఎమ్మిగనూరు మండలం శాఖ అధ్యక్షులు లక్ష్మన్న డిమాండ్ చేశారు. నవంబర్ 19న యుటియఫ్ ఆధ్వర్యంలో దైవం దిన్నె ఉన్నత పాఠశాలలో యుటియఫ్ కమిటీ పిలుపు మేరకు విద్యార్థినులతో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం 2015 వరకు బాలికలకు ఉచితంగా నాప్‌కిన్స్ పంపిణీ చేసిందన్నారు. మళ్ళీ ఈ కార్యక్రమాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రధానోపాధ్యాయులు పాషా, ఉపాధ్యాయినీలు సరిత, సుశీల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### విద్యార్థినుల అవసరాలు తీర్చాలి



**గోనెగండ్ల :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థినుల అవసరాలు తీర్చాలని యుటియఫ్ నాయకులు పాల్, లింగన్న అన్నారు. పాఠశాల సమస్యలను తీర్చాలని కోరుతూ బాలికల సంతకాల సేకరణ నవంబర్ 20న మండలంలోని పెద్దమర్రి వీడు, చిన్నమర్రివీడు, అలువాల, గోనెగండ్ల, కులుమాల, పెద్దనేలటూరు పాఠశాలల్లో నిర్వహించారు. బాలికలకు నాప్‌కిన్స్ ఉచితంగా అందజేయాలని డిమాండ్ చేశారు. లింగన్న, పావని, ధనలక్ష్మి, మన్సూర్, బసీర్, వేణుమాధవ్ పాల్గొన్నారు.

## వనభోజనాలు



**నాగాయలంక :** ఆత్మీయ కలయికలు మనుషుల మధ్య స్నేహాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు జె.లెనిన్‌బాబు పేర్కొన్నారు. నాగాయలంక యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కె.పాలెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వనభోజనాల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలకు, పిల్లలకు మ్యూజికల్ చైర్స్, హౌసీలాంటి పలు క్రీడాంశాలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు డి.నిరీక్షణరావు, బి.సాంబశివరావు, జిల్లా కార్యదర్శులు బి.జి.గోపాల కృష్ణ, బి.కనకారావులతోపాటు సబ్బినేని సురేష్, ఎ.లంకేశ్వరరావు, డి.యస్.యస్.భట్టార్, మద్ది శ్రీనివాసరావు, టి.శ్రీనుబాబు, పి.రఘు రామయ్య, యం.యజ్ఞ నారాయణలతో పాటు అవనిగడ్డ, మోపిదేవి, కోడూరు మండలశాఖ బాధ్యులు 150మంది పాల్గొన్నారు.

**ఆత్మకూరు :**



విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్ ప్రభుత్వం పంపిణీ చేయాలని యుటియఫ్ మండల అధ్యక్ష కార్య దర్శులు ఎం.జాకీర్, అమీర్ అహ్మద్ అన్నారు. ఆత్మకూరు పట్టణం లోని ఆయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యా ర్థినుల చేత సంతకాల సేకరణ చేపట్టారు. ఆత్మకూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, వెంకటా పురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, తదితర పాఠశాలలో సంతా కాల సేకరణ చేపట్టారు.

# జస్టిస్ ఫర్ దిశా

విజయనగరం జిల్లా

### ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి



**రామభద్రపురం :** స్థానిక గాంధీ బొమ్మవద్ద రామభద్రపురం మండలం నేషనల్ ఉమెన్ టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో డిసెంబర్ 2న దిశకు, ఆమె కుటుంబానికి న్యాయం చేయాలని, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. లైంగిక వేధింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళల రక్షణకోసం సమగ్ర చట్టాలను రూపొందించాలని, సుప్రీంకోర్టు లైంగికవేధింపులను అరికట్టడానికి ఇచ్చిన తీర్పును పాఠశాల స్థాయి వరకు అమలు చేయాలని ఉమెన్ టీచర్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.విజయగౌరి నిరసన కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడారు. నిర్భయ విషయంలోకూడా సరైన న్యాయం జరగలేదని అన్నారు.

చట్టాల అమలులో జాప్యం సరైనది కాదని మండల కన్వీనర్ కస్తూరి, కో-కన్వీనర్ జ్యోతి, శ్రీదేవి, లక్ష్మి, పద్మజలు అన్నారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావంగా యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.ప్రసన్నకుమార్, ఏపిటిఎఫ్ నాయకులు కె.సత్యారావు, మండల నాయకులు శశిభూషణరావు, హైమావతి, శంకరరావు, రవి, రేణుక, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. మహిళా టీచర్లు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని దోషులను కఠినంగా శిక్షించాలని నినదించారు.

ప్రకాశం జిల్లా

### బాలికలపై, మహిళలపై అత్యాచారాలను వ్యతిరేకిద్దాం

**సంతపేట :** మహిళలపై జరిగే అత్యాచారాలను ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిసెంబర్ 1న యుటియఫ్ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఒంగోలులోని సంతపేటలో క్యాండిల్ ర్యాలీ చేపట్టాము. ఈ కార్యక్రమంలో ఓ.వి. వీరారెడ్డి, ఎస్.రవి, కె.లక్ష్మీ నారాయణ, డి.వీరాంజనేయులు, పి.రాజసులోచన, జి.ఉమా మహేశ్వరి, లెనినా, ఆర్ఎం ఝాన్సీపాల్‌ల నాయకత్వంలో 100 మంది ఉపాధ్యాయినీలు పాల్గొన్నారు.

కర్నూలు జిల్లా

### అత్యాచార దోషులను కఠినంగా శిక్షించాలి

**ప్యాపిలి :** గత కొన్ని రోజులుగా మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలు,హత్యలు, అత్యాచారాలు చేసి పైశాచిక ఆనందం పొందుతున్న మగ మృగాలను కఠినంగా శిక్షించాలని యూటీఎఫ్ ప్యాపిలి మండల అధ్యక్షులు లక్ష్మీదేవి డిమాండ్ చేశారు.

ప్యాపిలి లోని స్థానిక మెయిన్ బజార్ నుండి బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ సర్కిల్ వరకు అత్యాచార దోషులను శిక్షించాలని డిమాండుతో క్యాండిల్ ర్యాలీ నిర్వహించడం జరిగినది.

ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి లతీఫ్ మాట్లాడుతూ మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. ప్రభుత్వం కొన్ని టోల్ ఫ్రీ నంబర్లను ఇచ్చిందని, అన్యాయం జరిగినప్పుడు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి,జిల్లా కౌన్సిలర్ లోకేశ్వరి,మహేశ్వరమ్మ,లక్ష్మి నారాయణమ్మా, లక్ష్మి, బ్రహ్మేశ్వరమ్మ, చంద్ర మోహన్,ఆర్థిక కార్యదర్శి మోహన్, అంబేద్కర్, యేసు రాజు,లక్ష్మేశ్వరమ్మ,అయ్య స్వామి,శాంతి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

### ఐక్యఉపాధ్యాయ క్యాంపెయిన్



**రాజోలు :** యుటియఫ్ తూర్పుగోదావరి జిల్లా శాఖ పిలుపు మేరకు నవంబర్ 29న ఐక్యఉపాధ్యాయ పత్రికా దే సందర్భంగా రాజోలు మండలంలోని ప్రాథమిక పాఠశాలలు మరియు హైస్కూల్స్‌లో పత్రిక క్యాంపెయిన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 100 పత్రికలు పైబడి చేర్చడం జరిగింది. ఈ క్యాంపెయిన్‌లో మండల గౌరవాధ్యక్షులు చింతా దుర్గాప్రసాద్, మండల అధ్యక్షులు ఉండవల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి దొంగ సత్యనారాయణ, మండల పత్రికా బాధ్యులు రేవు శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి అడబాల కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శులు కట్టా రామ దుర్గరావు, అమలదాసు సత్తిబాబు, అప్పారి దుర్గాప్రసాద్, కె.వి.ఎస్.ఎన్.బాబు, హైస్కూల్స్ బాధ్యులు మండల సహాధ్యక్షులు కె.రాజబాబు, ఎస్. సిహెచ్. జ్యోతి, కార్యకర్తలు మటపర్తి దుర్గాభవాని, రామలింగేశ్వర రావు, ఎంఆర్‌కె యాదవ్, మటపర్తి నరసింహారావు, ఆకుల శ్రీనివాస్, గుబ్బల శ్రీనివాస్, కడలి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉత్తర్వులు

**1.** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే ప్రతిభా పురస్కారాలు
**జిఓ ఎంఎస్ నం.82 విద్య; తేది.05.11.2019**

**2.** ఇంగ్లీషు మీడియం అమలుకు స్పెషల్ ఆఫీసర్ నియామకం
**జిఓ ఆర్‌టి నం.2552 జిఏడి; తేది.13.11.2019**

**3.** మున్సిపల్ పాఠశాలల్లో సూపర్‌వైజర్ల నియామకం
**లె.ఆర్‌ఓసి నం.ఎంఎయం02-21030/20/2019 మున్సిపల్; తేది.14.11.2019**

**4.** పాఠశాలలకు యూనిఫాం పంపిణీ, కొలతలపై మార్గదర్శకాలు
**మెమో నం.ఎస్ఎస్ఏ/9/2019 విద్యాశాఖ; తేదీ.16.11.19**

**5.** పాఠశాలలో 'నీటిగంట' అమలు చేయుట
**మెమో నం.వాటర్‌బెల్/జిసిడిఒ/2019 విద్యాశాఖ; తేది.18.11.2019**

**6.** 1 నుండి 6 తరగతులను ఇంగ్లీషు మీడియంలోకి మార్పు
**జిఓ ఎంఎస్ నం.85 విద్యాశాఖ; తేది.20.11.2019**

**7.** 1-7-2011 తర్వాత నియమింపబడిన 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్ల నోషనల్ సీనియార్టీ మార్గదర్శకాలు
**సర్క్యులర్ మెమో నం.ఎఫ్ఐఎన్02-18022/23/2019 డిటిఏ; తేది.22.11.2019**

**8.** అంధులైన ఉపాధ్యాయులకు బయోమెట్రిక్ నుండి మినహాయింపు
**ఆర్‌సి నం.152/స్పెషల్/2019/ఇహాజర్ సిఎస్ఇ; తేది. 22.11.2019**

**9.** పాఠశాల మరుగుదొడ్ల శుభ్రతకు స్కావెంజర్స్‌కి
**ఆర్‌సి నం.ఇఎస్ఇ02-28021/21/2019 సిఎస్ఇ; తేది. 22.11.2019**

**10.** కుటుంబ పింఛను మంజూరుపై వివరణ ఉత్తర్వులు
**జిఓ ఎంఎస్ నం.152 ఆర్థిక; తేది.25.11.2019**

**11.** సిపిఎస్‌పై వేసిన మంత్రివర్గ ఉప సంఘానికి సలహా కమిటీ నియమం
**జిఓ ఆర్‌టి నం.2675 జిఏడి; తేది.27.11.2019**

**12.** నాడు-నేడు, మనబడి అమలుకు పరిపాలనాపరమైన ఉత్తర్వులు
**జిఓ ఎంఎస్ నం.87 విద్యాశాఖ; తేది.30.11.2019**

**13.** ఆర్ఎంఎస్ఏ ఉపాధ్యాయులకు 010 హెడ్ నుండి జీతాలు చెల్లింపు
**మెమో నం.ఇఎస్ఇ-02-స్ఇడిఎన్-సిఎస్ఇ/372/ప్రొ-1/ఎ1/2019 విద్యాశాఖ; తేది.02.12.2019.**

## 45వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం

"ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్" 45వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు డిసెంబర్ 14,15 తేదీలలో కడపలో జరుగనున్నాయి. 14వ తేదీ జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రారంభ సమావేశం జరుగుతుంది. ప్రతినిధుల సభ జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుంది. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి, శాసనమండలి సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొంటారు. 15వ తేదీ ప్రతినిధుల సభ కొనసాగుతుంది.

**ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్**
**రాష్ట్ర కమిటీ**

## పాఠకుల అభిప్రాయాలు పంపండి

"**ఐక్యఉపాధ్యాయ**" మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతోపాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకు వస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా...**

"**ఐక్యఉపాధ్యాయ**" యుటియఫ్ ఆఫీస్, 27-31-11, పాలపర్తివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ.520002 ఇ-మెయిల్:**ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.?

**- సంపాదకవర్గం**

**14.** 2019 వేసవి సెలవులలో ఆనందవేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సంపాదిత సెలవు
**ఆర్‌సి నం.ఎస్‌పి03/సి/ఎస్‌సిఇఆర్‌టి/2018 ఎస్‌సిఇఆర్‌టి; తేది. -12-2019.**

**15.** 2020 సంవత్సరం సెలవుల జాబితా
**జిఓ ఆర్‌టి నం.2745 జిఏడి; తేది.05.12.2019**

# సమస్యలపై డిఇఓ కార్యాలయం వద్ద ధర్నాలు


చిత్తూరు


కృష్ణా



పశ్చిమగోదావరి


గుంటూరు


కర్నూలు


అనంతపురం


కడప


శ్రీకాకుళం


ప్రకాశం



నెల్లూరు


విశాఖపట్నం


బాలికలపై అత్యాచారాన్ని ఖండిస్తూ నిరసన - కర్నూలు



శ్రీ గోరు కుమార స్వామి, మణిమాల దంపతుల కుమార్తె డా॥ మౌనిక, ప్రేమ్ శంకర్‌ల వివాహ సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.5000/-
ఎంపిపిఎస్ స్కూల్, చాపర, మెళియపుట్టి (మం) శ్రీకాకుళం జిల్లా


శ్రీ వై. అప్పారావు,
గ్రేడ్-2 హెచ్‌ఎం,
ఎస్‌బిజి మునిసిపల్ హైస్కూల్
చాకలిపేట, రామచంద్రపురం,
తూర్పుగోదావరి జిల్లా.
ఉద్యోగ విరమణ సందర్భంగా
రాష్ట్ర కార్యాలయానికి
రూ.2000/-


శ్రీ ఎం.ఆర్.సి. మోహనరావు, రామచంద్రపురం (మం), తూ॥గో॥ జిల్లా వారి కుమార్తె రేఖ, సత్య సందీప్‌ల వివాహం సందర్భంగా రాష్ట్ర కార్యాలయానికి విరాళం రూ.2000/-

RNI No.25433/75 IKYA UPADHYAYA Dt. of Pub:07/12/2019 Dt.of Posting: 11,12/12/2019 No.of Pages : 44 Licence No. D/VJ/159/2018-20

హెల్త్‌కార్డ్ (EHS) ద్వారా క్యాష్‌లెస్ దంతవైద్య సదుపాయం కలదు.




ఇందిర
మల్టీస్పెషాలిటీ



దంతవైద్యశాల
లేజర్ చికిత్స సౌకర్యం కలదు

16-2-307, సండేమార్కెట్ దగ్గర, సుబ్రహ్మణ్యంస్వామి గుడి వీధి, శ్రీరత్నం హాస్పిటల్ ఎదురుగా, పొగతోట, నెల్లూరు - 524001
సెల్ : 9985386007, ఫోన్ : 0861-2330007.

Published by P.BABU REDDY on behalf of A.P.United Teachers' Federation from Chennupati Bhavan,
D.No.27-31-11, Palaparthivari Veedhi, Near Raghavaiah Park, Vijayawada - 520 002
Printed at Prajasakti Daily Printing Press, Vijayawada. Chief Editor : T.S.L.N.Malleswara Rao

TO